తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సంపుటి: 03 సంచిక : 1 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి మంగళవారం 24-6-2025 పేజీలు : 12 వెల:రూ.5/
Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

# ఇరాన్ ప్రతీకారం

▸▸ దోహాలోని అమెరికా సైనిక స్థావరాలపై మిసైల్స్ ▸▸ ఇరాక్, కువైట్, బహ్రెయిన్‌లోనూ దాడులు చేసినట్టు ఇరాన్ ప్రకటన ▸▸ ఇరాన్‌లోని క్షిపణి స్థావరాలు, సైనిక విమానాశ్రయాలపై విరుచుకుపడిన ఇజ్రాయెల్ ▸▸ టెహ్రాన్‌లోని ఎవిన్ జైలుపై బాంబుల వర్షం ▸▸ ఫోర్డో అణుకేంద్రం లక్ష్యంగా డ్రోన్ల దాడి ▸▸ ఇజ్రాయెల్ విద్యుత్ కేంద్రాలపై ఇరాన్ మిసైల్స్ మోత




టెహ్రాన్/టెల్ అవీవ్, జూన్ 23: ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న పోరులోకి అమెరికా ప్రవేశించడంతో యుద్ధం మరో మలుపు తీసుకుంది. అమెరికా తమపై చేసిన దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని చెప్పిన ఇరాన్ ఆచరణలో చూపెట్టింది. సోమవారం ఖతార్ రాజధాని దోహాలో అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ దాడులకు దిగింది. దోహాలోని అమెరికాకు చెందిన సైనిక స్థావరాలపై 10 మిసైళ్లను ప్రయోగించిందిఖతార్‌తో పాటు ఇరాక్, కువైట్, బహ్రెయిన్‌లోని అమెరికా స్థావరాలపై దాడి చేసినట్టు ఇరాన్ ప్రభుత్వ టీవీ వెల్లడించింది. ఇరాన్ ప్రయోగించిన మిసైళ్లను అడ్డుకున్నామని ఖతార్ వైమానిక దళం ప్రకటించింది. అయితే, దోహాలో భారీగా పేలుడు శబ్దాలు వినిపించాయి. ఖతార్‌లోని అమెరికాకు చెందిన 'అల్ ఉదీద్ ఎయిర్ బేస్'ను లక్ష్యంగా చేసుకొని ఈ దాడులు చేసినట్టు ఇరాన్ ప్రకటించిందిపశ్చిమాసియాలోనే అమెరికాకు ఇది అతిపెద్ద సైనిక స్థావరం కాగా.. ఇక్కడ దాదాపు 10వేల మంది అమెరికా సైనికులు ఉన్నట్టు తెలుస్తోంది. తమ దేశంలోని అణు కేంద్రాలపై అమెరికా జరిపిన దాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ బేషరత్ ఫతా'లో భాగంగా శక్తిమంతమైన మిసైల్స్‌ను ప్ర యోగించినట్టు ఇరాన్ పేర్కొంది. ఇరాన్ తమ దేశంలో అమెరికా సైనిక స్థావరాలపై జరిపిన దాడులను సమర్థంగా అడ్డుకున్నట్టు తెలిపిన ఖతార్ విదేశాంగ శాఖ..దాడుల్లో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలిపింది. ఖతార్‌పై దాడులను నిశితంగా పరిశీలించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సిట్యుయేషన్ రూమ్‌కు వెళ్లారు. ఖతార్ సహా పశ్చిమాసియా దేశాల్లోని తమ స్థావరాలపై ఇరాన్ జరిపిన దాడులకు ప్రతీకారంగా ట్రంప్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది సర్వత్రా ఉత్కంఠగా మారింది. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అమెరికా, బ్రిటన్ హెచ్చరికలతో ఖతార్ తన గగనతలాన్ని మూసివేస్తూ నిర్ణయం తీసుకుందిఇక పదకొండో రోజు యుద్ధంలో ఇరు దేశాలు భీకర స్థాయిలో దాడులు చేసుకున్నాయి. సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఇజ్రాయెల్ వరుస దాడులతో ఇరాన్‌ను కోలుకోకుండా చేసింది. ఉదయం ఇరాన్‌లోని బాలిస్టిక్ క్షిపణి స్థావరాలే లక్ష్యంగా దాడులు కొనసాగించినట్టు ఇజ్రాయెల్ రక్షణ దళం (ఐడీఎఫ్) ఒక మిగతా 2

## చర్చలు, దౌత్యంతో
# ఉద్రిక్తత సడలించుకోండి
### ఇరాన్ అధ్యక్షుడిని ఫోన్లో కోరిన మోదీ



దిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధ పరిణామాలపై భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తంచేశారు. చర్చలు, దౌత్యం ద్వారా ఉద్రిక్తతల్ని సడలించుకోవాలని పిలుపునిచ్చారు. ఇరాన్ అణుకేంద్రాలపై అమెరికా దాడుల నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మిగతా 2

## చర్చిలో ఆత్మాహుతి
# బాంబు దాడి: 22 మంది మృతి



డమాస్కస్: సిరియాలో ప్రార్థనలు చేస్తున్న ప్రజలతో నిండిన గ్రీకు ఆర్థోడాక్స్ చర్చి లోపల ఒక ఆత్మాహుతి బాంబు దాడ) జరిగింది. ఆత్మాహుతి దాడిలో 22 మంది మృతి చెందగా... 63 మంది గాయపడ్డారని రాష్ట్ర మీడియా నివేదించింది. సిరియా రాజధాని అసోసియేటెడ్ ప్రెస్ ప్రకారం, డమాస్కస్ శివార్లలోని డ్వీలాలో ప్రజలు మార్ ఎలియాస్ చర్చి లోపల ప్రార్థనలు చేస్తుండగా పేలుడు సంభవించింది. "డమాస్కస్‌లోని ద్వేలా ప్రాంతంలోని సెయింట్ ఎలియాస్ చర్చిని లక్ష్యంగా చేసుకున్న ఉగ్రవాద దాడిలో బాధితుల సంఖ్య 22 మందికి మిగతా 2

# ఒక్కచుక్క వదలం

చట్టపరంగా, న్యాయపరంగా ముందుకెళ్తాం
కాళేశ్వరంపై మినెట్స్ 30లోపు కమిషన్‌కు
సంగారెడ్డి జిల్లాలో ఇంద్రేశం, జిన్నారం..
కొత్తగా ఏర్పాటు చేసే మున్సి పాలిటీలో
316 పోస్టుల భర్తీకి ఆమోదం



హైదరాబాద్, **తెలుగు వెలుగు** ప్రతినిధి
గోదావరిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టును వ్యతిరేకించాలని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. ఒక్క చుక్క నీటిని కూడా తెలంగాణ రాష్ట్రం వదులుకోదని స్పష్టం చేసింది. చట్టపరంగా, న్యాయపరంగా ఆ ప్రాజెక్టును అడ్డుకునేందుకు చర్యలు చేపట్టాలని క్యాబి నెట్ తీర్మానించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం సచివాలయంలో మిగతా 2

# రుణమాఫీ పూర్తికాలే

తెలంగాణ గ్రామీణ బ్యాంకులోనే
లబ్ధిపొందని 15,000 మంది అర్హులున్నారు
రైతులకు 11 ఏళ్లలో
5 రెట్లు రుణాలు పెంచాం
రుణాల కోసం వచ్చేవారిని
ఇబ్బందులు పెట్టొద్దు
రాష్ట్రస్థాయి బ్యాంకర్ల
సమావేశంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చిన తర్వాత ప్రకటించిన రూ.2 లక్షల చొప్పున రైతు రుణమాఫీ ఇప్పటికీ పూర్తిగా అమలవలేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకులో మిగతా 2

# ఉపఎన్నికల్లో బిజెపికి ఎదురుదెబ్బ

గుజరాత్ ప్రజల చూపు
మా వైపే : కేజ్రీవాల్



**న్యూఢిల్లీ,తెలుగు వెలుగు ప్రతినిధి**
నాలుగు రాష్ట్రాల్లోని ఐదు అసెంబ్లీ స్థానాలకు జరిగి ఉప ఎన్నికల్లో బిజెపికి ఎదురు దెబ్బ తగిలింది. గుజరాత్‌లోని రెండు అసెంబ్లీ స్థానాలకు, పంజాబ్, పశ్చిమ బెంగాల్, కేరళలోని ఒకొక్క అసెంబ్లీ స్థానానికి ఈ నెల 19న ఉప ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. వీటి ఫలితాలను సోమవారం విడుదల చేశారు. అధికారంలో ఉన్న పంజాబ్‌లోని అసెంబ్లీ స్థానంతో పాటు, గుజరాత్‌లో మిగతా 2

## ఏడాది పాలన
# సూపర్ సక్సెస్



గత వైసీపీ పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్న పవన్
అరాచకాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
ఆర్థిక వ్యవస్థను చంద్రబాబు గాడిలో పెడుతున్నారన్న డిప్యూటీ సీఎం
రాష్ట్రానికి మోదీ పూర్తి అండగా నిలుస్తున్నారని వ్యాఖ్య
ఏడాది కాలంలో రాష్ట్రానికి రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని వెల్లడి

**అమరావతి,తెలుగు వెలుగు ప్రతినిధి:**
కూటమి ప్రభుత్వం విజయవంతంగా ఏడాది పాలన పూర్తి చేసుకుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తాను ఎప్పుడూ రాష్ట్రం బాగుకోసమే ఆలోచిస్తానని, 2019లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం విధ్వంస పాలన చేసిందని తెలిపారు. ఏడాది పాలనపై కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశంలో ఆయన మాట్లాడారు. "వైకాపా పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. అధికారులు కూడా భయపడేవారు. ఆఖరికి చంద్రబాబును కూడా అనేక రకాలుగా వేధించారు. వైకాపా పాలన చూశాక ఏపీకి అసలు వెలుగు వస్తుందా? అని అను కున్నా. కూటమి ప్రభుత్వం రాకుంటే ఏపీ ఏమయ్యేదో అనిపిం చింది. కుటుంబ సభ్యులతో సహా మమ్మల్ని అనేక ఇబ్బం దులు పెట్టారు. సుపరిపాలన అందించాలనే లక్ష్యంతో అం దరం ముందుకొచ్చాం. మా పోరాటాన్ని ప్రజలు గుర్తించి మాకు మిగతా 2

తెలుగు-వెలుగు

# సంపాదకీయం

## నాగరికుడు

. పేగు సింపుకొని పుట్టిన పిల్లని పెంచీ పెద్ద జేసీ మనసేతల్ల ఎడతన్నరు. అది పెల్లయిన మర్నాటి కానించి వల్లకాటి కెల్లీవరుకు మా కుటుమాం కోసం కష్టపడతాది. ఆ కన్నోరి రునం మనం ఏటిచ్చి తీర్సగలం...?" అన్నవాడు మన కుహనా ప్రమాణాల ప్రకారం అనాగరికుడు. మనం మనంగా కట్టుకున్న అడ్డు తెరల్ని తొలగించుకోగలిగే సమాజం నిండా సంసారం వెన్నెల పండిపోదూవైశాఖ మాసం. ఎండలు మండి పోతున్నాయి. సాయంకాలం అయిదు గంటలైనా ఎండ తీవ్రంగానే ఉంది. ముఖం కడుక్కుని పెరట్లో వేపచెట్టు కింద వాలుకుర్చీలో కూర్చున్న సంజీవరావు చేతికి కాఫీ గ్లాసు అందిస్తూ "పాలకొండ సంబంధం విషయం ఏమాలో చించారు?" అని అడిగింది సుభద్రమ్మ. క్షణం సేపు ఆవిడ ముఖంలోకి చూసి "ఆలోచించే దేముంది? ఉత్తరం రాయటం మానేస్తే వాళ్ళే అర్థం చేసుకుంటారు" అన్నాడు సంజీవరావు. "అబ్బాయి చిన్న బుచ్చుకుంటున్నాడు. ఆ అమ్మాయిని చూసి వచ్చిన దగ్గర నుంచి ఒకటే ఇదై పోతున్నాడు. వాడి మనసు నొప్పించటం..."" "రైటేనే వెర్రిదానా! పదిహేను వేలకు మించి ఇవ్వలే మంటున్నారు వాళ్ళు. మన బరువులు, బాధ్యతలు ఎవరు మోస్తారనుకొంటున్నావు? నేనా రిటైరై పెన్షను పుచ్చుకొంటున్నాను. మొన్ననే కదా, వాడి ఉద్యోగం కోసం పాతిక వేలు ముట్ట జెప్పాల్సి వచ్చింది? పెళ్ళి కావలసిన పిల్ల. రేపో, మాపో దానికీ నాలుగక్షింతలు వేయాలంటే యాభై వేలయినా ఇవ్వకుంటే సరైన సంబంధం దొరుకు తుందంటావా?" ఉపన్యాసం మొదలెట్టాడు సంజీవరావు. భారంగా నిట్టూర్చింది సుభద్రమ్మ. ఆవిడ మనసులోని బాధ గ్రహించి అనునయంగా అన్నాడు సంజీవరావ"కట్నం లేకుండా మన మ్మాయిని చేసుకోవటానికి ఏ బుద్ధిమంతుడైనా ముందుకొస్తే నేనూ త్యాగం చేయగలను. మంచీ, మానవత్వం నాకు మాత్రం అక్కరలేదూ?. "ఇకపోతే అబ్బాయి సంగతంటావా, ఈ కాలపు కుర్రాళ్ళ తీరే అంత. కాస్త నదరుగా ఏ అమ్మాయి కనపడ్డా మనసు పడి పోతుంటారు. ఆ వయసలాంటిది.."" "ఉదయం అప్పల్నాయుడు మాస్టారు బజార్‌లో కనపడి ఉద్దానం సంబంధం విషయం చెప్పాడు. పదెకరాల కొబ్బరితోట, ఒక్కతే ఆడపిల్ల, అంతగా చదువుకోక పోయినా అమ్మాయి బాగానే ఉంటుందంట. ఆలోచించి చెప్తానన్నా ను" చుట్ట వెలిగించి, సుభద్రమ్మ ముఖంలోకి చూశాడు సంజీవరావు. ఏ భావమూ వ్యక్తం కానీయకుండా కాళీ గ్లాసందుకుని నిశ్శబ్దంగా లోనికి వెళ్ళి పోయిందావిడ. ఆలోచిస్తూ అలాగే కూర్చుండి పోయా డు సంజీవరావు"దండాలు బావ్" సవర అప్పన్న. "ఏమిరోయ్ అప్పిగా! ఏమిటిలాగ దిగబడ్డావు? అదీ సంజె పొద్దు వేళ" ఆశ్చర్యంగా అడిగాడు సంజీవరావు. అందులోనే వలకరింపు"శాన్నాళ్ళయింది, తమర్ని అమ్మగార్ని ఓ పాలి నూసెల్లి పోదామని..." వేపచెట్టు మొదల్ని అనుకుని కూర్చుంటూ అన్నాడు అప్పన్న. తైల సంస్కారం లేక అట్టలు కట్టిన జుత్తుని వెనక్కి ముడి వేశాడు. మొలచుట్టూ ఓ చిరుగుల గావంచా. ఇది అప్పన్న అవతారం"చాల్లేరా లౌక్యం. మళ్ళీ పైసా పరకా ఏమ న్నా కావాల్నా ఏమిటి? ఊరకనే రావు కదా!" "మా బాగా పోలిసినావు బావ్. సల్లకొచ్చి ముంత దాయడమేల గని, అది గందికే ఒచ్చినాను బావ్."" "ఊఁ.. చెప్పు." "పిల్లడికి మనువు తిరమయింది. అయిదొంద రూపాయలు ఇప్పించినా వంతె, మళ్ళీ ఎగల్లకి సింతపండు, కందులు ఇచ్చుకుంతాను. సంజీవరావు సవర గూడెల్లో టీచరుగా చేస్తున్న రోజుల్నించి అప్పన్నతో అనుబంధం బలీయంగా పెనవేసుకు పోయిం ది. అడపాదడపా అవసరమైనప్పుడల్లా అప్పన్న సంజీవరావు దగ్గర వందా, యాభై చేబదుళ్ళు తీసుకెళ్ళేవాడు. తిరిగి వస్తు రూపేణా కట్టెలు, చింతపండు, పనుపుకొమ్ములు, కందులు బదులుగా ముట్ట చెబుతుండేవాడు. ఆ ఆనవాయితీ సంజీవరావు రిటైరై పోయినా కూడా నేటికీ అలా సాగుతూనే ఉంది"అది సరే... అయిదు వందలతో ఏం పెళ్ళి అవుతుందిరా. అసలే ధరలు మండిపోతున్న రోజులు!"" "మాకు పెళ్ళి కరుసు కేటుంతాయి బావ్! పుట్టిడు కల్లు, పొట్టేలు పోతు ఉంటే సెల్లు. బంగార మెట్టాలా? బంతి బోజీ లెట్టాలా? కొం డోల్ల కులాశారం పెకారం మూడొందల పదార్లు ఈర పోలుకి ముట్ట జెప్పిసి, కోడల్ని లాక్కొత్తాము."" "కొడుకు పెళ్ళి అంటున్నావు. కట్నాలు, కానుకలు గట్రా ఏమన్నా నువ్వు కోరుకోవాలిగానీ, తిరిగి ఇవ్వట మేమిటిరా? ఇదెక్కడి ఆచారం?" నిరసనగా అన్నాడు సంజీవరావు"అలాగంతా వేటి బావ్! పేగు సింపుకోని పుట్టిన పిల్లని పెంచీ పెద్ద జేసీ మన సేతల్ల ఎడతన్నరు. అది పెల్లయిన మర్నాటి కానించి మల్ల కాటికెల్లీ వరుకు మా కుటుమాం కోసం కష్టపడతాది. కన్నోరి రునం మనం ఏటిచ్చి తీర్పగలం. సెప్పండి బావ్!" అప్పన్న మాటల్తోపాటు అతని మనసు లోపలి తడికూడా బయటకు దొర్లింది. ఇంతకీ కోడలెలా ఉంటుందిరా అప్పన్నా !?" "సెప్పకేమి? శాకత్తి లా గుంటాది. పొరుగూ రే. తెలిసిన పిల్ల. అడివి కెల్తాది. సంత కెల్తాది. సమసార మెత్తుతాది. అది గందుకే ఆడు మను సు వడ్డాడు. నానెందుక్కా దనాల? ఆలు సుబ్బ రం గుండి కాపరం సేసుకుంతే నా కంతే శాన.' సుభద్రమ్మ కాఫీ గ్లాసందించింది అప్పన్నకు. సంజీవరావు విషయమంతా చెప్పాడు"పోనీలెండి. శుభకార్యం అంటున్నాడు. ఇచ్చి పంపించండి" సిఫారసు చేసిందావిడ"అదేదో నీ చేత్తోనో ఇవ్వు. ముత్తయిదువవి కదా" చిరునవ్వుతో చమత్కరించాడు సంజీవరావుఅప్పన్న ఇద్దర్నీ ఆరాధనగా చూస్తూ కాఫీ తాగటం పూర్తిచేశాడు. సుభద్రమ్మ వారిస్తున్నా వినకుండా గ్లాను కడిగి, పెరటి గుమ్మం దగ్గర బోర్లించి, మళ్ళీ వేపచెట్టు మొదట్లో కూలబడ్డాడు. సుభద్రమ్మ అయిదు వంద రూపాయల నోట్లు తెచ్చి అప్పన్న చేతుల్లో ఉంచింది. వాటి నలాగే కళ్ళ కద్దుకుని చెంగున ముడి వేసి, మొల్లో దోపుకున్నాడు అప్పన్నసంజీవరావు ప్లాస్టిక్ కవర్లోంచి పుగాకు కట్ట తీసి చుట్ట చుట్టుకొంటుంటే "ఒహ రెక్క ఇటిసిరి బావ్. నోట్లేసు కుంతను" వినయంగా అడిగాడు అప్పన్న. "ఇదేం అలవాటురా భడవా! చుట్ట కా ల్చడమే ఆరోగ్యానికి మంచిది కాదంటే, పుగాకు నమలటం ప్రమాదం.

# ఇరాన్ ప్రతీకారం

మొదటి పేజీ తరువాయి

ప్రకటనలో తెలిపిందిఇరాన్‌లోని కెర్మన్ షా ప్రాంతంలో 15 యుద్ధ విమానాలతో పాటు పలు బాలిస్టిక్ క్షిపణులను నిల్వ చేసిన ప్రాంతాలను, ప్రయోగ స్థావరాలను దాడుల్లో విజయవంతంగా ధ్వంసం చేశామని ఐడీఎఫ్ తెలిపింది. ఆ తర్వాత ఇరాన్‌లోని వైమానిక క్షేత్రాలను టార్గెట్ చేసిన ఐడీఎఫ్.. పశ్చిమ, తూర్పు, సెంట్రల్ ఇరాన్ ప్రాంతాల్లో ఉన్న సుమారు ఆరు విమానాశ్రయాలపై ఇజ్రాయెల్ మిలటరీ దాడులు చేసినట్టు తెలిపిందిరిమోట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లతో జరిగిన దాడిలో సుమారు 15 ఇరాన్ విమానాలు, హెలికాప్టర్లు, విమానాశ్రయ రన్‌వేలు, అండర్ గ్రౌండ్ బంకర్లు, రీఫ్యుయలింగ్ విమానం, ఎఫ్ ఎఫ్ ఏహెచ్ విమానాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని పేర్కొంది. కాగా ఫోర్డో లోని భూగర్భ అణుశుద్ధి కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ మరోసారి క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడినట్టు ఇరాన్ మీడియా వెల్లడించిందిఅయితే ఈ దాడుల్లో ఎంత మేర నష్టం వాటిల్లిందనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. ఇక టెహ్రాన్‌లోని ఎవిన్ జైలుపై కూడా ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించింది. జైలును టార్గెట్ చేస్తూ ఇజ్రాయెల్ డ్రోన్లతో బాంబులు వేసి జైలు గోడలు బద్దలుకొట్టడం గమనార్హం. ఈ దాడిలో ఎంతమంది చనిపోయారన్నది ఇంకా తెలియరాలేదు. మరోవైపు ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రతీకార దాడులకు దిగిందిఇందులో భాగంగా ఇరాన్ 15 బాలిస్టిక్ క్షిపణులతో ఇజ్రాయెల్ విద్యుత్ కేంద్రాలపై దాడులకు తెగబడింది. దాదాపు 40 నిమిషాల పాటు చేసిన దాడులతో విద్యుత్ ప్లాంట్లు చాలా వరకు దెబ్బతిన్నాయని ఐడీఎఫ్ తెలిపింది. విద్యుత్ కేంద్రాలు దెబ్బతినడంతో టెల్ అవీవ్ సహా పలు ప్రాంతాల్లో అంధకారం అలుముకుంది. విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నట్టు ఇజ్రాయెల్ ఒక ప్రకటనలో తెలిపిందిపరస్పర దాడుల్లో ఇప్పటివరకు ఇరాన్‌లో మృతి చెందిన వారి సంఖ్య 800 దాటినట్టు అమెరికాలోని హ్యూమన్ రైట్ యాక్టివిస్ట్ పేర్కొనగా.. గాయపడ్డ వారి సంఖ్య 3400కు చేరింది. మరోవైపు ఇరాన్ దాడుల్లో 24 మంది మృతి చెందినట్టు ఇజ్రాయెల్ పేర్కొంది. సోమవారం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీతో మాస్కోలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. యుద్ధంలో ఇరాన్‌కు సాయపడేందుకు తమ వంతు ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్టు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పేర్కొన్నారు. ఇరాన్‌పై అమెరికా తప్పుడు మార్గంలో దాడులు చేసిందని పుతిన్ ఆరోపించారు. ఇరాన్‌లో అణు కేంద్రాలే లక్ష్యంగా దాడులు చేస్తున్నామని.. తమ లక్ష్యాలకు చేరువయ్యామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు. ఇరాన్‌తో సుదీర్ఘ యుద్ధం ఉండదని.. అయితే ఫలితం రాకముందే పోరాటం నుంచి నిష్క్రమించేది లేదని నెతన్యాహు పేర్కొన్నారు. మీరు ప్రారంభించారు.. మేము ముగిస్తాం: ఇరానఇజ్రాయెల్‌కు మద్దతుగా ఇరాన్‌లోని అణు స్థావరాలపై అమెరికా చేసిన దాడులను ఇరాన్ మిలటరీ సెంట్రల్ కమాండ్ ఖ ండించింది. అమెరికాపై మరింత శక్తివంతమైన చర్యలకు పాల్పడతామని హెచ్చరించింది. యుద్ధం ప్రారంభించింది అమెరికా కావొచ్చు.. కానీ ముగింపు పలికేది తామేనని పేర్కొంది. తమ దేశంలోని అణు కేంద్రాలపై చేసిన దురాక్రమణలకు ట్రంప్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించింది. యుద్ధంలోకి అమెరికా ప్రవేశించి తమ దళాలకు చట్టబద్ధమైన లక్ష్యాల పరిధిని విస్తరించిందని తెలిపింది. హర్మూజ్ జలసంధిని మూసేస్తారాఇరాన్ అణుకేంద్రాలపై అమెరికా బంకర్ బస్టర్లతో విరుచుకుపడడంతో ఇరాన్ ప్రతీకార వాంఛతో రగిలిపోతుంది. అయితే చమురు నిల్వలకు కీలకమైన హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసేయనుందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. గతంలో పలుమార్లు దీనిని మూసేస్తామని హెచ్చరించినా ఇరాన్ అంత సాహసం చేయలేదు. ఈ జలసంధిని కొన్ని గంటలు లేదా రోజులు మూసేస్తేనే చమురు ధరలు భగ్గుమనే అవకాశముంది. ఇరాన్ హర్మూజ్‌ను మూసివేయాలంటే తన అతిపెద్ద చమురు కస్టమర్ అయిన చైనా అనుమతి ఉండి తీరాలి. ఇది అసాధ్యం కాబట్టి.. హర్మూజ్ జలసంధిని మూసేయకుండా చమురు సరఫరాలను దెబ్బతీసే అవకాశం ఇరాన్‌కు ఉంది. ప్రపంచంలో 7శాతం ఉత్పత్తి హర్మూజ్ నుంచే జరుగుతున్న సంగతి తెలిసిందే.

# రుణమాఫీ పూర్తికాలే

మొదటి పేజీ తరువాయి

సుమారు 15,000 మంది అర్హులైన రైతులు ఉన్నప్పటికీ, వారి ఖాతా ల్లో నిధులు జమ చేయలేదని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఎంసీహెచ్‌ఆర్‌డీలో జరిగిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారురాష్ట్రంలో లక్షలాది మంది రైతులు రూ. లక్షలోపు వ్యవసాయ రుణా లు తీసుకున్నప్పటికీ... ఇప్పటికీ వారికి రుణమాఫీ అమలు కాలే దన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఆయా బ్యాంకుల నుంచి స్పష్టమైన సమాచారాన్ని సేకరించి, అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటూ రుణమాఫీ అమలు అంశాన్ని వేగవంతం చేయాలని ఎస్ఎల్‌బీసీలో నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు2013-14లో తెలంగాణలో వ్యవసాయ రుణాల మొత్తం రూ. 27,676 కోట్లు కాగా.. నరేంద్రమోదీ నాయకత్వంలో అది 2024-25 నాటికి రూ. 1,37,346 కోట్లకు పెరిగిందన్నారు. 11 ఏళ్లలో రుణాల కు అయిదు రెట్లు పెంచి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులను దన్నుగా నిలుస్తోందన్నారు2014లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బ్యాంకుల బ్రాంచుల సంఖ్య 6,000గా ఉండగా, ఇప్పటివరకు దాదాపు 600 కొత్త బ్రాంచులు పెరిగాయని.. బ్యాంకింగ్ కరస్పాండెంట్ వ్యవస్థ రాష్ట్రంలో మరింత బలపడిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 80,931 మంది బ్యాంక్ కరస్పాండెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువచేసేందుకు పని చేస్తున్నారని తెలిపారురాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఎస్బీఐ, యూబీఐ, కెనరా బ్యాక్ లీడ్ బ్యాంకులుగా పని చేస్తున్నాయని.. ఈ బ్యాంకులు జిల్లాస్థాయిలో కేంద్ర పథకాల అమలు, రుణాల పంపిణీ వంటి ముఖ్య బాధ్యతలు నిర్వర్తిస్తున్నాయని చెప్పారు. ప్రజలకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన పెంపొందించేందుకు నిరంతర కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరముందన్నా ముమ్మరంగా రుణ అవగాహన కార్యక్రమాలు. విద్యార్థులకు ఎడ్యుకేషన్ లోన్లు, గృహ నిర్మాణం కోసం హౌసింగ్ లోన్లు, రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు, స్వయం సహాయక బృందాలకు లోన్ల ఆలస్యం జరిగితే ఎలా ఫిర్యాదు చేయాలనే అంశాలపై స్పష్టమైన అవగాహన కార్యక్రమాలు తీసుకురావాలని సూచించినట్లు కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఈ నేపథ్యంలో రుణ అవగాహన కార్యక్రమాలను రానున్న రోజుల్లో మరింత విస్తృతంగా చేపట్టాలని ఉన్న చిన్న వ్యాపారవేత్తలకు బ్యాంకులు అందించే రుణ సదుపాయాలపై అవగాహన పెంచే కార్యక్రమాలు కూడా చేపట్టాలని నిర్ణయించినట్టు వివరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలు, క్రాఫ్ట్ లోన్లు, టర్మ్ లోన్లు, వ్యవసాయ రుణాలు, డెయిరీ, పౌల్ట్రీ రంగాలకు సంబంధించిన లోన్లు.. వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని బ్యాంకర్లకు సూచించామన్నారువిశ్వకర్మ యోజన, ముద్రాయోజన, స్ట్రీట్ వెండర్ రుణ సౌకర్యాల వంటి పథకాలను ప్రజలకు మరింత చేరువగా తీసుకెళ్లాలన్నారు. ప్రతీ బ్యాంకు బ్రాంచి యేటా కనీసం ఒక ఎస్సీ లేదా ఎస్టీ వ్యక్తికి, ఒక మహిళా ఋణగ్రహీతకు రుణం అందించాల్సిందిగా నిర్ధేశించామన్నారు. రా సమావేశంలో ఎంపీ డాక్టర్ కే లక్ష్మణ్ పాల్గొన్నా

## చర్చిలో ఆత్మాహుతి

# బాంబు దాడి: 22 మంది మృతి

మొదటి పేజీ తరువాయి

పెరిగింది. 63 మంది గాయపడ్డారు" అని రాష్ట్ర వార్తా సంస్థ సనా నిర్వహించిన ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటనలో తెలిపింది. ఆదివారం జరిగిన ఈ దాడికి ఏ సంస్థ వెంటనే బాధ్యత వహించలేదు, అయితే సిరియా అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ దాడి వెనుక ఇస్లామిక్ స్టేట్ గ్రూపు సభ్యుడు ఉన్నాడని తెలిపింది. "దేష్ (ఐఎస్) ఉగ్రవాద సంస్థతో అనుబంధంగా ఉన్న ఆత్మాహుతి దాడి వ్యక్తి సెయింట్ ఎలియాస్ చర్చిలోకి ప్రవేశించి... కాల్పులు జరిపి, ఆపై పేలుడు బెల్టుతో తనను తాను పేల్చుకున్నాడు" అని ఆ దేశ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. సిరియా సమాచార మంత్రి హంజా మోస్తఫా ఈ దాడిని ఖండిస్తూ, దీనిని ఉగ్రవాద దాడిగా అభివర్ణించారు. చర్చి లోపల ఉన్నవారిలో ఒకరైన లారెన్స్ మామారి మీడియాతో మాట్లాడుతూ, "ఎవరో బయటి నుండి ఆయుధం తీసుకుని లోపలికి ప్రవేశించి" కాల్పులు జరపడం ప్రారంభించారని, "అతను తనను తాను పేల్చుకునే ముందు ప్రజలు అతన్ని ఆపడానికి ప్రయత్నించారని" అన్నారు. డిసెంబర్‌లో బషర్ అల్-అసద్ పదవీచ్యుతుడైన తర్వాత కొత్త అధికారులు బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ రకమైన దాడి ఇదే మొదటిసారి.

## చర్చలు, దౌత్యంతో

# ఉద్రిక్తత సడలించుకోండి

మొదటి పేజీ తరువాయి

మసౌద్ పెజెష్కియాన మోదీతో ఫోన్లో మాట్లా డారు. ప్రస్తుత దాడులను ఆపేయాలని, శత్రుత్వాన్ని తగ్గించు కోవాలని మోదీ ఈ సందర్భంగా కోరారు. ప్రాంతీయంగా వీలైనంత త్వరగా శాంతి, సుస్థిరతలను పునరుద్ధరించాలంటే చర్చలే మార్గమని గట్టిగా చెప్పారు. ప్రస్తుత పరిస్థితిపై ఇరువురూ సమగ్రంగా చర్చించుకున్నామని సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడిం చారు. శాంతి, మానవత్వాల క్షేమంగా తీసుకురావడంలో పెజెష్కియాన్ అందిస్తున్న నిరంతర సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. వాణిజ్యం, ఆర్థిక సహకారం, శాస్త్ర-సాంకేతిక రంగా లు, ప్రజల మధ్య సంబంధాల విషయంలో ద్వైపాక్షిక సహ కారాన్ని బలోపేతం చేసుకునేలా పనిచేసేందుకు కట్టుబాటును ఇరువురు నేతలు పునరుద్ఘాటించారు. తరచూ ఒకరితో ఒకరు మాట్లాడుకోవాలని నిర్ణయించుకున్నారు.

# ఒక్కచుక్క వదలం

మొదటి పేజీ తరువాయి

సుదీర్ఘంగా జరిగిన క్యాబినెట్ సమావేశంలో వివిధ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రానికి కీలకమైన ప్రా జెక్టు అయిన రీజినల్ రింగ్ రోడ్డును చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201 కిలోమీటర్ల నిర్మాణానికి, నూతన క్రీడా పాలసీకి తెలంగాణ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. క్యాబినెట్ సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మంత్రు లు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్ కలిసి మీడియాతో మాట్లాడారు'రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది వానాకాలం పంటలకు పెట్టుబడి సాయం రైతు భరోసాను విజయవంతంగా, రికార్డు వేగంతో అందించింది. గత ప్రభుత్వం వ్యవసాయం దండగ అంటే.. మేం పండుగ అని నిరూపించాం. రైతు నేస్తం కార్యక్రమంలో ఇచ్చిన మాట ప్రకారం 9 రోజుల్లో రూ. 9వేల కోట్లు ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసిందికోటీ 49 లక్షల ఎకరాలకు ఈ సాయాన్ని పంపిణీ చేసింది. ఇంత తక్కువ వ్యవధిలో రాష్ట్రంలోని దాదాపు 71 లక్షల మంది రైతులకు రైతు భరోసా సాయం అం దించిన ఘనత మా ప్రభుత్వానిది. ఈ శుభ సందర్భాన్ని రైతుల సమక్షంలోనే ఉత్సవంగా జరుపుకో వాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. మంగళవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద 2 వేల మంది రైతులతో 'రైతు నేస్తం' కార్యక్రమం నిర్వహించనున్నాం. అన్ని జిల్లాల్లో రైతు వేదికలతో పాటు మండల కేంద్రాల్లో పెద్దఎత్తున ర్యాలీలు, సంబరాలు నిర్వహించాలని పిలుపునిచ్చింది. ఈ సంబరాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని నిర్ణయం తీసుకుంది. తెలం గాణలో ప్రతీ జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. డిసెంబర్ 9వ తేదీన అన్ని జిల్లాల్లో ఈ విగ్రహాలను ఆవిష్కరించాలని నిర్ణయం తీసుకున్నాం నోరి దత్తాత్రేయను క్యాన్సర్ వ్యాధి నివారణకు గాను తెలంగాణ అడ్వయిజర్‌గా నియమించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఎన్ఎంజీ ఆసుపత్రిని అప్‌గ్రేడ్‌తో పాటు ఖాళీ పోస్టులను భర్తీ చేయనున్నట్లు చెప్పారు. పంచాయతీ ఎన్నికలపై చర్చ జరగలేదు.. పంచాయతీ ఎన్నికలపై క్యాబినెట్‌లో చర్చ జరగలేదని మీడియా అడిగిన ప్రశ్నకు మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానమిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టులో హియరింగ్ జరుగుతుండటంతో.. క్యాబినెట్‌లో చర్చ జరగలేదన్నారు. పీసీ ఘోష్ కమిషన్ పూర్తి వివరాలు ఇవ్వాలని నిర్ణయం.. కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖపై క్యాబినెట్ చర్చించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న పూర్తి వివరాలను ఈనెల 30లోగా కమిషన్‌కు అందివ్వాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో సీనియర్ అధికారులకు ఈ బాధ్యతను అప్పగించినట్లు పొంగులేటి పేర్కొన్నారు. క్రీడా పాలసీకి ఆమోదరాష్ట్రంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేలా, క్రీడా ప్రమాణాలను పెంపొందించేలా రూపొందించిన తెలంగాణ స్పోర్ట్స్ పాలసీని క్యాబినెట్ ఆమోదించిందని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ఈ పాలసీలో భాగంగా తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డు ఆఫ్ గవర్నెన్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారుఈ బోర్డు తెలంగాణ క్రీడా అభివృద్ధి నిధిని ఏర్పాటు చేస్తుందని, జిల్లాలో క్రీడా అభివృద్ధికి ప్రతి ఏడాది జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఉండే క్రూషియల్ బ్యాలెన్స్ ఫండ్‌లో 10 శాతం కేటాయించాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్లకు అర్హత జాబితాలో సీఎం కప్ రాష్ట్ర స్థాయి విజేతలకు అవకాశం కల్పించాలని నిర్ణయించినట్లు చెప్పారు.

# ఏడాది పాలనసూపర్ సక్సెస్

మొదటి పేజీ తరువాయి

అండగా నిలిచారు. ప్రధాని మోదీ రాష్ట్రానికి అండగా ఉన్నారు. కుదేలైన ఆర్థిక వ్యవస్థను చంద్రబాబు గాడిన పెడు తున్నారు. ఏడాది కాలంలో రూ.4 లక్షల కోట్ల పెట్టుబ డులు రాబట్టాం. వైకాపా ప్రభుత్వం ,ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టించింది. గ్రామపంచాయతీలకు ఇచ్చే నిధులు పెంచాం. పల్లెపండగ ద్వారా గ్రామీణ రోడ్లకు మహర్దశ తెచ్చాం వైకాపా నేతలు అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలే ఇప్పుడూ చేస్తున్నారు. గొంతులు కోస్తామనే బెదిరింపులకు, తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు. వైకాపాకి ప్రతిపక్షానికి కావాల్సిన సంఖ్య కూడా లేదు. ప్రతిపక్ష హోదా దక్కని వైకాపా వైఖరిలో ఏ మాత్రం మార్పు రాలేదు. శాంతిభద్రతల విషయంలో ఏమాత్రం ఉపేక్షించేది లేదు. మేం చట్టబద్ధంగా వ్యవహరించాలి కాబట్టి పద్ధతిగా ఉంటున్నాం. ఎన్నో దెబ్బలు తిని, ఇక్కడి వరకు వచ్చాం. పిచ్చివేషాలు వేస్తే తొక్కి నారతీస్తాం. ప్రజల్లో భయాందోళన కలిగించాలని చూస్తే సహించం" అని పవన్ హెచ్చరించారు.

# ఉపఎన్నికల్లో బిజెపికి ఎదురుదెబ్బ

మొదటి పేజీ తరువాయి

ఒక్క స్థానాన్ని ఆప్ కైవసం చేసుకుంది. గుజరాత్‌లో ఒక్కస్థానాన్ని బిజెపి గెలుచుకుంది. పశ్చిమ బెంగాల్‌లో స్థానాన్ని అధికార టిఎంసి గెలుచుకుంది. కేరళలో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్ విజయం సాధించింది. అధికారంలో ఉన్న గుజరాత్‌లో రెండు స్థానాలకు ఉప ఎన్నికలు జరిగినా బిజెపి ఒక్క స్థానంలోనే విజయం సాధించడం, అది కూడా సానుభూతి ఓట్లతో గట్టెక్కడం కమలం పార్టీకి ఎదురుదెబ్బగానే విశ్లేషకులు భావిస్తున్నారు. గుజరాత్‌లోని విసావదర్, కడి నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు జరిగాయి. 2022 ఎన్నికల్లో కడి నుంచి విజయం సాధించిన బిజెపి ఎమ్మెల్యే కర్సాన్ సోలంకీ మరణంతో ఇక్కడ ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. దీంతో ఈసారి బిజెపి అభ్యర్థి రాజేంద్ర చావ్డ కాంగ్రెస్ అభ్యర్థి రమేష్ చవ్డపై 39 వేల ఓట్లతో విజయం సాధించారు. విసావదర్‌లో ఆప్ అభ్యర్థి గోపాల్ ఇటాలియా బిజెపి అభ్యర్థి కిరిట్ పటేల్‌పై 17 వేలకు పైగా ఓట్లతో విజయం సాధించారు. ఈ స్థానంలో 2022 ఎన్నికల్లో ఆప్ విజయం సాధించింది. అయితే విజయం సాధించిన ఎమ్మెల్యే భూపేంద్ర భయానీ బిజెపిలోకి చేరడంతో ఇక్కడ ఎన్నికలు జరపాల్సి వచ్చింది. ఇక పంజాబ్‌లో లుధియా వెస్ట్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ అభ్యర్థి, ప్రస్తుత రాజ్యసభ ఎంపి సంజీవ్ అరోడా కాంగ్రెస్ అభ్యర్థి భరత్ భూషణ్ ఆషుపై 10 వేలకు పైగా ఓట్లతో విజయం సాధించారు. అలాగే, పశ్చిమ బెంగాల్‌లోని ఖాళీగంజ్ అసెంబ్లీ స్థానంలో టిఎంసి అభ్యర్థి అభ్యర్థి అలీఫ్ అహ్మద్ ఈ స్థానంలో గత ఎన్నికల్లో విజయం సాధించిన నసీరుద్దీన్ అహ్మద్ మరణంతో ఇక్కడ ఉప ఎన్నిక నిర్వహించారు. కేరళలోని నిలంబర్‌లో జరిగిన ఎన్నికల్లో ఎల్‌డిఎఫ్ అభ్యర్థి స్వరాజ్‌పై యుడిఎఫ్ అర్యాదన్ షౌకాత్ విజయం సాధించారు. ఇక్కడ గత ఎన్నికల్లో విజయం సాధించిన స్వతంత్ర అభ్యర్థి పివి అన్వర్ రాజీనామా చేయడంతో ఎన్నికలు అనివార్యమయ్యాయి.

## బీజేపీ హఫీజ్ పేట్ డివిజన్ లో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది



తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం, హఫీజ్ పేట్ డివిజన్ హుడా కేఫ్ సెంటర్ వద్ద , హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతా పురం జితేందర్ ఆధ్వర్యంలో , డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి రాజు ముదిరాజ్ సమక్షంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతి (బలిదాన్ దివస్) సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించి ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించడమైనది, అలాగే హుడా కేఫ్ రోడ్డులో "అమ్మ పేరు మీద – ఒక మొక్క " కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగిందిహఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ .... భారతీయ జన సంఘ్ (పూర్వ బీజేపీ ) పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ గారు భారతదేశం కోసం బలిదానమైన ఏకైక జాతీయ నాయకుడు , ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం స్వదేశీయులు కాశ్మీర్ వెళ్లాలంటే పర్మిట్ తప్పనిసరి అని విధానం తీసుకువస్తే , నా దేశం వెళ్లడానికి పర్మిట్ ఎందుకని ప్రశ్నిస్తూ "ఏక్ దేశమే , దో విధాన్ , దో ప్రధాన్ , దో నిశాన్ , నహి చలేగా నహి చలేగా అంటూ ఆర్టికల్ 370 రద్దు చేయాలని పోరాటం చేసిన మహనీయుడు ప్రధానమంత్రి డాక్టర్ శ్యాంప్రకాష్ ముఖర్జీ కలలు కన్నా ఒకే దేశం , ఒకే జండా, ఒకే ప్రధాని విధానాన్ని తీసుకు రావడం జరిగింది, డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చూపిన మార్గం లో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారుఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు శ్రీధర్ రావు ,మాజీ కౌన్సిలర్ , సీనియర్ నాయకులు రమణయ్య , బిజెపి జిల్లా మజ్దూర్ మోర్చా అధ్యక్షులు ఆళ్ల వరప్రసాద్ , బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు , డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ , నాయకులు పాలెం శ్రీనివాస్ , మల్లేష్ రావు , కుమార స్వామి ,బాలరాజు , రామచంద్ర యాదవ్ , ఎల్లయ్య , అఖిల్ , హరీష్ మరియు ఇతరులు పాల్గొన్నారు

## సత్యం చారిటబుల్ ట్రస్ట్ సేవలు నిరంతరం కొనసాగిస్తాం...

### ట్రస్ట్ చైర్మన్ సత్యనారాయణ...



తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

సామాజిక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటూసత్యం చారిటబుల్ ట్రస్ట్ సేవలు నిరంతరం కొనసాగిస్తాం అని ట్రస్ట్ చైర్మన్ సత్యనారాయణ పేర్కొన్నారు. శంషాబాద్ ఎయిర్పోర్ట్ దగ్గ రలో ఉన్న, గగన్ పాడు లోని సత్యం శివం సుందరం గోషాలని, సత్యం చారిటబుల్ ట్రస్ట్చైర్మన్ సత్యనారాయణ తో పాటు నిర్వా హకులు సందర్శించారు. ఈ సందర్భం పునస్కరించుకుని, గోవు లకు ఆహారమైన పచ్చ గడ్డి, చిట్టు, తౌడు, బెల్లం, పల్లీలు, అరటి పండ్లు, కూరగాయలు మొదలైనవి అన్ని, గోవులకు ఆహారంగా పంచారు.ఈ సందర్భంగా సత్యం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సత్యనా రాయణ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ సత్యం చారిటబుల్ ట్రస్ట్ సేవలు నిరంతరం కొనసాగిస్తామని చెప్పారు. ఈ విధంగా ప్రతి ఒక్కరూ, తమ హిందూ ధర్మంగా, ఇలాంటి సేవా కార్యక్రమంలలో పాలు పంచుకోవాలని, తన వం తు సహాయ, సహకారాలను అందించి, గోవులను, గోసంపదలను సంరక్షించుకోవాలని తద్వారా తమ సంపూర్ణ అభిమానాన్ని చాటుకోవాలని తెలియజేసినారు. అలాగే గోవుల అభివృద్ధికి తగిన తోడ్పాటు చేయాలని వేడుకుంటున్నానని అన్నారు.నా పిలుపుకి తక్షణం స్పందించి, విరాళాలు ఇచ్చిన వారందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేసినారు.ఈ అమౌంట్ అంతా సత్యం శివం సుందరం చారిటబుల్ ట్రస్ట్ కి డైరెక్ట్ గా వారి అకౌంట్లోనే పడేటట్లుగా చేసినారు. వీరందరికీ ఆ గోమాతల్లి అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలను, సుఖసంతోషాలను, సుఖశాం తులు విరివిగా ఇవ్వాలని, ఆగోవు పాదాలకు నమస్కరించి వేడుకుంటున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వా హకులు అరవింద్, దేశెట్టి రమాదేవి పాల్గొన్నారుఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు

# ఒకే రాజ్యాంగం ,ఒకే ప్రధాని, ఒకే చట్టం ఉండాలని ఆశించిన గొప్ప జాతీయవాది శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ...

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్

### శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ త్యాగం మరువలేనిది..గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి

గచ్చిబౌలి డివిజన్,గోపనపల్లి గ్రామంలో జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి బలిదాన్ దివాస్



సందర్భంగా గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి బీజేపీ నాయకులతో కలిసి వారి చిత్రపటానికి నివాళులర్పించి ,మొక్కలు నాటిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ గారని , నెహ్రూ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఆర్టికల్ 370 చట్టాన్ని వ్యతిరేకిస్తూ , కేంద్రమంత్రి పదవి కి రాజీనామా చేసి జనసంఘ్ ను స్థాపించి దేశంలో ఒకే రాజ్యాంగం ,ఒకే ప్రధాని, ఒకే చట్టం ఉండాలని ఆశించిన గొప్ప జాతీయవాదని, వారి స్ఫూర్తి తోనే మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ గారు ఆర్టికల్ 370, 35 –ఏ రద్దు చేయటం జరిగిందని గుర్తుచేశారు,దేశ సమగ్రతను,



ఐక్యతను కాపాడేందుకు వారి చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి ప్రేరణాత్మకం, విలువలు కోసం కట్టుబడిన వారి జీవితం మనకు స్ఫూర్తిదాయం అని అన్నారు, ఈ కార్యక్రమంలో తిరుపతి, రంగస్వామి, మురళి, క్రాంతి కుమార్, రమేష్, జీవా, శ్రీను, సురేష్ మరియు కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి ఫ్లై ఓవర్ కు పీజేఆర్ పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కర్క నాగరాజు



తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్

ఈ నెల 28న ప్రారంభించబోతున్న కొండాపూర్ నుండి గచ్చిబౌలి ఫ్లైఓవర్ కు దివంగత కార్మిక నేత, మాజీ కార్మిక శాఖ మంత్రి, మాజీ సి.ల్.పి లీడర్ పి. జనార్దనరెడ్డి పేరు పెట్టడం పట్ల పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు, టి.పి.సి.సి. లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్క నాగరాజు హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. గరిబోళ్ల బిడ్డ,పీజేఆర్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తుంచి, అయన 1995 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నాయకుడిగా కేవలం 26 మంది ఏమ్మెల్యేల సహకారం తో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రజా సమస్యలపై అలుపెరుగనిపోరాటం చేసి ఏలూరు స్కాం, ఇమాక్స్ థియేటర్ ల్యాండ్, తెలంగాణ ప్రాంత సమస్యలు అయినా పెద్దమనుషుల ఒప్పందం, ముల్కి నిబంధనలు,610.జి.ఓ., పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులరిటీ, ఆలమట్టి డ్యామ్ ఎత్తు, హైదరాబాద్ జంట నాగరాలకు కృష్ణా నీళ్లు, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్ నగరానికి మెట్రో ట్రైన్ అవశ్యక్తను గుర్తించి ఢిల్లీకి వెళ్లి మెట్రో పితామహుడు శ్రీధరన్ కలిసి మె ట్రో కావాలని పోరాటం, అనేక మంది పేద ప్రజ లకు హైదరాబాద్ నగరం లో పట్టాలు ఇప్పించడం ఇలా అనేక సమస్యల పై స్వపక్షం అయినా, విపక్షం అయినా ప్రజాల పక్షాన పోరాటం చేసిన గొప్ప నాయకుడు పీజేఆర్ గచ్చిబౌలి కు ఫ్లై ఓవర్ కు పీజేఆర్ పేరు పెట్టడం వల్ల వారికి నిజమైన నివాళి అర్పించి నట్టు అయ్యింది. పీజేఆర్ కు సముచిత గౌరవాన్నివ్వడం పట్ల సంతోషాన్ని వ్యక్తంచేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి నుంచి కూడా పీజేఆర్ పోరాట పటిమను, ప్రజలతో ఆయన మెలిగిన తీరును సందర్భం వచ్చినప్పుడల్ల ప్రశంసిస్తూనే ఉన్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ అంటే పీజేఆర్, పీజేఆర్ అంటే హైదరాబాద్ అనే స్థాయికి వారు వెళ్లారని పేద ప్రజల గుండెల్లో వారు చిరస్థాయి గా నిలిచిపోయారు. తెలంగాణా వచ్చిన తరువాత బి.ఆర్.యస్ ప్రభుత్వం ఆయనను పట్టించు కోలేదు. కానీ ఇప్పుటి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తుమన్నారు.పీజేఆర్ చేసిన పోరాటాలకు గుర్తుగా అయన పేరు చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

## ఆల్విన్ కాలనీ లో సిసి రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి...

### కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్లో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు విధిగా పాటించాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు.ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తత్రయ కాలనీ లో 18 లక్షల అంచనా వ్యయంతో, పాపమ్మ కాలనీ లో 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణ పనులు ప్రారంభించనున్న సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి ఇంజినీరింగ్ విభాగం అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, జగదీష్, అశోక్, రామకృష్ణ, ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి పాండురంగారెడ్డి



తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్

ఎఐసిసి ఆదేశం మేరకు కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గంలో అడుగులు ముందుకు వేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం డీసీసీ అధ్యక్ష పదవి మినహాయించి మిగిలిన కమిటీలన్ని దాదాపుగా రద్దు అయ్యాయి. పార్టీ కార్యక్రమాలను, అభివృద్ధి పనులను ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లి.. పార్టీని మరింత బలోపేతం చేయాలన్న పిసిసి ఆదేశం మేరకు, పార్టీ సంస్థాగత ఎన్నికల పరివేక్షకుల సూచనలతో మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కె.ఎల్.అర్ సమన్వయంతో నియోజకవర్గంలో కమిటీల ఏర్పాటుకు కాంగ్రెస్ సిద్ధం అవుతోంది. అందులో బాగంగా నేడు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, పార్టీ కంస్టర్ కన్వీనర్ కంబాల పల్లి మదన్ పాల్ రెడ్డి,కోఆర్డినేటర్ యుగంధర్ గౌడ్, సభ్యులు బండ వేణుగోపాల్, యాదయ్య ముదిరాజ్,జాపాల బలరామ్,శ్రీనివాస్ కురుమ,జ్ఞానేశ్వర్ చారీ, ఏకుల మహేందర్ తదితరులు మహేశ్వరం మండలంలోని పోరండ్ల,కోళ్ళపడుకల్, లిల్లిపూర్,గట్టుపల్లి,పడుమటి తండ గ్రామలలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి గ్రామాలలో ప్రజా ప్రభుత్వం చేస్తన్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై స్థానిక ప్రజలకు వున్న అవగాహనను స్థానిక కాంగ్రెస్ నాయకులతో అడిగి తెలుసుకున్నారు.

## శ్యాం ప్రకాష్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా పాపి రెడ్డి నగర్ లో మొక్కలు నాటిన బిజెపి శ్రేణులు...



తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి

భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు డాక్టర్ శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు బాలు యాదవ్ ఆధ్వర్యంలో పాపిరెడ్డి నగర్ లో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. భారతీయ జనసంగ్ స్థాపించడంలో ప్రముఖ పాత్ర పోషిం చిన శ్యాంప్రకాశ్ ముఖర్జీ ఒకే దేశం ఒకే చట్టం ఉండాల నీ బహుభార్యత్వం ఉండకూడదు అందరికి ఒకే న్యాయం ఉండాలని పోరాటాలు చేశారని నేతలు కొనియాడారు. ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకొని ముఖర్జీ చిత్రపటానికి పూల మాలలతో నివాళులు అర్పించారు. ఈరోజు నుండి జయంతి వరకు ప్రతిరోజు కూడా చెట్లు నాటే కార్యక్రమం చేపట్టాలని పార్టీ సూచనల మేరకు దానికి అనుకూలంగా పాపిరెడ్డి నగర్ డివిజన్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి కూ కట్పల్లి డివిజన్ కు చెందిన మాజీ అధ్యక్షులు ఏసీరెడ్డి, భూపాల్ రెడ్డి, గంగుల రాజిరెడ్డి, నరేష్, సంపత్ కుమార్, సంధ్య, కవిత, అరుణ, రజిని, రవి కుమార్ యాదవ్, లోకేష్, కామరాజు, సాయి బాబా, శ్రీశైలం, ఓంకారు, నరేష్, ఇజ్రాయిల్, అజయ్ పాల్గొన్నారు

## 2,60,000రూపాయల ముఖ్యమంత్రి సహాయనిది అంద చేసిన బండి రమేష్

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

కూకట్పల్లి నియోజకవర్గం లోని ఓల్డ్ బోయిన్పల్లి చెందిన 1)నసీం ఫర్ దోస్త్ హైదర్ షరీఫ్ కి 60,000 రూపాయల చెక్కు, 2) మూసాపేట్ కి చెందిన ఉమా మహేష్ త్రిమూర్తి కి 50,000 రూపాయల చెక్కు 3) ఓల్డ్ బోయిన్పల్లి కి చెందిన అయేషా నయీమ్ ఖజానాయుముద్దీన్ కి కి 60,000వేల రూపాయల చెక్కు,4) ఫతేనగర్ డివిజన్లోని %జు%. ఇంద్రాణి కి 60,000 వేల రూపాయల చెక్కు,5) బాలానగర్ డివిజన్లోని పర్వీన్ జహాన్ కాజా నసీర్ అహ్మద్ కి 30,000 వేల రూపాయల చెక్కులు మంజూరైనవి.కూకట్పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ బండి రమేష్ గారి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 2,60,000/- రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కులను శ్రీ బండి రమేష్ గారి చేతులమీదుగా





మూసాపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం రోజున అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, కుక్కల రమేష్, ఆయాజ్, అస్లాం ,హమీద్ ,రాజ్ పటేల్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

### మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా కమ్మదనంలో ఘన నివాళి

### కమ్మదనంలో మొక్కలు నాటిన ఎంపి డీకే అరుణ

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి షాది నగర్

డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మండలం కమ్మదనం గ్రామంలో పోలింగ్ బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో అమ్మకు వందనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ, జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ పాల్గొనడం జరిగింది. కమ్మధనం గ్రామం ముఖ్య కూడలిలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి అరుణమ్మ పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.అమ్మకు వందనం కార్యక్రమంలో భాగంగా కమ్మదనం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఎంపీ అరుణమ్మ మొక్కలు నాటడం జరిగింది. అరుణమ్మ మాట్లాడుతూ.. అమ్మకు వందనం కార్యక్రమం లో భాగంగా కమ్మధనం గ్రామంలో 2 వేల మొక్కలు నాటడం చాలా అభినందించవలసిన విషయం ముఖ్యంగా సీనియర్ నాయకులు సన్గోముల శ్యామ్ సుందర్ రెడ్డి గ్రామ బిజెపి నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలపడం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పోలింగ్ బూత్ లో వంద మొక్కలు నాటడం జరుగుతుంది అని అన్నారు. గ్రామంలోని మహిళలు వారి సమస్యలు ఎంపీ గారితో వివరించడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని అన్నారు. రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా లక్ష మొక్కలు నాటుతున్నామని నాటిన మొక్కలను విధిగా సంరక్షించాల్సిన బాధ్యత కూడా మనదే అని అన్నారుఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పర్యావరణ పరిరక్షణ ఇంచార్జి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, బిజెపి సీనియర్ నాయకులు చెంది మహేందర్ రెడ్డి, దేపల్లి అశోక్ గౌడ్,మోహన్ సింగ్, విజయ్ బాస్కర్, ఇస్నాతి శ్రీనివాస్, చేగు సుధాకర్ అప్ప,చెట్ల వెంకటేష్, వంశీకృష్ణ, ప్యాట అశోక్, రంగన్న గౌడ్, లష్కర్ నాయక్, అనిల్ గౌడ్, శ్రీరామ్ రెడ్డి,తదితరులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు



## బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆపన్న హస్తంలా ముఖ్యమంత్రి సహాయ నిధి పనిచేస్తుంది...

### టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్





తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆపన్న హస్తంలా ముఖ్యమంత్రి సహాయ నిధి పనిచేస్తుందని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి రమేష్ పేర్కొన్నారు.కూకట్పల్లి నియోజకవర్గం లోని ఓల్డ్ బోయిన్పల్లి చెందిన నసీం ఫర్ దోస్త్, 60,000 వేల రూపాయల చెక్కు, మూసాపేట్ కి చెందిన ఉమా మహేష్కి 50, 000 వేల రూపాయల చెక్కు, ఓల్డ్ బోయిన్పల్లి కి చెందిన అయేషా నయీమ్ కి 60,000వేల రూపాయల చెక్కు, ఫతేనగర్ డివిజ న్లోని ఇంద్రాణి కి 60,000 వేల రూపాయల చెక్కు,బాలానగర్ డివిజన్లోని పర్వీన్ జహాన్ కి 30,000 వేల రూపాయల చెక్కులు మంజూరైనవి. ఇట్టి చెక్కులను మూసాపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం బండి రమేష్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, కుక్కల రమేష్, ఆయాజ్, అస్లాం ,హమీద్ ,రాజ్ పటేల్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా , న్యూజెర్సీ, విలింగ్ బోరోలో నూతన ఆశ్రమ ప్రారంభ కార్యక్రమం

### కార్పొరేటర్ రోజా దేవి రంగారావు...

తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి

అమెరికా , న్యూజెర్సీ, విలింగ్ బోరోలా శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళా శాసనములతో నూతన ఆశ్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా జరిగిన వేడుకలలో వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు దంపతులు పాల్గొన్నారు. ఈ





సందర్భంగా సేవా కాలం, తీర్థ గోష్టి అనంతరం శతపథిష్ఠి యజ్ఞం వైభవంగా నిర్వహించబడింది. చిన్నజీయర్ స్వామిజీ నేతృత్వంలో దివ్యప్రబంధం, భజనలు, విష్ణుసహస్రనామ పారాయణం నిర్వహించబడింది. 108 దివ్యదేశాలను స్మరించుకుంటూ యజ్ఞం కొనసాగింది. ఈ సందర్భంగా దక్షిణ న్యూజెర్సీలో విశిష్టాద్వైత సంప్రదాయానికి బలమైన స్థాపన ఏర్పడింది. ఈ మహత్తరమైన కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు దంపతులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నారు

### ఘనంగా సుప్రజ ప్రవీణ్

## పుట్టినరోజు వేడుకలు....

### శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన నాయకుడు ప్రేమ కుమార్...



తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

చందానగర్ క్రిస్టల్ గార్డెన్ లో ఘనంగా సుప్రజ ప్రవీణ్ పుట్టినరోజు వేడుక లు సోమవారం జరిగాయి. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని సుప్రజా ప్రవీణ్ ని శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పుట్టినరోజు వేడుకకు దుటా రవీంద్రనాథ్ ఠాగూర్, కమ్మెల నాని, వై . పాండురంగారావు, ఏకే. రావు, పుపల రాము ,గాంధీ, వెంకట్, టి.సందీప్ పాల్గొని ప్రవీణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## 150 మొక్కలు నాటిన బీజేపీ నేతలు

### ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేష్ గుప్తా



తెలుగు వెలుగు ప్రతినిది

మొగిలి గిద్ద గ్రామంలో బీజేపీ బూత్ అధ్యక్షులు మదగారి మహేష్, అంబటి శివ శంకర్, మల్లెల ఆనంద్ ఆధ్వర్యంలో గొప్ప జాతీయవాద నాయకుడు సంఘసంస్కర్త భారతీయ జనతా జన సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ సమప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ప్రతి బూతులలో శ్యాం ప్రసాద్ ముఖర్జీకి సోమవారం శ్రద్ధాంజలి ఘటించారు ఆయన కలలుగన్న ఏక్ భారత్ మరియు శ్రేష్ట భారత్ ఆశయానికి అనుగుణంగా మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పిలుపుమేరకు పర్యావరణ పరిరక్షణ అమ్మకు వందనం కార్యక్రమంలో భాగంగా మొగిలి గిద్ద గ్రామంలో ని గిద్ద కట్ట,కాలేజ్ రోడ్, గౌనీ కడి రోడ్,ఎల్లమ్మ గుడి దగ్గర మొక్కలు నాటడం జరిగింది ఈ సందర్భంగా వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు వాతావరణ కాలుష్యం క్రిమిసంహారక అవశేషాలు ఉన్న ఆహార పదార్థాలు తీసుకుంటూ పలు రుగ్మతలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు ఒకవైపు వాహన కాలుష్యం మరోవైపు పారిశ్రామిక కాలుష్యం జరుగుతున్న తరుణంలో ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి సంరక్షించు కుంటేనే మనతో పాటు మన పిల్లలు ఆరోగ్యంగా జీవిస్తారని స్పష్టం చేశారు భవిష్యత్ తరాల కోసం పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకుంటూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని వెంకటేష్ గుప్తా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండలం అధ్యక్షుడు పిట్టల సురేష్ ,శక్తి కేంద్ర ఇంచార్జ్ పోగుల నరసింహా, సార అంజయ్య ,పిల్లి బాబు, మర్రిపల్లి వెంకటేష్, మిట్టీ రవి, నారని శ్రావణ్, మడగారి రాఘవేందర్,మైస సురేష్,మొగిలి నర్సింలు,శివ తదితరులు పాల్గొన్నారు

### మానవత్వం చాటుకున్న కొందుర్గు మండలం ప్లంబర్స్



తెలుగు వెలుగు ప్రతినిధి

కొన్ని రోజుల క్రితం ఉమెంత్యాల్ గ్రామానికి చెందిన ప్లంబర్ ఇసంతపురం శ్రీకాంత్ రోడ్డు యాక్సిడెంట్ లో చనిపోవడం జరిగింది. ఆ విషయం తెలుసుకున్న కొందుర్గు మండలం ప్లంబర్ అసోసియేషన్ సభ్యులు అంతా కలిసి ఇంటికి వెళ్లి వాళ్ళ కుటుంబ సభ్యులని వాళ్ళ తల్లిని వాళ్ల భార్యను వాళ్ళ పిల్లలను పరామర్శించి ఆ కుటుంబానికి 41,500 (నలబై ఒక వేల ఐదు వందలు) రూపాయలు ఇవ్వడం జరిగింది అదేవిధంగా మూడు 25 కిలోల బియ్యం సంచులు ఇవ్వడం జరిగింది కావున ప్రతి ఒక్క ప్లంబర్ కలిసి తమ వంతు సహాయం చేయడం అదేవిధంగా ఆ కుటుంబానికి ఎల్లవేళలా మేమంతా ఉంటాం అని చెప్పారు..

## భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ సేవలు మరువలేనివి...

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాశరావు, అద్వానీ సూర్యారావు



తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులుడాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ సేవలు మరువలేనివనీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాశ్రావు, అద్వానీ సూర్యరావులు పేర్కొన్నారు. డాక్టర్ శ్యామ్ ముఖర్జీ 72వ వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి బీజేపీ కార్యాలయంలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాశ్ రావు గారు, అర్కనపల్లి సూర్యారావు పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన అనంతరం అర్కనపల్లి సూర్యారావు మాట్లాడుతూ "దేశానికి ఏకత్వం, సమాఖ్య పటుత్వం అవసరం అనే నినాదంతో ప్రత్యేక హెూదా వ్యతిరేకంగా జమ్మూ కాశ్మీర్‌కు వెళ్లిన మహనీయుడు శ్యామప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. వారి త్యాగం వల్లే నేడు దేశం ఒకే రాజ్యాంగం, ఒకే జెండా, ఒకే ప్రధానితో కొనసాగుతోంద నీ ఆయన ఆశయాలను సాకారం చేయడం ప్రతి బీజేపీ కార్యకర్త ధ్యేయంగా చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జి.పాపరావు, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్, శ్రీశైలం, డివిజన్ అధ్యక్షులు అనంత నాగరాజు, జి రమేష్,ఏ.భూపాల్ రెడ్డి, డివిజన్ నాయకులు కట్టా శంకర్ రెడ్డి, దిలీప్, దుర్గాప్రసాదరావు, సంతోష్ గుప్తా, ప్రశాంత్ రావు, రామకృష్ణ,రవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు

### ప్రజావాణిలోఅక్రమ సెల్లార్ ల పై జిహెచ్ఎంసి కమీషనర్ కి ఫిర్యాదు చేసిన మిద్దెల మల్లారెడ్డి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి

అయ్యప్ప సొసైటీలో అసలే అక్రమ కట్టడాలు ఆపైన అనుమతులు లేని భారీ సెల్లార్ గుంతలు తవ్వకాలు వర్షాకాలంలో ఎలాంటి గుంతలు తవ్వకూడదు అని నిబంధనలు ఉన్నప్పటికీ అయ్యప్ప సొసైటీ ప్లాట్ నెంబర్ 39 కి ఎదురుగా భారీ సెల్లార్ గుంత తవ్వుతున్నారు. అలాగే ప్లాట్ నెంబర్ 133 లో కూడా సెల్లార్ తవ్వుతున్నారు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన పట్టించుకోవడంలేదని టిఆర్ఎస్ శేర్లింగంపల్లి ఉపాధ్యక్షుడు మిద్దెల మల్లారెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు, ప్రమాదాలు జరిగితే తప్ప అధికారులు పట్టించుకోరా అంటూ మండిపడ్డారు. ఇది ఎంతవరకు సమంజసమని జిహెచ్ఎంసి అధికారులను ప్రశ్నిస్తున్నాను జిహెచ్ఎంసి ఉప కమిషనర్ మోహన్ రెడ్డి కి వాట్సాప్ ద్వారా ఇట్టి అక్రమ సెల్లార్ గుంతల గురించి తెలియపరుస్తుంటే అతను నా వాట్సాప్ ను బ్లాక్ చేశాడని ఇది ఎంతవరకు సబబు ఇది తమరి సొంత ఫోను కాదు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్ ఇది ప్రజల సమస్యలను తమరికి వెంట వెంటనే తెలియపరస్తుంటే నా ఫోన్ నంబరు బ్లాక్ చేశారు. మండి పడ్డారు. తమరికి ప్రజల సమస్యలను ఎలా తెలుపాలో తమరే మాకు సెలవియ్యాలని కోరారు. ఏది ఏమైనాప్పటికీ తమరి కింది స్థాయి అధికారులను పంపించి పరిశీలించి వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని అక్రమ సిలార్ గుంతలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నాను



## బనకచర్లతో రాష్టానికి నష్టం జరగనివ్వం..




రంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిది

షాద్ నగర్ మీడియాతో ఎంపీ డీకే అరుణ స్పష్టీకరణ..

బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో తెలంగాణకు ఎట్టి పరిస్థితుల్లో నష్టం జరగనివ్వమని పాలమూరు ఎంపీ డీకే అరుణ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ విషయంపై ఇప్పటికే కేంద్రంతో మాట్లాడారని, ఇక్కడి సమస్యలను ప్రస్తావించడం జరిగిందని ఆమె స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ఏ విధంగా నష్టపోతుందో స్పష్టంగా వివరించడం జరిగిందన్నారు. ఈ విషయంలో కేంద్రానికి కూడా స్పష్టత ఉందని ఆమె వివరించారు. ఈ ప్రాజెక్టు మాత్రమే కాదు తెలంగాణకు సంబంధించిన ఏ ప్రాజెక్టు విషయంలోనూ ఈ రాష్ట్రానికి అన్యాయం జరగకుండా చూస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో నేతలు అందె బాబయ్య, శ్రీవర్ధన్ రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

### వి 6 రాజేష్ ను పరామర్శించిన టిఆర్ఎస్ యువ నాయకులు వై. రవీందర్ యాదవ్



షాద్ నగర్ వి6 రిపోర్టర్ రాజేష్ ను భారత రాష్ట్ర సమితి యువ నాయకులు, కేశంపేట మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్ పరామర్శించారు. రిపోర్టర్ వి6 రాజేష్ తండ్రి నులి నర్సింగ్ రావు స్వర్గస్తులు కావడంతో ఈ సమాచారం తెలుసుకున్న రవీందర్ యాదవ్ రాజేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన తండ్రి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నమస్తే తెలంగాణ రిపోర్టర్ కృష్ణ తదితరులు ఉన్నారు.. %ఖూ

### మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడుకోండి



తెలుగు వెలుగు ప్రతినిధి

బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంకనోళ్ల వెంకటేష్" జనసంఘ్ వ్యవస్థాపకులు డా. శ్యామప్రసాద్ ముఖర్జీకి ఘనంగా నివాళులుఎలికట్ట గ్రామములో మొక్కలు నాటిన బీజేపీ నాయకులుస్వతంత్ర సమర యోధుడు అఖండ భారతాని కోసం ప్రాణాలు అర్పించిన భారత మాత ముద్దుబిడ్డ బీజేపీ పూర్వపు జనసంఘ్ వ్యవస్థాపకులు డా" శ్యామాప్రసాద్ ముఖర్జీ బలిదివాస్ సందర్భంగా ఆయనకు నివాళులు అర్పిస్తూ ఎలికట్ట గ్రామములో బూత్ కమిటీ అద్యక్షులు కొడవటి నర్సింలు ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముక్య అతిథిగా బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంకనోళ్ల వెంకటేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు శివకుమార్ బీజేపీ ఫరూక్ నగర్ మండల కార్యదర్శి,గోనెల రాము, "ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ పూర్వపు జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పిస్తూ ఎలికట్ట గ్రామములో బీజేపీ నాయకులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది అఅఖండ భారతావని కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప జాతీయ వాది శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని, ఆయన కన్న కలలు నేడు భారత ప్రధాని శ్రీ నరేంద్రమోదీ నెరవేరుస్తున్నారని తెలిపారు ఆయన వర్ధంతి నీ పురస్కరించుకొని మొక్కలు నాటడం చాలా సంతోషకరమని, మొక్కలు నాటడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అని,రోజు రోజుకు చెట్లు అంతరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో మొక్కలు నాటే కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం అని పేర్కొన్నారుపర్యావరణాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని ప్రతి ఒక్కరూ పది మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు

### మొక్కలు నాటుదాం..

## పర్యావరణాన్ని కాపాడుకుందాం

### మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ


### కమ్మదనంలో మొక్కలు నాటిన ఎంపి డీకే అరుణ



తెలుగు వెలుగు ప్రతినిధి

డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మండలం కమ్మదనం గ్రామంలో పోలింగ్ బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో అమ్మకు వందనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ, జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ పాల్గొనడం జరిగింది. కమ్మధనం గ్రామం ముఖ్య కూడలిలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి అరుణమ్మ పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అమ్మకు వందనం కార్యక్రమంలో భాగంగా కమ్మదనం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఎంపీ అరుణమ్మ మొక్కలు నాటడం జరిగింది. అరుణమ్మ మాట్లాడుతూ.. అమ్మకు వందనం కార్యక్రమం లో భాగంగా కమ్మధనం గ్రామంలో 2 వేల మొక్కలు నాటడం చాలా అభినందించవలసిన విషయం ముఖ్యంగా సీనియర్ నాయకులు సనోముల శ్యామ్ సుందర్ రెడ్డి గ్రామ బిజెపి నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలపడం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పోలింగ్ బూత్ లో వంద మొక్కలు నాటడం జరుగుతుంది అని అన్నారు. గ్రామంలోని మహిళలు వారి సమస్యలు ఎంపీ గారితో వివరించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీ ని నెరవేర్చాలని అన్నారు. రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా లక్ష మొక్కలు నాటుతున్నామని నాటిన మొక్కలను విధిగా సంరక్షించాల్సిన బాధ్యత కూడా మనదే అని అన్నారుఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పర్యావరణ పరిరక్షణ ఇంచార్జి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, బిజెపి సీనియర్ నాయకులు చెంది మహేందర్ రెడ్డి, దేపల్లి అశోక్ గౌడ్,మోహన్ సింగ్, విజయ్ బాస్కర్, ఇస్నాతి శ్రీనివాస్, చేగు సుధాకర్ అప్ప,చెట్ల వెంకటేష్, వంశీకృష్ణ, ప్యాట అశోక్, రంగన్న గౌడ్, లష్కర్ నాయక్, అనిల్ గౌడ్, శ్రీరామ్ రెడ్డి,తదితరులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు

### బట్టా పూర్ లో నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి భూమి పూజ



తెలుగు వెలుగు ప్రతినిధి

తెలుగు వెలుగు(ఏర్గట్ల, మండలం ) నిజామాబాద్ జిల్లా ఎయిర్ గట్లమండలం లోని బట్టా పూర్ గ్రామం లో ఇరువై లక్షలతో నిర్మించ తలపెట్టిన నూతన గ్రామ పంచాయతీ భావన నిర్మాణానికి పంచాయతీ ఏఈ బట్టచార్య,స్థానిక గ్రామభివృద్ధి కమిటీ సభ్యులు భూమి నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విడిసి సభ్యులు నూకల గంగాధర్, పెద్ద సాగర్, రైతు రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలే శ్రీనివాస్, రఫీ, మాజీ సర్పంచ్ కట్కం సాగర్ రెడ్డి, గ్రామస్తులు దయానంద్, మాస్ గంగాధర్, పంచాయతీ కార్యదర్శి ఆకుల రవి, తదితరులు, పాల్గొన్నారు.

# ఫ్లాష్ ఫ్లాష్

**"మీసేవ" కేంద్రంగా గూడుపుఠాణి**

**షాద్ నగర్ లో దర్జాగా దొంగ రిజిస్ట్రేషన్లు**

**చిలకమర్రిలో రూ. 7 కోట్ల విలువైన భూమి కాజేసిన వైనం**

**ఓటిపిల సహాయంతో భారీ మోసం**

**షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫరూక్ నగర్ తహసిల్దార్ ఫిర్యాదు**

**జిల్లా కలెక్టర్, ఆర్ డి ఓ, ఏసీపీలకు ఫిర్యాదు**





తెలుగు వెలుగు ప్రతినిధి

తహసిల్దార్ ఫిర్యాదు పై కేసు నమోదు చేసిన షాద్ నగర్ పోలీసులు.. చిలకమర్రి గ్రామానికి చెందిన కొత్తపల్లి సుభాన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నవనీత, మీసేవ సెంటర్ యజమాని, ఆపరేటర్ తదితరులపై కేసు బాగా తెలివి ఉంటె పర్వాలేదు కానీ మితిమీరిన తెలివితో ఏదైనా చేయవచ్చని అనుకున్నారో ఏమో గానీ కుట్రపూరితంగా వ్యవహరించిన కొందరు ప్రబుద్ధులు రైతులకు సంబంధించిన భూమిని అప్పనంగా కాజేశారు. రూ. ఏడు కోట్లకు పైగా విలువైన సుమారు నాలుగు ఎకరాల పైచిలుకు భూమిని రైతులకు తెలియకుండానే మోసపూరితంగా ఇతరులకు దారాదత్తం చేశారు. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గంలో చోటుచేసుకుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుల పుణ్యమా అని ఈతతంగం వెలుగు చూడడం గమనర్హం. ఈతతంగంలో రెవెన్యూ అధికారులకు కూడా అర్థం కాని రీతిలో మీసేవ సెంటర్ నిర్వాహకుడు సదరు అక్రమార్కులతో కుమ్మక్కై ఈ మొత్తం స్టోరీలో కీలక పాత్ర వహించాడు. లేని ఏజీపీలను సృష్టించి దొంగ డాక్యుమెంట్లను తయారుచేసి రిజిస్ట్రేషన్ కోసం అన్ని పద్ధతులు అవలంబించాడు. తీగ లాగితే డొంక కదిలినట్లు ఇద్దరు రైతులకు సంబంధించిన భూముల కాజేసిన విషయంలో బాధితులు లబోదిబోమంటూ ఫరూక్ నగర్ రెవిన్యూ కార్యాలయానికి వెళ్లి వాస్తవాలు అధికారికి వివరించడంతో ఈ కుట్ర బయటపడింది. తహసిల్దార్ ఫిర్యాదు మేరకు షాద్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసిన ఈ సంచలన సంఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

**అసలేం జరిగిందంటే..?**

ఫరూక్ నగర్ మండలం చిలకమర్రి గ్రామానికి చెందిన మహిళ రైతు కొత్తపల్లి వినోద భర్త శ్రీనివాస్ రెడ్డి చనిపోయాడు. అయితే విరాసత్ ప్రకారం ఆమెకు చిలకమర్రి గ్రామ శివారులో చెల్క భూమి సర్వేనెంబర్ 74/ఆ1/2//1లో ఇరవై ఒకటిన్నర గుంటల భూమి, అదేవిధంగా సర్వే నెంబర్ 68/ఆ/1/2/1 లో 1ఎకరా 32 గుంటలు, 59/ఇ/2/1 లో 15 గుంటలు, ఇలా మొత్తం రెండు ఎకరాల 28.5 గుంటల భూమి కొత్తపల్లి వినోద పేరిట 2022లో విరాసద్ జరిగింది. ఇదే భూమికి సంబంధించి కొత్తపల్లి వినోద మామ అయిన సుభాన్ రెడ్డి, అతని మరో కుమారుడు మధుసూదన్ రెడ్డిలు కలిసి ధరణిలోని లొసుగులను ఆసరాగా చేసుకుని పట్టణంలోని ఒక మీసేవ సెంటర్ యజమాని ఆపరేటర్ తో కుమ్మక్కై జిపిఏ డాక్యుమెంట్ ను సృష్టించారు. కొత్తపల్లి వినోద ఫోన్ ద్వారా ఓటిపిని సంపాదించి ఈ అక్రమాలకు పాల్పడ్డారు. అయితే ఇటీవల ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడంతో చిలకమర్రి గ్రామంలో డిప్యూటీ తహసిల్దార్ ఆనంద్ సింగ్ కు కొత్తపల్లి వినోద కలిసి తన భూమికి సంబంధించిన విషయంలో వినతి పత్రం ఇవ్వడానికి వచ్చారు. అయితే ఈ భూమి జిపిఏ ద్వారా ఇతరులకు వెళ్లిందని చెప్పడంతో ఆమె తనకేమీ తెలియదని చెప్పడంతో ఈ బండారం బయటపడింది. ఆ తర్వాత వినోద రెవెన్యూ సదస్సులు ముగిసిన అనంతరం అధికారిని కలిసి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. దీంతో ఈ ఓటిపిత తంగంతో జరిగిన డ్రామా వెలుగు చూసింది.

**మరో మరో సంఘటన .. చేసింది కూడా వాళ్లే..**

ధరణి లొసుగుతో ఆరితేరిన కొత్తపల్లి సుభాన్ రెడ్డి అతని కుమారుడు కొత్తపల్లి మధుసూదన్ రెడ్డి కలిసి చిలకమర్రి గ్రామానికి చెందిన మరో అమాయక రైతు కొత్తపల్లి నరసింహారెడ్డిని వారి కుట్రలో భాగంగా మరోసారి టార్గెట్ చేశారు. చిలకమర్రి గ్రామానికి చెందిన కొత్తపల్లి నరసింహారెడ్డి కి చెందిన సర్వే నెంబర్ 56/ఇ/1, అదేవిధంగా 59/ఆ/అ/2, అలాగే 59 సర్వే నెంబర్లలో గల ఒక ఎకరా 29 గుంటల భూమికి సంబంధించి కొత్తపల్లి మధుసూదన్ రెడ్డి అనే వ్యక్తి నరసింహారెడ్డి కి సంబంధించిన సతీమణి నవనీతను రంగంలోకి దించి మరో ఏజిపి డ్రామా మొదలుపెట్టారు. మీసేవ సెంటర్ లో మళ్లీ జీపీఏ డాక్యుమెంట్లు సృష్టించారు. ఎలాగంటే నరసింహారెడ్డి సతీమణి నవనీత కొంతకాలంగా సంసారంలో మనస్పర్థలు రావడంతో వేరేగా ఉంటున్నారు. దీనిని అదునుగా చేసుకొని మధుసూదన్ రెడ్డి అనే వ్యక్తి నరసింహారెడ్డికి సంబంధించిన సిమ్ నెంబర్ ఆయన సతీమణి నవనీత వద్ద ఉండడంతో దాని ద్వారా ఓటీపీ పొంది మరో జిపిఏ డాక్యుమెంట్ ను సృష్టించారు. అక్కడితో ఆగకుండా సదరు భూమిని దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి పేరిట డాక్యుమెంట్ నెంబర్ 508/2025 ప్రకారం సేల్ డీడ్ చేశారు. ఇలా భూములు పట్టేదారులకు తెలవకుండానే కొత్తపల్లి సుభాన్ రెడ్డి, కొత్తపల్లి మధుసూదన్ రెడ్డి, నవనీత, మీసేవ సెంటర్ యజమాని, అదేవిధంగా ఆపరేటర్ ఈ అక్రమాలకు పాల్పడినట్లు తేలింది.

**సార్ ఇదెక్కడి న్యాయం..**

సార్ మాకు తెలియకుండానే మా భూములు ఎక్కడికి పోయాయి. దయచేసి న్యాయం చేయండి అంటూ రైతులు వారి బంధువులు సోమవారం ఫరూక్ నగర్ తహసిల్దార్ వద్దకు లబోదిబోమంటూ పరుగులు తీశారు. తమ ప్రమేయం లేకుండా తమ భూములు ఎలా రిజిస్ట్రేషన్ జరిగాయి అని అధికారి పార్థసారథినీ అడిగారు. ఈ దెబ్బతో కంగుతిన్న అధికారులు సైతం ఎక్కడ పొరపాటు జరిగిందని దీనిపై తర్జనభజనలు చేశారు. వచ్చిన డాక్యుమెంట్లు, స్లాట్ బుకింగ్, అవన్నీ పరిశీలించి చివరకు మీసేవ సెంటర్ ద్వారా ఓటీపీలతో కొత్త డాక్యుమెంట్లు సృష్టించి స్లాట్ బుక్ చేశారని అర్థమైంది. వెంటనే ఆలస్యం చేయకుండా తహసిల్దార్ పార్థసారథి షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో ఈ వ్యవహారంపై ఫిర్యాదు అందుకున్న పట్టణ సిఐ విజయ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని వెల్లడించారు. దీనికి సంబంధించి ధరణి లసుగు ద్వారా ఎలా డాక్యుమెంట్ సృష్టించబడ్డాయో వాటిపై జిల్లా కలెక్టర్ ఆర్డిఓ అదే విధంగా ఏసిపి అధికారికి దీని ప్రతులను పంపించినట్లు రెవెన్యూ కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఇలాంటి ఘటనల ద్వారా అధికారులు మాత్రం తమ ఫోన్లకు ఓటీపీలు వస్తే దయచేసి ఎవరికీ చెప్పవద్దని కోరుతున్నారు. ఓటీపీలు చెబితే తీవ్ర అన్యాయం జరుగుతుందని ఎవరికి ఓటీపీలు కానీ ఫోన్లు కానీ ఇవ్వకూడదని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. మొత్తం ఈ వ్యవహారంలో డాక్యుమెంట్లు సృష్టించిన వారు ఇందులో ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొన్న వారు అదే విధంగా సాక్ష్యం సంతకాలు పెట్టినవారు కూడా ఇందులో నిందితులుగా చేరే అవకాశం ఉంది. ఇంకా ఇలాంటి ఘటనలు ఎన్ని జరిగాయి అన్న కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు

# విద్య ప్రతి ఒక్కరి హక్కు..

**ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్**




తెలుగు వెలుగు ప్రతినిధి

కేరళలో జరిగే ఎస్ఎఫ్ఐ 18వ జాతీయ మహాసభలను విజయవంతం చేయండివిద్య ప్రతి ఒక్కరి హక్కు అని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్ అన్నారు. ఈనెల 27, 28, 29 ,30 తేదీలలో కేరళ రాష్ట్రంలో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 18వ జాతీయ మాహ సభలను విజయవంతం చేయాలి అని ఈరోజు ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో షాద్ నగర్ లోని ప్రజా సంఘాల ఆఫీస్ దగ్గర జాతీయ మహాసభల వాల్ పోస్టర్స్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా హాజరై పోస్టర్ ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ.. 1970 డిసెంబర్ 30న ఏర్పాటైన ఈ ఎస్ఎఫ్ఐ సంస్థ, విద్యార్థుల హక్కులు, సామాజిక న్యాయం, మరియు ప్రగతిశీల విద్యా విధానాల కోసం పోరాడుతోంది. ఎస్ఎఫ్ఐ ఏర్పాటు సిద్ధాంతం విద్యార్థి సమాజాన్ని సామాజిక మార్పు కోసం ఒక శక్తివంతమైన ఉత్ప్రేరకంగా ఉపయోగించడం మీద ఆధారపడి ఉంది...అని ఎస్ఎఫ్ఐ యొక్క సింద్ధాంతాలు మొదటిది విద్యా అనేది ప్రతి ఒక్కరి హక్కు.. అన్ని వర్గాల విద్యార్థులకు, ముఖ్యంగా వెనుకబడిన మరియు అణగారిన వర్గాలకు, నాణ్యమైన మరియు సరసమైన విద్య అందుబాటులో ఉండాలని నమ్ముతుందన్నారు

సామజిక న్యాయం కోసం పోరాటం

కుల మత,లింగ మరియు ఆర్థిక వివక్షలను రూపుమాపడానికి విద్యార్థి ఉద్యమాలను ఒక వేదికగా ఉపయోగిస్తుంది. దళిత, ఆదివాసీ, మైనారిటీ, మరియు మహిళా విద్యార్థుల హక్కుల కోసం పోరాడటం దీని ప్రధాన లక్ష్యం...

ప్రగతిశీల మరియు శాస్త్రీయ దృక్పథం

ఎస్ఎఫ్ఐ విద్యా విధానం శాస్త్రీయ, లౌకిక, మరియు ప్రజాస్వామ్య ఆలోచనలపై ఆధారపడి ఉండాలని వాదిస్తుంది. మతోన్మాదం, మూఢనమ్మకాలు, మరియు రాజకీయ హస్తక్షేపం నుండి విద్యను కాపాడటం దీని సిద్ధాంతంలో కీలక భాగం.

సామ్రాజ్యవాద వ్యతిరేకత

ఎస్ఎఫ్ఐ ఏర్పాటు సమయంలో సామ్రాజ్యవాదం మరియు దోపిడీ వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడే ఒక అంతర్జాతీయ విద్యార్థి ఉద్యమంగా ఆవిర్భవించింది. ఇది సోషలిస్ట్ ఆలోచనల నుండి ప్రేరణ పొంది, దోపిడీ రహిత సమాజ నిర్మాణాన్ని లక్ష్యంగా చేసుకొని పని చేస్తుంది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ అధ్యక్షకార్యదర్శులు సుమయిర్, జి. శివ శంకర్ మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు అదిల్,మొహమ్మద్ హాజీ, నితిన్ కుమార్, రాకేష్, సిద్దు, జాఫర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు విడుదల పట్ల


**ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే జారె**



తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట

రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ కావడం పట్ల ప్రభుత్వానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు దమ్మపేట సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద వేలాది మంది రైతుల ఖాతాల్లో పెట్టుబడి సహాయం నేరుగా జమ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులకు అశ్వారావుపేట నియోజకవర్గ రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి వారి చిత్రపటాలతో పాటుగా కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్, ఆలపాటి రామచంద్ర ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతు సంఘాల నాయకులు, సొసైటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

**కావిడగుండ్లకు బస్ సర్వీస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె**



తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట

మండల కేంద్రం అశ్వారావుపేట నుండి కావిడగుండ్ల గ్రామానికి నూతనంగా ఏర్పాటు చేసిన బస్ సర్వీస్‌ను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. కావిడగుండ్ల గ్రామానికి బస్ సౌకర్యం లేక మండల కేంద్రం అశ్వారావుపేట రావడానికి ఆ ప్రాంత వాసులు అనేక ఇబ్బందులు పడేవారు. ఈ క్రమంలో గ్రామస్థులు బస్ సౌకర్యం కోసం ఎమ్మెల్యేకు వినతిచేసుకోగా సత్తుపల్లి డిపో ద్వారా కావిడగుండ్ల గ్రామానికి వెళ్ళేందుకు బస్ సర్వీస్‌ను ఏర్పాటు చేయించారు. బస్‌ను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తుందని అన్నారు. మా ఊరికి బస్ సర్వీస్ ఏర్పాటు చేసి ప్రారంభించడం పట్ల కావిడగుండ్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, తుమ్మ రాంబాబు, మొగళ్ళపు చెన్నకేశవరావు, ప్రమోద్, జేష్ట సత్యనారాయణ చౌదరి, చిన్నంశెట్టి సత్యనారాయణ, వేముల భారతి, మిండ హరి, మణికంఠ, రామారావు, కార్యకర్తలు, ఆర్టిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పేద ప్రజలకు మెరుగైన**

## వైద్యం సేవలు: ఎమ్మెల్యే "నల్లమిల్లి"

**"టీబీ ముక్త్ భారత్"పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే**



తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):

పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మెరుగైన వైద్య సదుపాయం కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే, అనపర్తి ఏరియా ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ చైర్మన్ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం అనపర్తి ఏరియా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న సివిల్ సర్జన్-జనరల్ మెడిసిన్, చర్మ వ్యాధుల వైద్య నిపుణులు, ఎముకల వైద్యనిపుణులు,నర్సింగ్ సూపరింటెండెంట్, హెడ్ నర్సు, పదకొండు అంది స్టాఫ్ నర్సుల పోస్టులు భర్తీ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.జిల్లాలో మొట్టమొదటి సారిగా ఐపిహెచ్ఎల్ ల్యాబ్ ను అనపర్తి ఏరియా ఆసుపత్రి కి మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.దీని ద్వారా అనేక రకాల పరీక్షలు నిర్వహించవచ్చని ఎమ్మెల్యే తెలిపారు.ఆసుపత్రి నూతన భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అనపర్తి ఏరియా ఆసుపత్రిలో తగినంత వైద్యులను, సిబ్బందిని నియమించి ప్రజలకు సంతృప్తికరమైన వైద్య సేవలు అందించడమే శాసనసభ్యునిగా నా ధ్యేయమని పూర్తిస్థాయిలో నా పాత్ర నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి అన్నారు.అదే విధంగా ఏరియా ఆసుపత్రిలో "టీబి ముక్త్ భారత్" పోస్టర్ ఎమ్మెల్యే నల్లమిల్లి ఆవిష్కరించారు. వైద్యులు రోగులకు క్షయ వ్యాధిపై అవగాహన, వైద్య సదుపాయాలు కల్పించి టీబీని నివారించాలని ఎమ్మెల్యే నల్లమిల్లి కోరారు.

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సిబిఐ విచారణ జరగాలి

**మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ డిమాండ్**

**షాద్ నగర్ పర్యటనలో ఎంపీడీకే అరుణ సంచలన వ్యాఖ్యలు**



మహబూబ్ నగర్ తెలుగు వెలుగు ప్రతినిధి

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సంబంధం ఉన్నవారిని గుర్తించాలి భార్య భర్తల మధ్య కూడా సంభాషణలు వింటారా..? స్వేచ్ఛను పూర్తిగా హరించారు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం చాలా దారుణమని దీనిపై సీబీఐ విచారణ చేపట్టాలని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ డిమాండ్ చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని కమ్మదనం గ్రామంలో బిజెపి బూత్ కార్యకర్తల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంపీ డీకే అరుణ ప్రారంభించారు. ఎంపీ డీకే అరుణ వెంట రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పతంగి రాజగోపాల్ గౌడ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, అందే బాబయ్య తదితర నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీకే అరుణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫోన్ టాపింగ్ వ్యవహారం చాలా అసమంజసనీయమని ఆమె అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై గతం నుండి ఫిర్యాదులు చేస్తూనే వచ్చామని గుర్తు చేశారు. భార్యాభర్తల మధ్య జరిగిన సంభాషణలు కూడా రికార్డు చేశారని ఇది కూడా చాలా దుర్మార్గమని డీకే అరుణ వ్యాఖ్యానించారు. ఒకరి పూర్తి స్వేచ్ఛను హరించడమే ఈ ట్యాపింగ్ వ్యవహారం అని ఆమె స్పష్టం చేశారు. రాజకీయ కారణాలు చెప్పి మామూలు కార్యకర్త ఫోన్ నంబర్లను కూడా ట్యాపింగ్ చేయడం దారుణమని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఏ ప్రాంతాల్లో ట్యాపింగ్ జరిగాయో దీని వెనుక ఎవరున్నారు వారు బయటకు రావాలంటే దీనిపై సిబిఐ విచారణ జరగాలని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ వ్యవహారంపై తాడోపేడో తేల్చాలని ఆమె డిమాండ్ చేశారు. లేకపోతే కేసును సిబిఐకి అప్పజెప్పాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, చెంది మహేందర్ రెడ్డి దేపల్లి అశోక్ గౌడ్ మోహన్సింగ్, విజయభాస్కర్ ఇస్నాతి శ్రీనివాస్ చేగు సుధాకర్ చెట్ల వెంకటేష్ వంశీకృష్ణ పేట అశోక్ రంగన్న గౌడ్ లష్కర్ నాయక్ అనిల్ గౌడ్ శ్రీరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మా స్కీంలో చేరితే కారు గెలుస్తారు

**లక్కీడ్రా స్కీం పేరిట రూ.4కోట్లకు శఠగోపం**
**ఆరు నెలలుగా నిలిచిన చెల్లింపులు**
**బోర్డు తిప్పేసిన ఆర్‌కే ఎంటర్ ప్రైజెస్ నిర్వాహకులు**
**పోలీసులను ఆశ్రయించిన బాధితులు**
**మిర్యాలగూడలో ఆలస్యంగా వెలుగులోకి ఘటన**

మిర్యాలగూడ అర్బన్,

: 'మా లక్కీ డ్రా స్కీంలో చేరితే ఆకర్షణీయమైన బహుమతులు వస్తాయి.. అదృష్టం వరిస్తే కారు కూడా గెలుస్తారు' అని అమాయకులను నమ్మించిన నిర్వాహకులు వారిని నట్టేట ముంచారు. రోజుకుకొంత పోగేసిన కూలీలు, సామాన్యులు సభ్యులుగా చేరారు. మోసపోయామని తెలిసి లబోదిబోమన్నారు. సోమవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితులు, వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్‌కే ఎంటర్ ప్రైజెస్ పేరిట మిర్యాలగూడ నియోజకవర్గానికి చెందిన కె. రమేష్, బచ్చలకూరి శ్రీనివాస్, కె. కోటేశ్వరరావు లక్కీడ్రా స్కీం ప్రారంభించారు. తమ వ్యాపారాన్ని విస్తృతం చేసుకునేందుకు మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో




ఏజెంట్లను ఏర్పాటు చేసుకున్నారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి, నేరేడుచర్ల మండలాలతోపాటు ఏపీ సరిహద్దు గ్రామాల్లోనూ ఏజెంట్లను నియమించుకుని ఒక్కో సభ్యుడి నుంచి నెలకు రూ.1000 చొప్పున వసూలు చేశారు. స్కీంలో చేరిన సభ్యులు 15 నెలలపాటు వెయ్యి రూపాయల చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. స్కీంలో మొత్తం 2600 మంది సభ్యులను చేర్చుకుని ప్రతినెలా డ్రా తీసి 10మందికి రూ.15వేల విలువైన వస్తువులు ఇచ్చారు. గతేడాది అక్టోబరు నెలలో ప్రారంభమైన లక్కీడ్రా స్కీం ఈ ఏడాది జనవరిలో ముగిసింది. ఇప్పటివరకు 150మందికి డ్రా పద్ధతిలో చెల్లించిన నిర్వాహకులు తర్వాత చేతులెత్తేశారు. ఆరు నెలలుగా నిర్వాహకులు పత్తాలేకుండా పోవడంతో వారి ఆచూకీ కోసం సభ్యులు ఆరాతీశారు. తమను సభ్యులుగా చేర్పించిన ఏజెంట్లను నిలదీయడంతో అసలు విషయం వెలుగుచూసింది. దీంతో తాము మోసపోయామని పోలీసులను ఆశ్రయించారు.

చైన్ పద్ధతిలో వసూలు

చైన్ పద్ధతిలో నడిచే ఈ స్కీంలో 2,600మంది సభ్యులు చేరారు. వారి నుంచి ప్రతినెలా వెయ్యి రూపాయల చొప్పున 15నెలల పాటు స్కీంను నడిపించి సుమారు రూ. 4 కోట్ల వరకు వసూలు చేశారు. చివరి నెలలో బంపర్‌డ్రాలో కారు ఇస్తామని నమ్మించారని బాధితులు వాపోయారు. స్కీంలో పేర్కొన్న నిబంధనల మేరకు చెల్లింపులు జరపకపోవడం, బంపర్ డ్రా తీయకపోవడంతో అనుమానించి మిర్యాలగూడ పట్టణంలోని కలాల్‌వాడకు చెందిన మెరుగు వెంకటమ్మ అనే బాధితురాలు తనను సభ్యురాలుగా చేర్పించిన ఏజెంట్లు మందారి మల్లేశ్వరి, నిర్వాహకుడు రమేష్‌పై వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. విషయం తెలుసుకున్న మిగతా బాధితులు కూడా పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేశారు. మిర్యాలగూడ పట్టణంలోనే సుమారు 900మంది బాధితులు ఉన్నట్లు సమాచారం. మిగతా బాధితులు సూర్యాపేట, ఏపీ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా సరిహద్దు గ్రామాల్లోనూ ఉన్నట్లు సమాచారం. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి స్కీం నిర్వాహకుల ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు వన్‌టౌన్ సీఐ మోతీరాం తెలిపారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు



పెద్దపల్లి రూరల్, తెలుగు వెలుగు ప్రతినిధి

అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. సోమవారం పెద్దకల్వల, పెద్దబొంకూరు, దస్తగిరిపల్లి గ్రామాల్లో రూ.69 లక్షలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసిడిం గ్‌లను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమ లు చేసిన ప్రతీ సంక్షేమ పథకంలో పైరవీలతోపాటు కమీషన్‌లు తీసు కొనేవారని, కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల ప్రభుత్వం కాదని ప్రజా ప్రభు త్వమన్నారు. అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని, పార్టీలు, రాజకీయాలకు అతీతంగా పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నాన న్నారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశా మని, రాబోయే 3 ఏళ్లలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామ న్నారు. గతంలో రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో మాఫీ చేశామన్నారు. పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ.500 బోనస్ అందిస్తుందని, రైతుభరోసా కింద ఎకరానికి రూ.12 వేలు అందిస్తున్నామని, మహిళలకు బస్‌లలో ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500 లకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అమలు చేస్తున్నామన్నారు. సంక్షేమం, అభివృద్ధికికి పెద్దపీట వేస్తూ ఇచ్చిన హామీ లను దశల వారీగా అమలు చేస్తామన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైం ్పర్సన్ ల ఎంపీవో శరత్‌బాబు, కార్యదర్శి నిషాం త్‌రావు, మాజీ జడ్పీటీసీ బండారి రాంమ్మూర్తి, నూగిళ్ల మల్లయ్య, రాజేందర్, మహేందర్, కారెంగల రమేష్, పెగడ రమేష్, సరోత్తం రెడ్డి, మిట్టపల్లి శ్రీకాంత్, కనుకయ్య, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి



కోల్‌సిటీటౌన్, తెలుగు వెలుగు ప్రతినిధి

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి లాంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఏసీపీ ఉపేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నార్కోటిక్ బ్యూరో, ఆర్ ఎన్‌సీసీ కరీంనగర్ ఆధ్వర్యంలో గంజాయి, మత్తుపదార్థాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏసీపీ మాట్లాడుతూ డ్రగ్స్ వంటి వాటి పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, అలాంటి విక్రయాలు, సేవించే వారికి దూరంగా ఉండాలన్నారు. క్రమశిక్షణతో విద్యలో రాణిస్తూ విజ్ఞానాన్ని సంపాదించేం దుకు కృషి చేయాలని అదే ఉన్నతమైన స్థానంలో నిల బెడుతుందన్నారు. డ్రగ్స్ అలవాట్లకు పాల్పడిన వారిని 1908 నంబర్‌కు తెలియజేయాలన్నారు. సీఐ కృష్ణమూర్తి, ఎస్ఐ భూమేష్, సిబ్బంది శ్రీనివాస్, మ??ధుసూధన్, సం పత్, వినోద్, పాఠశాల హెచ్‌ఎం భూమయ్య, ఉపాధ్యా యులు భాగ్యలక్ష్మి, సుభద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.%కోల్‌సిటీటౌన్, విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనవ కుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఏసీపీ మడత రమేష్ అన్నారు. మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారో త్సవాల్లో భాగంగా సెక్రెడ్ హార్ట్ హైస్కూల్ ఆవరణలో వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో మత్తుప దార్థాల నియంత్రణపై అవగాహన, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఏసీపీ రమేష్ మాట్లాడుతూ కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకొని తల్లిదం డ్రులకు గురువులకు మంచిపేరు తేవాలని సూచిం చారు. చుట్టు పక్కల ప్రాంతాలలో ఎక్కడైన గంజాయి, ఇతర మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్లయితే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు.సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐ రమేష్, భూమేష్‌లు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.

# శివకేశవులకు విశేష పూజలు

యాదగిరిగుట్ట, తెలుగు వెలుగు ప్రతినిధి

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి కొండపై సోమవారం శివకేశవులకు విశేష పూజలు కొనసాగాయి. స్వయంభువు స్వామి, అమ్మవారికి వైష్ణవ పాంచ రాత్రాగమరీతిలో, పర్వతవర్ధిని రామలి ంగేశ్వరస్వామి శివాలయంలో స్ఫటికమూ ర్తులకు శైవాగమశాస్త్ర రీతిలో నిత్య కైంక ర్యాలు నిర్వహించారు. ప్రధానాలయంలో సుప్రభాతసేవతో స్వామి, అమ్మవారిని మేల్కొలిపిన అర్చకులు, మూల మూ ర్తులను వేదమంత్ర పఠనాలు, పంచామృ తాలతో అభిషేకించి, తులసీ దళాలతో అర్చించారు. పూజలు చేపట్టి సుదర్శన హోమం, నిత్య కల్యాణోత్సవం నిర్వహిం చారు. సాయంత్రం అలంకార వెండి జోడు సేవలు, సహస్రనామార్చనలు కొనసా గాయి. శివాలయ ముఖ మండ పంలో స్ఫటికమూర్తులను అర్చకులు వేద మంత్ర పఠనాలు, మంగళవాయిద్యాల మధ్య పంచామృతాలతో అభిషేకించి ఉత్సవ మూర్తులకు పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరించి తిరువీధుల్లో ఊరేగించారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.28,14,234ల ఆదాయం సమకూరినట్లు ఈవో ఎస్. వెంకట్రావు తెలిపారు. సమాచార హక్కు కమిషనర్ బోరెడ్డి అయోధ్యరెడ్డి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. గర్భాలయంలోని స్వయంభులకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి అంతరాలయంలోనికి స్వయంభులను దర్శించుకోవాలని సైన్ బోర్డులు ఏర్పాటు చేశారు.వైభవంగా మట్టపల్లి లక్ష్మీనరసింహుడి కల్యాణంమఠంపల్లి: మట్టపల్లి



లక్ష్మీనృసింహుడి క్షేత్రంలో నరసింహుడి నిత్యకల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామి, అమ్మవారు రాజలక్ష్మీ, చెంచులక్ష్మీ సమేత భక్తవత్సలునికి నిజాభిషేకం, నిత్యార్చనలు చేశారు. ఆలయ ంప్రదాయ ప్రకారం ఆర్జిత కైంకర్యాలు నిర్వహి ంచారు. కల్యాణమూర్తులను పరిణయోత్సవ వేదికపైకి వేంచేయించి పుణ్యాహవాచనం గావించారు. మాంగళ్యధారణ, యజ్ఞోపవీత ధారణలు అనంతరందివ్యమూర్తులకు గరుడోత్సవం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు తూమాటిరా మాచార్యులు, కుమ్మరికుంట్ల బదరీనారాయణచార్యులు, లక్ష్మీనరసింహామూర్తి కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి



మంచిర్యాల తెలుగు వెలుగు ప్రతినిధి

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను సూచించారు. నస్పూర్‌లోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయ భవన సమావేశ మందిరంలో అర్జీదారుల నుంచి సోమవారం దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి, లక్షెట్టిపేట, మందమర్రి, జైపూర్, హాజీపూర్, నస్పూర్, మంచిర్యాల, టేకుమట్ల ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు దరఖాస్తులు అందజే శారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 49 దరఖాస్తులు అందాయన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవోలు శ్రీనివాసరావు, హరికృష్ణ, అధికారులు పాల్గొన్నారుమంచిర్యాలక్రైం, జూన్ 23 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఒలింపిక్ సంఘం అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కుమార్ దీపక్ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా డీవైఎస్‌వో హన్మం తురెడ్డి ఆద్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అసోసియేషన్ నిర్వహించిన 39వ ఎడిషన్ ఒలింపిక్ రన్ స్థానిక ఐబీ నుంచి ప్రారంభించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కలెక్టర్ పాల్గొ న్నారు. ఐబీలో ప్రారంభమై మంచిర్యాల పట్టణంలో పురవీధుల గుండా క్రీడా పతాకాలతో క్రీడాకారులు హైస్కూల్ గ్రౌండ్‌కు చేరుకున్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి కనకర్తి రమేశ్‌జైన్, సెక్రెటరీ రాంచందర్, జిల్లా బ్యాడ్మింటన్ అధ్యక్షుడు ముకేశ్‌గౌడ్, ఏసీపీ ప్రకాశ్, డీటీడీవో జనార్ధన్, ఆర్డీవో కిషన్, డీఈవో అంజయ్య, రాజేశ్వరి, క్రీడాకారులు పాల్గొన్నారు.

# గంజాయి రహిత సమాజం కోసం కృషిచేయాలి

మందమర్రిరూరల్,తెలుగు వెలుగు ప్రతినిది

గంజాయి, మత్తుపదార్థాల రహిత సమాజంకోసం ప్రతీఒక్కరు కృషి చేయాలని మంచిర్యాల డీసీపీభాస్కర్ సూచించారు. సోమవారం యాంటీడ్రగ్ అవేర్‌నెస్ వారోత్సవాల్లో భాగంగా మందమర్రిలోని కేజీబీవీ పాఠశాల, మోడల్ స్కూల్‌లో మత్తు పదార్థాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. చదువుతోపాటు క్రీడల్లోరాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుంద న్నారు. మత్తు పదార్థాల నివారణకు పోలీసులు ఎంతో కృషి చేస్తున్నారని, ప్రజలందరు పోలీసులకు సహకరించాల న్నారు. అనంతరం పాఠశాలల్లో మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి, తహసీల్దార్ సతీష్‌కుమార్, ఎంపీడీవో రాజేశ్వర్, కేజీబీవీ ప్రిన్సిపల్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సారా తస్లీమ్, ఎస్ఐ రాజశేఖర్, అదనపు ఎస్ఐ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, పోలీసులు పాల్గొన్నారు.వేమనపల్లి :




విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జైపూర్ఏసీపీ వెంకటేశ్వర్లు సూచిం చారు. సోమవారం నీల్వాయిలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశా లలో మత్తు పదార్థాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం పాఠశాలఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో నీల్వాయిఎస్ఐ శ్యామ్‌పటేల్, ప్రధా నోపాధ్యాయుడు గిరిధర్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు మల్లేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం



దండేపల్లి తెలుగు వెలుగు ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేకదృష్టి సారి స్తోందని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్‌రావు అన్నారు. దండేపల్లి మండల కేం ద్రం సమీపంలోగల కర్ణపేటలో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని డీఈవో యాదయ్యతో కలిసి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థుల సమస్యలను నేరుగా అడి గి తెలుసుకున్నారు. విద్యాలయ సిబ్బంది పని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినులను ఇబ్బంది పెడితే ఎంతటివారైన సహించేది లేదన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించి, వారికి మంచి విద్యాభోధన అందించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థినులు క్రమశిక్షణతోపాటు పోటీతత్వంతో చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. సర్కార్ బడిలో నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభు త్వం కూడా కార్పోరేట్ స్థాయి తరహాలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ పేద విద్యార్థులకోసం కోట్లాది రూపాయాలు వెచ్చించి పాఠశాలల అభి వృద్ధికి పాటుపడుతోందని వివరించారు. వెనుకబడిన విద్యార్థినులపై ఉపాధ్యాయులు ప్రత్యే శ్రద్ధ వహించాలన్నారు.భోజనంలో మెనూ పాటించకుండా విద్యార్థు లను అర్ధాకలితో ఉంచుతూ వారిపట్ల దురు సుగా ప్రవర్తిస్తున్న విద్యాలయ ప్రత్యేకాధికారి, ముగురు సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాలయంలో ఎస్‌వోతో పాటు టీ చింగ్, నాన్‌టీచింగ్ సిబ్బందిని విచారించి వివ రాలు సేకరించారు. ఉదయం వేళలో తమతో దురుసుగా ప్రవర్తిస్తూ నానాబూతులు తిడుతూ మెనుప్రకారం భోజనం పెట్టడం లేదని ఎమ్మెల్యే ఎదుట విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. తమతోనే టాయిలెట్స్ గ్రౌండ్‌వాటర్ ట్యాంక్ లను తదితర పనులు చేయిస్తున్నారని వివరించారు. దీంతో ఎమ్మెల్యే, డీడిఈవో ఎస్‌వో, సిబ్బం దిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణ అనం తరం ఎస్‌వో, బాధ్యులైన ముగ్గురు సిబ్బందిని వెంటనే సర్వీస్ నుంచి తొలగించాలని ఎమ్మెల్యే డిఈవోకు సిఫారసు చేయడంతో నివేదికను జిల్లాకలెక్టర్‌కు పంపించారు. బాధ్యులైన సిబ్బం దిని స్కూల్‌నుంచి వెళ్లిపోవాలని ఆగ్రహం వ్యక్తం చేస్తూ జిల్లా సెక్టోరియల్ అధికారి సత్య నారాయణమర్తి, ఎంఈవో చిన్నయ్యను స్కూల్ ను పర్యవేక్షించమని డీఈవో ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీడీవో ప్రసాద్, ఎంపీవో విజయప్రసాద్, ఎంఈవోదుర్గం చిన్నయ్య, ఏఎం సీ చైర్మన్ దాసరిప్రేమ్‌చందు, ఆర్‌జీపీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, మాజీ ఎంపీ పీ గడ్డం శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అక్కల వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగు లక్ష్యాలను పూర్తి చేయాలి



పెద్దపల్లి టౌన్, తెలుగు వెలుగు ప్రతినిధి

ఆయిల్‌పామ్ సాగు లక్ష్యాలను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికా రులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం, ఎరువుల లభ్యతపై అధి కారులతో సోమవారం సమీక్షించారు. ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చిన రైతులకు సబ్సిడీ, డ్రిప్ ఏర్పాటు, మొక్కలు నాటడం త్వరి తగతిన జరగాలన్నారు. 25 వందల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యం చేరుకు నేందుకు కార్యాచరణ అమలు చేయాలని తెలి పారు. జిల్లాలో 880 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు వచ్చారని, వీరికి అవసరమైన మంజూరు ప్రక్రియ చేయాల న్నారు. జిల్లాలో పంట దిగుబడి వస్తుందని, రైతుల వద్ద నుంచి కంపెనీ ప్రతినిధులు కొనుగోలు చేస్తున్నారని, ప్రస్తుత సీజన్‌లో 100 ఎకరాల వరకు ఆయిల్ పామ్ పంట దిగుబడి వస్తుందని అంచనా వేశామని తెలిపారు. 10 ఎకరాల కంటే ఎక్కువ భూములు ఉన్న రైతు లను ఆయిల్ పామ్ సాగు విస్తరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ వర్షాకాలంలో రైతులకు అవసర మైన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉం డాలని, ఎరువుల స్టాక్ వివరాలను పర్యవేక్షిం చాలని తెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ అధి కారి ఆదిరెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.మొక్కలు నాటి సంరక్షించాలివనవ ంహోత్సవంలో మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. వన మహోత్స వం, ప్రోటోకాల్‌పై స్థానిక సంస్థల అదనపు కలె క్టర్ జే. అరుణశ్రీతో కలిసి సమీక్షించారు. వన మహోత్సవంలో 30 లక్షలకుపైగా మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించామన్నారు. ప్రతిశా ఖ తమకు కేటాయించిన లక్ష్యం మేరకు మొక్క లు నాటాలని సూచించారు. ఎక్కడ మొక్కలు నాటుతారో స్థలాల ఎంపిక సోమవారం నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. మొక్కల సంరక్ష ణకు అవసరమైన ట్రీ గార్డ్, కర్రపాదులు ఏర్పా ట్లు చేయాలన్నారు. ప్రతి శాఖ మొక్కలు నాటే స్థలం ట్యాగ్ చేసి పెట్టుకోవాలన్నారు. గుంతల తవ్వకం పనులు ఉపాధిహామీ పథకం కింద చేపట్టాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాల న్నారు. ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ నిబంధనలను పాటించాలన్నారు. ప్రోటోకాల్ కింద ప్రభుత్వ కార్యక్రమాలకు ఎవరిని ఆహ్వా నించారో నివేదికను అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి శాఖ పరిధిలో పెండింగ్ ఫైల్స్ వివరాలను అందించాలని తెలిపారు.

## చీపురుపల్లి ఆఫ్షోర్ రిజర్వాయర్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించండి



**మెలియాపుట** తెలుగు వెలుగు ప్రతినిధి

మెలియాపుట్టి మండలం చీపురుపల్లి గ్రామం ఆఫ్షోర్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని తాసిల్దార్ బడే పాపారావు కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలు ఏళ్లు గడుస్తున్నా ఏ ఒక్క సమస్య కూడా గత ప్రభుత్వం నెరవేర్చ లేదన్నారు. 2019కు ముందున్న తెలుగుదేశం ప్రభుత్వంలో చాలావరకు నిర్వాసితులకు మేలు జరిగిందని, 2019వ సం.తరువాత నేటికీ ఆ సమస్యలు పరిష్కారం కాలేదని, మళ్లీ ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వంలోనే నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కాగలవని ఆశాభావంతో ఉన్నామన్నారు. ఇళ్ల స్థలం పట్టాలు 2018లో ఇచ్చినప్పటికీ కొంతమందికి ఇప్పటివరకు ఇంటి స్థలం ఇవ్వలేదన్నారు. అలాగే ఆర్ ఆర్ యూత్ ప్యాకేజీ నుండి ఇంటి స్థలం కొరకు రూ.1,45,000లు తీసుకున్నప్పటికీ నేటికీ వారికి పట్టాలు గానీ, స్థలం గానీ ఇవ్వలేదని తెలిపారు. అర్హులైన వారికి కొంతమందికి యూత్ ప్యాకేజీలు అందలేదని, వ్యవసాయ బావుల పరిహారము ఇంతవరకు అందలేదని, స్థిరపడిన వారికి ఇల్లు స్థలాలు కేటాయింపులు జరగలేదని వీటిని తక్షణమే పరిష్కరించాలని కోరారు. గతంలో అధికారులు గ్రామంలో సమా వేశాలు ఏర్పాటు చేసి సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ నిర్వా సితులకు న్యాయం జరగలేదని నిర్వాసితులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కృష్ణారావు మాస్టారు, పానిల త్రినాథ్, గుమ్మడి జగన్, బద్రి వినోద్, దుర్యోధన మేస్త్రి, దక్కటి పాపయ్య, కనకరాజు, వెంకట్రావు లతో పాటు సుమారు 50 కుటుంబాల నిర్వాసితులు పాల్గొన్నారు.

### మనుషులు చనిపోతే జీవీఎంసీ లేదా
## ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా ?

తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్



**విశాఖపట్నం** తెలుగు వెలుగు ప్రతినిధి

బౌరాడా రోడ్‌లోని రామకృష్ణ పిక్చర్ ప్యాలెస్‌పై హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయడంలో జివిఎంసి నిర్లక్ష్యం పట్ల మేయర్ పీలా శ్రీనివాస్ ని కలిసి వినతిపత్రం సమర్పించినట్లు తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్, వేగి రాధాకృష్ణ తెలిపారు. రామకృష్ణ పిక్చర్ ప్యాలెస్ వారసుడు వేగి రాధాకృష్ణ తో కలిసి హైకోర్టు తీర్పును అమలు చేయాలని కోరారు. జి.వి.ఎం.సి మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ అందుబాటులో లేకపోవడం తో మేయర్ ను కలిసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా బి.వి.రామ్ మాట్లాడుతూ హైకోర్టుకి తీర్పు వచ్చి సంవత్సరంన్నర కాలం గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. శిధిలావస్థలో ఉన్న రామకృష్ణ థియేటర్ కూల్చివేసి న్యాయంగా వేగి రాధాకృష్ణ కి రావాల్సిన ప్రాపర్టీని అప్పు చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారుల పై కూడా చర్యలు తీసుకోవాలని హైకోర్టు తీర్పు చెప్పింది అన్నారు. ప్రస్తుతం అది ఆక్రమణ ఉందన్నారు. వేగి రాధాకృష్ణ మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ ఏసిపి దేవకుమార్, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ లంచాలు తీసుకుని అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి కూడా నోటీసులు పంపించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పి.గణపతి తదితరులు పాల్గొన్నారు

## జాతీయ సమ్మె ను విజయవంతం చేయండి

ఏ ఐ.ఎస్.డబ్ల్యూ ఎఫ్



**గాజువాక** తెలుగు వెలుగు ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జూలై 9న జరిగే జాతీయ సమ్మె లో కార్మిక వర్గం పాల్గొని విజయ వంతం చేయాలని ఆలిండియా స్టీల్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏ. ఐ.ఎస్ డబ్ల్యు ఎఫ్) పిలుపు నిచ్చింది. బొక్కారో స్టీల్ సిటీ లో ఫెడరేషన్ సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశం ఫెడరేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు రామేంద్ర కుమార్, డి ఆదినారాయణ మాట్లాడుతూ కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ పరిశ్రమ లను ప్రైవేటీకరిస్తూ కార్మిక వర్గ హక్కులను హరించి వేస్తున్నదని విమర్శించారు. దేశంలో అనేక పరిశ్రమలు ను ఇప్పటికే నిర్వీర్యం చేసిందని అన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని నూటికి నూరు శాతం అమ్మా లనే కేంద్రం కుట్రలు పన్నుతున్న దని అన్నారు. ఉక్కులో వేతన సవరణ జరగక కార్మిక వర్గం ఇక్కట్లకు గురి అవుతున్న దని అన్నారు. స్టీల్ ప్లాంట్ కు ఐ రన్ ఒర్ గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. జూలై 9 న జరిగే జాతీయ సమ్మె లో కార్మిక వర్గం పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విశాఖ ఉక్కు నుంచి నాయకులు కె.ఎస్ ఎన్ రావు, జె.రామ కృష్ణ, ఎస్. మోహన్ బాబు, డొక్కా నర్సింగరావు పాల్గొన్నారు

# సీఎం సహాయనిధిలో అవకతవకలు..ప్రభుత్వం సీరియస్




%రంగారెడ్డి జిల్లా: ముఖ్యమంత్రి సహాయ నిధిలో అవకతవకలకు పాల్పడినట్లు తెలంగాణ ప్రభుత్వం గుర్తించింది. దీంతో వెంటనే వైద్యశాఖకు కీలక ఆదేశాలు జారీ చేసింది. దీంతో వైద్యాశాఖ అధికారులు రంగంలోకి దిగి ఈ విషయంపై సీరియస్‌గా దృష్టి సారించారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి సంబంధించి తప్పుడు బిల్లులతో అవకతవకలకు పాల్పడిన హాస్పిటల్లను జిల్లా వైద్యాధికారులు సీజ్ చేశారు. సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంఎంవీ ఇందిరా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తా వద్ద గల హిరణ్య మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులను అధికారులు సీజ్ చేశారు. ఈ ఆస్పత్రులను నిర్వహిస్తున్న యాజమాన్యం గత కొంతకాలంగా ముఖ్యమంత్రి సహాయనిధికి సంబంధించి తప్పుడు బిల్లులతో అవకతవకులకు పాల్పడుతున్నారని ఫిర్యాదులు వచ్చాయి. దీంతో వైద్యశాఖ ఈ అంశంపై విచారణ చేపట్టింది. ఈ మేరకు జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు, జిల్లా ఉప వైద్యాధికారి గీత, సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం ఆస్పత్రులను సీజ్ చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధిలో తప్పుడు బిల్లులతో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వైద్యాశాఖ అధికారులు హెచ్చరించారు. ఈ విషయంపై సమగ్ర దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## అనకాపల్లి ఎం.జి.హెచ్.స్కూల్ పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘ సభ్యుల ఆత్మీయ కలయిక

అనకాపల్లి తెలుగు వెలుగు ప్రతినిధి

అనకాపల్లి ఎమ్.జి.హెచ్..స్కూల్ పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘం సర్వ సభ్యుల ఆత్మీయ సమావేశంను స్థానిక నూకాంబిక దేవాలయం దగ్గరలో గల పిరమిడ్ ధ్యానమందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సర్వ సభ్యుల ఆత్మీయ సమావేశానికి ఎక్కువ సంఖ్యలో సభ్యులు హాజరు కాగా ముందుగా పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘ అధ్యక్షులు బల్లా నాగభూషణము సభను ప్రారంభిస్తూ ఈ మా స్కూల్ పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘంలో ఎం.జి.హెచ్.స్కూల్ స్థాపించిన 1953 సంవత్సరం నుండి ఇప్పటి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులందరినీ కూడా సంఘ సభ్యులుగా చేర్చుకొని ఈ మా సంఘంను ఇంకా పురోభివృద్ధి సాధించేలా కృషి చేస్తున్నామని ముందు, ముందు ఈ పూర్వ విద్యార్థుల సంక్షేమ కార్యక్రమాలను విస్తృతం చేయడానికి అందరం కలిసి కృషి చేస్తామని2024 డిసంబరు నెలలో మా ఎం.జి.హెచ్.స్కూల్ లో ఎంతో ఘనంగా సంఘ ఆత్మీయ వన సమారాధనను సుమారు 700 మంది సభ్యులతో విజయవంతముగా నిర్వహించామని తెలియజేశారు. సంఘ గౌరవాధ్యక్షులుబొడ్డేడ అప్పారావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘం 30 మందితో 4 సంవత్సరంలు క్రితం ప్రారంభమై దిన, దినాభివృద్ధి చెందటా నికి సభ్యుల సహకారం మరువ లేనిదని అన్నారు. సంఘ సలహా కమిటీ సభ్యులు కె.ఎన్.



వి.సత్యనారాయణ మాట్లాడుతూ ఇప్పుడున్న ఈ సంఘ కమిటీ కార్యవర్గము రెండు సంవత్సరములు సంఘ ఆత్మీయ వన సమారాధనను ఘనముగా నిర్వహించి సభ్యుల మధ్య ఆత్మీయత లను పెంపొందించారని అన్నారు. కోశాధికారి పట్నాల కృష్ణ మోహన్ సంఘ ఆర్థిక పరిపుష్టికి తీసుకోవలసిన చర్యలను గూర్చి వివరించారు. కార్యదర్శి దాడి శివరామకృష్ణ సంఘ నివేదికను తెలియ జేశారు. ముఖ్యముగా ఈ పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘ సభ్యులు అందరినీ కలుపుకొని వచ్చే ఈ సంవత్సరము డిసంబరు నెలలో జరిగే వన సమారాధన లో నూతన కమిటీ కార్యవర్గాన్ని నియమించడము జరుగుతుందని సంఘ గౌరవ సలహా దారులు కాండ్రేగుల సత్యనారాయణ తెలియజేశారు. సంఘ సభ్యులందరికీ తేనీటి విందు ఏర్పాటు చేసి సభ్యులందరు ఒకరి నొకరు పలుకరించు కొని యోగ క్షేమాలను అడిగి

## రౌడీషీటర్లకు కౌన్సెలింగ్



ఆనందపురం తెలుగు వెలుగు ప్రతినిధి

అనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో నేర చరిత్ర కలిగిన వ్యక్తులను చక్కదిద్దేందుకు పోలీసులు కీలక అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్ఐ) సంతోష్, శివ, పోలీస్ సిబ్బందితో కలిసి స్థానిక రౌడీషీటర్లు, నేర సంశయితులు, చెడు అలవాట్లు ఉన్న వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ లు మాట్లాడుతూ "ప్రతి ఒక్కరు నేర మార్గాన్ని వదిలి నైతిక విలువలు కలిగిన జీవన మార్గాన్ని స్వీకరించాలి. ఎవరు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు," అని హెచ్చరించారు. అలాగే గంజాయి, మత్తుపదార్థాల వినియోగం, అక్రమ రవాణా వంటి కార్యకలాపాల్లో పాల్గొనొద్దని, మత్తువల వల్ల వ్యక్తిగతంగా, కుటుంబాల పరంగా ఎదురయ్యే నష్టాలను వివరించి వారికి సానుకూలమైన మార్గదర్శనం చేశారు. అనంతరం ఎస్ఐ సంతోష్ శివ మాట్లాడుతూ "ప్రతి ఒక్కరిపై పోలీస్‌శాఖ నిఘా ఉంచుతుంది. ఎవరైనా గొడవలు, దాడులు, చట్ట వ్యతిరేక చర్యలు చేపడితే

## కుంచుమాంబ అమ్మవారి ఆలయం ప్రహరీ గోడ నిర్మాణం శంకుస్థాపన

### 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం



వడ్లపూడి తెలుగు వెలుగు ప్రతినిధి

వడ్లపూడి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ కుంచుమాంబ అమ్మవారి ఆలయం ప్రాగణం లో గుడి చుట్టూ బౌండరీ వాల్ (ప్రహరీ గోడ) నిర్మాణం కోరకు 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) దంపతులు చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం ఆలయ కమిటీ తరపున జగన్ దంపతులకు శాలువతో సన్మానం చేసి అమ్మవారి ఫోటో బహూకరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు, 87వ వార్డు సచివాలయం సిబ్బంది, టీడీపీ అధ్యక్షులు రాజన్ రాజు , బీజేపీ అధ్యక్షులు లక్కరాజు సోంబాబు, జనసేన అధ్యక్షులు శిరసపిల్లి కనకరాజు, వార్డు కూటమి కుటుంబ సభ్యులు, శ్రీ కుంచుమాంబ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## 6 రోజులు భారీ వర్షాలు.. ఐఎండీ హెచ్చరికలు జారీ

తెలుగు వెలుగు ప్రతినిధి

గత కొన్ని రోజులుగా విరామం ఇచ్చిన వర్షాలు, ఇప్పుడు మళ్లీ దేశవ్యాప్తంగా ప్రారంభం కానున్నాయి. జూన్ 23 నుంచి 28 మధ్య భారీస్థాయిలో వర్షాలు పడే అవకాశమున్నట్టు భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ వర్షాలు ప్రధానంగా పశ్చిమ, కేంద్రీయ, దక్షిణ భారత ప్రాంతాల్లో ఎక్కువగా కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఉత్తరప్రదేశ్, హర్యానా, ఉత్తరా ఖండ్, ఈస్ట్ రాజస్థాన్ ప్రాంతాలలో వర్షాలు పడతాయని అంచనా. అలాగే దక్షిణ హిమాచల్ ప్రదేశ్, లడాఖ్, కశ్మీర్, జమ్మూ, పంజాబ్ వంటి ప్రాంతాల్లో వానలు ఉన్నట్లు ఐఎండీ తెలిపింది. ఈ వర్షాలు జూన్ 24 నుంచి ఢిల్లీ, ఎన్ సి ఆర్ ప్రాంతాల్లో తీవ్రంగా ఉంటాయని వెదర్ రిపోర్ట్ తెలిపింది. ఈ క్రమంలో జూన్ 23 నుంచి 25 వరకు జమ్మూ కశ్మీర్ లడఖ్ ప్రాంతాల్లో ఉండగా, పంజాబ్, హర్యానాలో జూన్ 23 నుంచి 25 వరకు వర్షాలు కురియనున్నాయి. మరోవైపు ఉత్తరప్రదేశ్?లో జూన్ 24 నుంచి 25 వరకు ఉంటాయని అంచనా. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రాంతాల్లో జూన్ 23 నుంచి 26 వరకు వానలు ఉండగా, ఈస్ట్ రాజస్థాన్ ప్రాంతాల్లో జూన్ 23 నుంచి 28 వరకు వానలు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది. తెలుగు రాష్ట్రాల్లో కూడా.. మరోవైపు రానున్న నాలుగు రోజులపాటు తెలుగు రాష్ట్రాలలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఉరుములు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు ఉన్నాయని ఐఎండీ ప్రజలను అప్రమత్తం చేసింది. తెలంగాణలో కూడా ముఖ్యంగా హైదరాబాద్ సహా పలు ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసే ఛాన్సుంది. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఈ రోజు (జూన్ 23న) శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, విశాఖ, కాకినాడ, కోనసీమ, తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి వంటి ప్రాంతాలలో వర్షాలు కురిసే అవకాశం ఉంది.

## సుపరిపాలన తొలి అడుగులో పాల్గొన్న భాస్కర్ గౌడ్



తెలుగు వెలుగు ప్రతినిధి

మెలియాపుట్టి మండలం మాజీ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ప్రస్తుత రాష్ట్ర గౌడ్ సంఘ నెంబర్ భాస్కర్ గౌడ్ కి సుపరిపాలన తొలి అడుగులో పాల్గొనవలసిందిగా పార్టీ అధిష్టానం పిలుపునిచ్చింది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తిచేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సచివాలయం వెనుక అమరావతి నందు సోమవారం జరుగు వేడుకలకు మెలియాపుట్టి మండలం నుంచి భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.

### కెనడాలో ఘనంగా
## అంతర్జాతీయ యోగా దినోత్సవం

### ప్రత్యేక అతిథిగా పాల్గొన్న వెన్నా శ్రీరామమూర్తి



డెక్కన్ న్యూస్ : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని కెనడా దేశంలోగల మిస్సిస్సాగా నగరంలో హార్టుఫుల్‌నెస్ సంస్థ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారత కౌన్సుల్ జనరల్ కుల్జీత్ సింగ్ అరోరా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు, ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.కార్యక్రమంలో అనేక మంది యోగా సాధకులు పాల్గొని యోగా సాధన చేయడం ద్వారా దాని ఆరోగ్య ప్రయోజనాలను ఆస్వాదించారు. ఈ సందర్భంగా కుల్జీత్ సింగ్ అరోరా మాట్లాడుతూ యోగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ప్రాచీన భారతీయ విధానం అని, ఇది శారీరక , మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు భారతీయ సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేసే గొప్ప వేదికలని పేర్కొన్నారు.వెన్నా శ్రీరామమూర్తి మాట్లాడుతూ 2014లో భారత ప్రధాని నరేంద్రమోదీ ఐక్యరాజ్యసమితిలో యోగా దినోత్సవాన్ని ప్రతిపాదించగా, 177 దేశాలు మద్దతు తెలిపినట్లు చెప్పారు. 2015 జూన్ 21 నుండి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నట్లు వివరించారు. హార్టుఫుల్‌నెస్ మార్గదర్శకుడు దాజీ వర్చువల్‌గా ప్రసంగిస్తూ, యోగా అనేది మన ప్రాచీన సంస్కృతి నుంచి వచ్చిన గొప్ప సంపద అని పేర్కొన్నారు. యోగా, ధ్యానం అనేవి మన శరీరానికి, మనస్సుకు సమతుల్యతను అందిస్తాయని తెలిపారు. ప్రధాని మోదీ చేసిన యోగా ప్రచారాన్ని రాజకీయ కోణంలో కాకుండా, సమాజానికి ప్రయోజనం కలిగించే అంశంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనన్య, యోగా మెంటర్ హరిప్రీత్ , హరిప్రసాద్, వరహాసూరిశెట్టి , దరణి,నికిల్ తదితర ప్రముఖులు కూడా పాల్గొన్నారు.

## శ్రీ జగన్నాథ స్వామి రథయాత్రకు నగర మేయర్ కు ఆహ్వానం



**విశాఖపట్నం** తెలుగు వెలుగు ప్రతినిధిశ్రీ జగన్నాథ స్వామి వారి కళ్యాణం మరియు రథయాత్రకు నగర మేయర్ పీలా శ్రీనివాసరావుకు శ్రీ జగన్నాథ స్వామి దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి టి. రాజగోపాల్ రెడ్డి ఆహ్వాన పత్రికను జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్లో సోమవారం అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖపట్నంలో జూన్ 27న నిర్వహించే శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర విశాఖ నగరంలో ప్రతిష్టాత్మకంగా ఘనంగా నిర్వహించనున్న శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర ఎంతో భక్తి శ్రద్ధలతో జూన్ భక్తులు స్వామి వారి రథయాత్రలో పాల్గొంటారని ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు ఆధ్యాత్మిక శోభతో నిర్వహించాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వాహణాధికారికి మేయర్ సూచించారు.

### డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ 73వ బలిదాన దినోత్సవం

పద్మనాభం తెలుగు వెలుగు ప్రతినిధి

తమటపు నాగమణి భారతీయ జనతా పార్టీ పద్మనాభ మండల అధ్యక్షురాలు ఆధ్వర్యంలో మండల బిజెపి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న తమటపు నాగమణి ముందుగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ భారతదేశ అంతర్భాగమని ఒక దేశము ఒక జెండా అన్నారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ 1901 జూలై ఆరవ తేదీన జన్మించారని 52 సంవత్సరాల నడివయసులో దేశం కోసం బలిదానం చేసిన దేశభక్తుడని కొని ఆడారు. కలకత్తా యూనివర్సిటీ ఉపకులపతిగా మరియు ప్రధాని నెహ్రూ నేతృత్వంలో ఎ1951 అక్టోబర్ 21న భారతీయ జనసంఘ పార్టీని స్థాపించి వ్యవస్థాపక అధ్యక్షుడిగా 1953 వరకు సేవలందించారని అన్నారు. 1953 సంవత్సరము జూన్ నెల 23వ తేదీన వారు పరమపదించారని అన్నారు. దేశభక్తుల జయంతులు , వర్ధంతులు చేసుకుంటూ వారిని స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం భారతీయ పాలూరి కృష్ణరావు, ఆర్ శ్రీనివాస్, కలగర్ల పేర్రాజు, ఈశ్వరరావు, తదితరులు పాల్గొని ఘన నివాళు లర్పించారు.

# విచారణకు హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ..

హైదరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి

ఫామ్‌హౌస్ కేసులో పోలీసుల విచారణకు హాజరయ్యారు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఎమ్మెల్సీకి మొయినాబాద్ పోలీసులు రెండు సార్లు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఫామ్‌హౌస్‌లో జరిగిన కోడి పందాలపై మొదటి సారి ఇచ్చిన నోటీసులపై పోచంపల్లి సమాధానం ఇచ్చారు. అయితే రెండో సారి మాత్రం వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలంటూ పోలీసులు పేర్కొన్నారు. దీంతో ఈరోజు (శుక్రవారం) ఉదయం వ్యక్తిగతంగా మొయినాబాద్ పోలీసుల ఎదుట విచారణకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.కాగా.. సంక్రాంతి పండుగ తర్వాత మొయినాబాద్ ఫామ్‌హౌజ్‌లో కోడి పందాలు, క్యాసినో నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు ఫామ్‌హౌజ్‌పై దాడి చేశారు. కోడిపందాలు, క్యాసినో ఆడుతున్న దాదాపు 64 మంది అదుపులోకి తీసుకున్నారు. అలాగే దాదాపు రూ.30 లక్షల నగదు, 55 లగ్జరీ కార్లు, పందాల కోసం ఉపయోగించే 86 కోళ్లు, కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో



10 మంది తెలంగాణకు చెందిన వారు కాగా.. మిగిలిన వారు అంతా ఏపీ వాసులే. కోడిపందాలు నిర్వహిస్తున్న భూపతిరాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంతకు ముందు రెండు మూడు సార్లు కూడా మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో కోడిపందాలు నిర్వహించినట్లు పోలీసులు గుర్తించారు. కేసును నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేబట్టారు.అయితే దర్యాప్తులో భాగంగా ఫామ్‌హౌస్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిదిగా పోలీసులు గుర్తించారు. దీంతో ఆయనకు పోలీసులు మొదటి సారి నోటీసులు ఇవ్వగా.. ఫిబ్రవరి 17 నోటీసులపై వివరణ ఇచ్చారు ఎమ్మెల్సీ. న్యాయవాదితితో కలిసి వచ్చిన పోచంపల్లి ఫామ్‌హౌస్‌కు సంబంధించి లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు. అయితే మొయినాబాద్ ఫామ్‌హౌస్ తననే అని 2023లో రమేష్ కుమార్ రెడ్డి అనే వ్యక్తికి లీజుకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. రమేష్‌తో పాటు మరొకరికి కూడా లీజ్‌కు ఇచ్చినట్లు చెప్పారు. లీజ్‌కు ఇచ్చిన భూమిని ఏపీకి చెందిన వ్యాపారి భూపతి రాజు శివ కుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ తీసుకున్నట్లు తెలిపారు. అయితే కోడిపందాలకు తనకు ఎలాంటి సంబంధం లేదని పోలీసులకు ఇచ్చిన లేఖలో వెల్లడించారు పోచంపల్లి శ్రీనివాస్. ఇదిలా ఉండగా.. రెండో సారి కూడా పోచంపల్లికి నోటీసులు ఇచ్చారు పోలీసులు. వ్యక్తిగతంగా హాజరుకావాలంటూ నోటీసుల్లో పేర్కొనడంతో ఈరోజు పోలీసుల ఎదుట బీఆర్ఎస్ ఎమ్మెల్సీ విచారణకు హాజరయ్యారు.

## సెల్‌ఫోన్ దొంగల రిమాండ్



ఘట్‌కేసర్ తెలుగు వెలుగు ప్రతినిధి

: సెల్‌ఫోన్ల దొంగలను పోచారం ఐటీ కారిడార్ పోలీసులు అరెస్టు చేసి శనివారం సాయంత్రం రిమాండ్‌కు తరలించారు. సీఐ రాజువర్మ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 3వ తేదీన పోచారం పోలీసస్టేషన్ పరిధిలోని అన్నోజిగూడ అయ్యప్పస్వామి ఆలయం సమీపంలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి మొబైల్ దుకాణం షెట్టర్ పగులగొట్టి సెల్‌ఫోన్లు అపహంరించుకెళ్లిన విషయం తెలిసిందే. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన పోలీసులు నలుగురి నిందితులను నారపల్లిలోని నందనవనం సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. నిందితులు రాజస్థాన్‌కు చెందిన ప్రభాత్‌సింగ్, నేపాల్‌సింగ్, ప్రవీణ్‌సింగ్, తరుణ్‌పాల్‌సింగ్‌లుగా గుర్తించారు. వీరు నగరంలోని బేగంబజార్‌లో ఉంటూ ఆటోడ్రైవింగ్ చేస్తుంటారు. తరుణ్‌పాల్‌సింగ్‌తో కలిసి జల్సాల కోసం డబ్బులు సంపాందించాలని దొంగతనాల బాటపట్టినట్లు తెలిపారు. రాత్రి సమయాల్లో సెల్‌ఫోన్ల దుకాణాలను ఎంచుకొని షెట్టర్లు పగులగొట్టి సెల్‌ఫోన్లు దొంగతనాలు చేస్తుంటారు. నిందితుల వద్ద నుంచి 60 సెల్‌ఫోన్లు, ఒక టీవీ, సీసీటీవీ మానిటర్ 1, ఫోన్ల సామాగ్రి మొత్తం రూ. 11,75,533 విలువ చేసే సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. శనివారం సాయంత్రం నలుగురు నిందితులను రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. నాలుగురోజుల్లో సెల్‌ఫోన్ నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులను, సిబ్బందిని రాచకొండ సీపీ సుధీర్‌బాబు అభినందించారు.

## సిద్దిపేటలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్

సిద్దిపేట జిల్లా, తెలుగు వెలుగు ప్రతినిధి

పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ప్రతి ఇందిరమ్మ ఇంటికి తమ ప్రభుత్వం రూ.5లక్షలు ఇస్తోందని అన్నారు. సిద్దిపేట జిల్లాకు 12వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని చెప్పారు. ప్రతి గ్రామంలోని పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. పేదరికాన్ని దూరం చేయాలని ఇందిరాగాంధీ గరీబ్ హటావో పేరుతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ పేదలకు మంచి చేయాలనే 200యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తున్నారని పేర్కొన్నారు మంత్రి వివేక్ వెంకటస్వామి. %ఇవాళ(శుక్రవారం) సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కొండా భూదేవి గార్డెన్‌లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి వివేక్ వెంకటస్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మీడియాతో మాట్లాడారు. సిద్దిపేటలో అడ్వాన్స్ టెక్నాలజీతో స్కిల్ డెవలప్‌మెంట్‌ని ప్రారంభిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే హామీలు నెరవేరుస్తారా అని ప్రజల్లో అనుమానం ఉండేదని చెప్పారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక రూ. 8లక్షల కోట్లు అప్పు అయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కంకణం కట్టుకుందని తెలిపారు మంత్రి వివేక్ వెంకటస్వామితమ ప్రభుత్వం పేదలను ఆదుకోవాలని ఆలోచన చేస్తోందని మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడించారు. మహిళలకు రూ.500లకు గ్యాస్ సిలిండర్, ఉచిత బస్ సౌకర్యం అందిస్తున్నామని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు రూ. 23వేల కోట్ల రుణమాఫీ చేశామని గుర్తుచేశారు. సుమారు రూ.10వేల కోట్ల రైతు భరోసా నిధులను సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల విడుదల చేశారని తెలిపారు. రూ.10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని తమ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని చెప్పారు. సన్నవడ్లు పండించే రైతులకు ప్రభుత్వం రూ.500ల బోనస్ ఇస్తోందని వెల్లడించారు మంత్రి వివేక్ వెంకటస్వామి.అంతకుముందు గజ్వేల్‌లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను మంత్రి వివేక్ వెంకటస్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జిల్లా కలెక్టర్ హేమావతి పాల్గొన్నారు. గజ్వేల్‌లో 3వేల డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఎన్నికలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు.

## రేవంత్‌కు రియల్‌ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి పట్టదు...

%రంగారెడ్డి జిల్లా, తెలుగు వెలుగు ప్రతినిధి

తొందరలోనే స్టేషన్ ఘన్‌పూర్‌లో ఉపఎన్నిక రాబోతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెండ్ కేటీఆర్ సంచలన ప్రకటన చేశారు. మంగళవారం ఆమన్‌గల్‌లో బీఆర్ఎస్ నేతృత్వంలో రైతు మహాధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రేవంత్ రెడ్డి కొండగల్‌కు వలసపోయారంటూ వ్యాఖ్యలు చేశారు. “రేవంత్ రెడ్డి అత్తగారి ఊరికి వచ్చినా... వారికి ఏమైనా చేశారా అని చూద్దాం అని వచ్చిన” అని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు రారాజుగా ఉండేవాడని తెలిపారు. ఎవ్వరూ అప్పు అడిగే పరిస్థితి లేకుండే అని.. ప్రతీ సీజన్‌లో టింగ్ టింగ్‌మని రైతు బంధు పడేదన్నారు. కానీ.. రేవంత్ టింగ్ టింగ్ అనకుండా టకి టకీ పడతాయి అని అన్నారు కానీ ఎవ్వరికీ పడలేదని విమర్శించారు.12 కాలాల పాటు 73 వేల కోట్లు రైతుల అకౌంట్‌లలో వేసిన ఘనుడు కేసీఆర్ అని చెప్పుకొచ్చారు. ఇప్పుడు రేవంత్ దొంగ మాటలు.. మోసం మాటలు చెప్పి మొండి చెయ్యి చూపారని మండిపడ్డారు. సోనియాగాంధీ జన్మదినం రోజు వరకు రుణమాఫీ అన్నారని.. రెండు జన్మదిన వేడుకలు అయిపోయాయన్నారు. 35 సార్లు ఢిల్లీ వెళ్లారని..35 పైసలు కూడా తెలంగాణకు తీసుకురాలేదని దుయ్యబట్టారు. రైతుల కుటుంబాలవి.. రేపో మాపో పుస్తెల తాడు బ్యాంక్ వాళ్ళు తీసుకుపోతారన్నారు. రైతుకు కులం మతం ఉండదన్నారు. 70 లక్షల రైతులకు బీఆర్ఎస్ రైతు బంధు వేశారని.. 73 వేల కోట్ల రూపాయలు అకౌంట్స్‌లో కేసీఆర్ వేశారని తెలిపారు. ప్రజలు మోసం చేస్తేనే నమ్ముతారని రేవంత్ రెడ్డి అన్నారన్నారు. ముఖ్యమంత్రి ఇన్ని తిట్లు తినంగా తానెప్పుడూ చూడలేదన్నారు.సచివాలయ ఉద్యోగాలపై ఏపీ మంత్రి కీలక వ్యాఖ్యలుబీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలను మోసం చేశారన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వంలో 430 మంది రైతులు రాష్ట్రంలో ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. పేద పిల్లలు ఉన్నత చదువులు చదవాలని గురుకులాలు పెడితే.. రేవంత్‌కు వాటిని నడపడం చాత కావడం లేదన్నారు. అన్ని వర్గాల వారు ఈ దరిద్రపు పాలనలో విసిగి ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. ఇపుడు లోకల్ బాడీ ఎన్నికలు వస్తున్నాయి కనుక రైతు భరోసా అని మోసం చేస్తున్నారన్నారు. రేవంత్ ఎకరాకు 17 వేల రూపాయల చొప్పున బాకీ ఉన్నారని.. కానీ ఈసారి మోసపోతే ఇక బాగు చేసే వారు ఉండరన్నారు.కాంగ్రెస్ వాళ్లు ఇంటికి వస్తే నిలదీయాలని అన్నారు. గతంలో రేవంత్ కుటుంబానికి 500 ఎకరాలు ఉండేవని.. ఇపుడు మరో 1000 ఎకరాలు చేసుకున్నారని వమిర్శించారు. రేవంత్‌కు రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి పట్టదన్నారు. రుణమాఫీకి పైసలు లేవని.. పాల రైతులకు పైసలు లేవని కానీ మాటలు మాత్రం కోటలు దాటుతాయని దుయ్యబట్టారు. ఇక్కడ లంకె బిందెలు లేవని రేవంత్ అంటున్నారని.. లంకె బిందెల కోసం ఎవరు తిరుగుతారో అందరికీ తెలుసన్నారు. రేవంత్ పతనం ఆయన అత్తగారి ఊరైన కల్వకుర్తి నుంచి ప్రారంభంకావాలని కేటీఆర్ పేర్కొన్నారు.

# పిల్లలకు వాహనమిస్తే జైలుకే!

బషీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి

తెలిసీ తెలియని వయస్సు.. పిల్లలకు వాహనం చేతుల్లో ఉంటే దూసుకెళ్లే మనసత్వం.. ఇవన్నీ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. 18 ఇళ్లు నిండని వారికి మన దేశంలో వాహనాలు నడపడానికి అనుమతి లేదు. తల్లిదండ్రులు లేదా బంధువుల వాహనాలను తీసుకుని నడపాలని పిల్లలు ఆత్రుత పడుతుంటారు. పెద్దలు ఎద్దైన పని చెబితే బైక్ ఇవ్వాలని తల్లిదండ్రులతో పిల్లలు మారాం చేయడం, మొండి కేయడం వంటివి చేస్తుంటారు. కొన్నిసార్లు తమ పిల్లలను ఏం అనలేక ఉదారత చూపుతూ తాళం చెవి ఇచ్చేస్తారు. అయితే పిల్లలు వాహనంతో బయటకు వెళ్లి తిరిగి వచ్చే వరకు ఆందోళన చెందుతుంటారు. ఈ నేపథ్యంలో మైనర్లకు వాహనాలు ఇస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయో ప్రతీఒక్కరు తెలుసుకోవాలినిబంధనలు తెలియక ప్రమాదాలపోలీసుల తనిఖీల్లో 18 ఏళ్లు నిండని వారు కొందరు వాహనలతో పట్టుబడుతుంటారు. రద్దీగా ఉండే ప్రాంతాలు, ప్రధాన రోడ్లు, జాతీయ రహదారి వంటి ప్రాంతాల్లో మైనార్లు చక్కర్లు కొడుతూ పోలీసులకు చిక్కుతున్నారు. మైనార్లకు నిబంధనలు తెలియక రహదారుల్లో వేగ మార్గదర్శకాలు గుర్తించక బైక్‌పై వెళ్తూ ప్రమాదాల బారిన పడటం లేదా ఎదుటి వారిని ఢీకొట్టడమో వంటివి చేస్తుంటారు. మైనర్లు వాహనాలతో రోడ్లపై వస్తూ ఎదుటి వారి గుండెల్లో దడ పుట్టిస్తున్నారు. మైనార్లు వాహనాలతో రోడ్లపై పోలీసులకు పట్టుబడితే తాళాలు తీసుకొని పోలీసస్టేషన్‌కు



తరలించి, వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తున్నారు. అయినా తల్లిదండ్రుల్లో ఇంకా మార్పు రావడం లేదని పోలీసులు చెబుతున్నారుప్రాణహాని కలిగితే జీవిత ఖైదులైసెన్సు కలిగిన వారు రోడ్డు ప్రమాదంలో ఎదుటి వ్యక్తి ప్రాణాలు పోవడానికి కారణమైతే బాలుడు, యజమానిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదవుతుంది. కేసుతో పాటు ఐదేళ్ల కారాగార శిక్షలు పడే అవకాశం ఉందని చట్టం చెబుతోందికౌన్సెలింగ్ ఇస్తున్నాం: పి.శంకర్, ఎస్ఐ బషీరాబాదమైనార్లు బైక్‌లు నడుపుతూ పట్టుబడితే వాహనాన్ని సీజ్‌చేసి జరిమానా విధిస్తాం. పిల్లలను, వాహనయజమానులు (తల్లిదండ్రులు)ఎవరైనా ఉంటే పోలీసస్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తున్నాం. మైనర్లను తల్లిదండ్రులు రోడ్లపై పంపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రసుత్తం రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో ఈ విషయమై ఊరూరా ప్రజలకు అవగాహన కల్పించాం.

## వ్యవసాయ రంగంలో పరిశోధనలు చేయాలి

ఘట్‌కేసర్ : విద్యార్థులు వ్యవసాయ రంగంలో పరిశోధనలు చేసి వ్యవసాయాన్ని బలోపేతం చేయాడానికి కృషిచేయాలని నల్ల నర్సింహారెడ్డి ఇంజనీరింగు కళాశాల డైరెక్టర్ డాక్టర్ సీవీ కృష్ణారెడ్డి తెలిపారు. కాచవానిసింగారం నిహాక్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో శనివారం జరిగిన 'ఎన్‌టాక్స్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. దేశం ఆర్థిక వృద్ధి చెందాలంటే వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలన్నారు. వ్యవసాయ రంగంలో మరిన్ని పరిశోధనలు అవసరమని గుర్తుచేశారు. క్రిమిసంహారక మందుల వాడకం తగ్గించి, సేంద్రియ వ్యవసాయానికి పెద్దపీట వేసినప్పుడే ఆరోగ్యవంతమైన దేశంగా భారత్ నిలుస్తుందన్నారు. నిహాక్ స్కూల్‌లో విద్యార్థులు వ్యవసాయ రంగంపై చేసిన ప్రజెంటేషన్లు అభినందనీయమన్నారు.



ఈ కార్యక్రమంలో నిహాక్ స్కూల్ డైరెక్టర్ తీగుళ్ల సంపత్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీలకు 42శాతం రిజర్వేషన్లు సాధించుకుంటాం:ఎమ్మెల్సీ కవిత



మెదక్ జిల్లా: బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు సాధించుకుంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. బీసీలంతా చైతన్యం కావాలని కోరారు. కామారెడ్డిలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికల సమయంలో ప్రకటించిన డిక్లరేషన్ సాధించే వరకు పోరాడుతామని అన్నారు. ఇవాళ(మంగళవారం) మెదక్ జిల్లాలో కామారెడ్డి డిక్లరేషన్ రాజ్యాంగ బద్దంగా 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇది రాజకీయ వేదిక కాదు.. మానవ హక్కుల వేదిక అని చెప్పారువిద్యకు, ఉద్యోగాలకు, రాజకీయాలకు వేర్వేరుగా రేవంత్ ప్రభుత్వం రిజర్వేషన్ బిల్లులు పెట్టాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. ఢిల్లీకి బీసీ రిజర్వేషన్ బిల్లు పంపామని తమకు ఏం సంబంధం లేదనేలా కాంగ్రెస్ నేతలు అనడం సరికాదని చెప్పారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఒక్కరోజైనా బీసీ బిల్లు గురించి ప్రధానమంత్రి నరేంద్రమోదీతో మాట్లాడారా అని ప్రశ్నించారు. బీసీ బిల్లు వస్తే ఉద్యోగాలు, రాజకీయ అవకాశాలు, నిధులు వస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో చిత్తశుద్ధి లేదని తెలిపారు ఎమ్మెల్సీ కవిత.బీసీ బిల్లు సాధనకు కేంద్రప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. బీసీ బిల్లు ఆమోదం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకు రావడానికి జులై 17వ తేదీన రైల్‌రోకో చేపడతామని ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల అంశం తేలకుండా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు పెడతామనడం సరికాదని అన్నారు. బీసీలకు రిజర్వేషన్‌లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఆపుతామని చెప్పారు. అందరూ ఏకతాటిపైకి వచ్చి పోరాడితే బీసీ బిడ్డల కాళ్ల వద్దకు పదవులు వస్తాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి.. రాజీవ్ యువ వికాస్ పేరుతో డ్రామా మొదలెట్టారు



సిద్దిపేట జిల్లా: తెలంగాణలో కాంగ్రెస్ పథకాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఇవాళ(జూన్2) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను కొత్త కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొత్త ప్రభాకర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ఎలక్షన్‌లో ఇచ్చిన హామీలు అట్టర్ ఫ్లాఫ్ అవుతున్నాయని ఎద్దేవా చేశారు కొత్త ప్రభాకర్‌రెడ్డి.యువతకు దగ్గర అవుదామని సీఎం రేవంత్‌రెడ్డి రాజీవ్ యువ వికాస్ అనే పేరుతో డ్రామా మొదలుపెట్టారని కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. రాజీవ్ యువ వికాస్ పథకం వాయిదా వేయడమంటే ఈ ప్రభుత్వం సరిగా పనిచేయట్లేదని అర్థమని చెప్పారు. ఈ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి నడుపుతున్నారా లేక మంత్రులు, ఎమ్మెల్యేలు నడుపుతున్నారా అర్థం కాని పరిస్థితి ఉందని విమర్శించారు. రాజీవ్ యువ వికాస్ పథకంలో రిజిస్ట్రేషన్ కోసం యువత రూ.2000 ఖర్చు పెట్టుకుని నష్టపోతున్నారని వివరించారు కొత్త ప్రభాకర్‌రెడ్డిగ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు కాంగ్రెస్ నాయకుల పేర్లను మాత్రమే తీసుకుంటున్నారని కొత్త ప్రభాకర్‌రెడ్డి చెప్పుకొచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు చిన్నగా ఉండటంతో ప్రజలు వాటిని తిరస్కరిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలకు దమ్ము, ధైర్యం ఉంటే బీఆర్ఎస్ నాయకులతో పోరాటం చేయాలి కానీ ప్రజలను మోసం చేయకూడదని హితవు పలికారు. సీఎం రేవంత్‌రెడ్డికి పాలన చేయడం రాకుంటే తాము డైరెక్షన్ ఇస్తాం, అది కూడా కాదంటే ముఖ్యమంత్రినీ మార్చాలని కొత్త ప్రభాకర్ రెడ్డి సూచించారు.

## కవితకు సామాజిక తెలంగాణ ఇప్పుడు గుర్తుకొచ్చిందా.. రఘునందన్ రావు ప్రశ్నల వర్షం

%సిద్దిపేట జిల్లా: గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తొలి విడతలో ఒక్క మహిళకు కూడా మంత్రి పదవీ ఇవ్వలేదని.. ఆ సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తన తండ్రి కేసీఆర్‌ను ఎందుకు ప్రశ్నించలేని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. ఇవాళ(శనివారం) గజ్వేల్ పట్టణంలో అహల్యాబాయి హెరీల్కర్ విగ్రహాన్ని రఘునందన్ రావు ఆవిష్కరించారు. అనంతరం గజ్వేల్ పట్టణంలోని వివేకానంద విగ్రహం నుంచి చంద్రపూర్ చౌరస్తా వరకు ర్యాలీ తీశారు. మూడువందల సంవత్సరాల క్రితం స్త్రీల హక్కుల కోసం పోరాడిన అహల్యాబాయి హెరీల్కర్ విగ్రహాన్ని గజ్వేల్‌లో ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఆ రోజుల్లోనే కులాంతర వివాహం కోసం ఆమె పోరాడారని ఉద్ఘాటించారు.

# పుట్టపర్తి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు



పుట్టపర్తి రూరల్, , తెలుగు వెలుగు ప్రతినిధి ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్ర మైన పుట్టపర్తి పట్టణాన్ని ప్రజలు, దాతల సహకారంతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దుదామని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు. సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మంగళవారం పుట్టపర్తి పట్టణ అభివృద్ధిపై స్థానిక కలె క్టరేట్లో కలెక్టర్ టీఎస్ చేతన అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డితో కలిసి జోయాలుకాస్ జ్యువెలరీ ప్రతినిధి జాయ్‌మాత్యూ, టూరిజం, ఇరిగేషన అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు. పట్టణంలో ఉన్న ప్రముఖ బిల్డర్లు, బాబా భక్తులు, పలువురు దాతలు పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి ముందు కురావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పుట్టపర్తిని పర్యాటకంగా అన్ని వి ధాలా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకెళుతున్నామన్నారు. అందులో భాగంగా బాబా నడియాడిన చిత్రావతి నదీతీరం, పట్టణంలో మౌలిక వస తులతో పాటు, ఫుట్‌పాతలు, వీధిదీపాలు ఏర్పాటు చేయాలన్నారు. పట్ట ణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా పర్యాటకులను ఆకట్టుకునే విధంగా తీర్చి దిద్దుతామన్నారు. పట్టణంలో సాయిభక్తులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందు లు లేకుండా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో ఉన్న 14 పార్కులను పుడా సహకారం, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, మునిసిపల్ కమిషనర్ క్రాంతికుమార్, ఇరిగేషన, టూరిజం, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

### తుది దశలో ఎన్‌టీఆర్
# పార్కు అభివృద్ధి పనులు



ఒంగోలు, తెలుగు వెలుగు ప్రతినిధి : ఒంగోలు నగర పరిధిలోని 37వ డివిజన్‌లో ఉన్న ఎన్‌టీఆర్ పార్కులో కార్పొరేషన్ ద్వారా చేపట్టిన పలు అభివృద్ధి పనులు పూర్తి కావచ్చాయి. ఇప్పటికే కొన్ని పూర్తికాగా మరికొన్ని తుదిదశకు చేరాయి. పూర్తయిన పనులను ఈ నెలాఖరులోపు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఆంధ్రజ్యోతి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వేమూరి ఆదిత్యలు ప్రారంభించనున్నారు. పౌరులకు మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఏబీఎన్-ఆంధ్రజ్యోతి సంస్థలు ఈ ఏడాది జనవరిలో అక్షరం అండగా- పరిష్కారం అజెండాగా పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా వినూత్న కార్యక్రమం నిర్వహించిన విషయం విదితమే. అందులో భాగంగా జనవరి 28న నగరంలోని 37వ డివిజన్ పరిధిలోని ఎన్‌టీఆర్ పార్కులో ప్రజా సదస్సు నిర్వహించగా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఆ ప్రాంత సమస్యలను ప్రస్తావించారు. ప్రధానంగా నిత్యం వందలాది మంది ప్రజానీకం వాకింగ్, వ్యాయామం, పిల్లలు ఆడుకొనే ఎన్‌టీఆర్ పార్కు అభివృద్ధి విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల ఆయా అంశాలపై స్పందిస్తూ 37వ డివిజన్‌లో మొత్తం రూ.10 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తామని, తొలుత అత్యవసర పనులు చేపడతామని హామీ ఇచ్చారు. తదనుగుణంగా చర్యలకు కార్పొరేషన్ అధికారులకు సూచించారు. దీంతో మొత్తం రూ.1.05 కోట్ల విలువైన పలు రకాల పనులను ఆ సభ అనంతరం కార్పొరేషన్ ద్వారా మంజూరు చేశారు. ప్రధానంగా ఒక్క పార్కుకు సంబంధించే రూ.50 లక్షలకు పైగా అభివృద్ధి పనులు మంజూరయ్యాయి. డివిజన్‌లో సీసీరోడ్లు, డ్రెయిన్లు, ఇతరత్రా పనులు కూడా మంజూరు చేశారు. వాటిల్లో ఇంచుమించు సగం పనులు ఇప్పటికే పూర్తి కాగా మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. పార్కులో చేపట్టిన లెవలింగ్ పనులు, క్రీడాసామగ్రి, సోలార్ లైట్ల ఏర్పాటు, పార్కుకు ప్రధాన సమస్యగా ఉన్న వర్షపునీరు వెళ్లేందుకు వాకింగ్ ట్రాక్ అభివృద్ధి, పార్కు మధ్యలో సుందరీకరణ కోసం చేపట్టిన పనులు తుదిదశకు చేరుకున్నాయి. ఇప్పటివరకు పూర్తయిన పనులను ఈనెలాఖరులోపు ఎమ్మెల్యేతోపాటు ఈడీలు ప్రారంభిస్తారు. దీంతో పార్కులో తుది పనులపై కార్పొరేషన్ అధికారులు దృష్టి సారించారు.

### తొలి ఏడాది సుపరిపాలన
## సమీక్షలో పాల్గొన్న మంత్రి గుమ్మడి సంధ్యారాణి



సాలూరు తెలుగు వెలుగు ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా రాష్ట్ర సుపరి పాలన సమీక్ష సమావేశాన్ని రాష్ట్ర రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పాల్గొని పార్వతీపురం మన్యం జిల్లాలో ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించడం జరిగిందని ఆమె అన్నారు. గిరిజన మంత్రి సంధ్యారాణి తో పాటు కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, జిసిసి ఛైర్ పర్సన్ శ్రావణ్ కుమార్, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ రెడ్డి, మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు

# చివర భూమి వరకు నీరు అందించే ప్రణాళిక



కురుపాం తెలుగు వెలుగు ప్రతినిధి

కురుపాం నీటిపారుదల సబ్ డివిజన్ పరిధిలో గల రిజర్వాయర్లు కు సంబంధించి వచ్చే ఖరీఫ్ సీజన్లో చివర భూమి వరకు నిరంధించే ప్రణాళికను రూపొందిస్తున్నట్లు సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్ అన్నారు. సోమవారం సబ్ డివిజన్ కార్యాలయంలో నీటి సంఘం అధ్యక్షులతో సబ్ డివిజన్ సంబంధించి ఇంజనీర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వచ్చే ఖరీఫ్ సీజన్లో తమ పరిధిలో గల రిజర్వాయర్లకు పేరుకుపోయిన పూడికలు తీయించి చివర భూమి వరకు నీర అందించేందుకు ఒక ప్రణాళికను రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులతో పాటు ఒట్టి గెడ్డ రిజర్వాయర్ ఇంజనీర్ రఘు, రవి అలాగే మొండెంకల్ , కురుపాం ఏఈ శంకర్రావు ఒట్టిగడ్డ రిజర్వాయర్ అధ్యక్షులు సత్యం నాయుడు నీటి సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు

# యువజన విభాగం యువత పోరు కార్యక్రమం

గంగవరం తెలుగు వెలుగు ప్రతినిధి

కాకినాడ జిల్లా కాకినాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన యువత పోరు కార్యక్రమంలో పాల్గొని కాకినాడ కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన రంపచోడవరం నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాజీమంత్రి దాడిశెట్టి రాజా, మాజీ ఎంపీ వంగా గీతా మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి పెద్దాపురం ఇంచార్జ్ దవులూరి దొరబాబు , తోట రాంజీ ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగులు లేక నిరుద్యోగులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ లేవు కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నిరుద్యోగ



యువతకు నెలకు:3000 వేలు భృతి తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజవర్గం ప్రజా ప్రతినిధులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అదాని జయంతి.. ఉద్యోగుల రక్తదానం



శ్రీకాకుళం తెలుగు వెలుగు ప్రతినిధి :

అదాని గ్రూప్ అధినేత గౌతమ్ అదాని జయంతిని పురస్కరించుకొని శ్రీకాకుళం జిల్లాలోని స్మార్ట్ మీటరింగ్ సిబ్బంది ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ లో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ హెడ్ జై ప్రకాష్, డివిజనల్ హెడ్ మనోహర్ మాట్లాడుతూ, "సేవా కార్యక్రమాల్లో ఆదాని గ్రూప్ ఎప్పుడూ ముందుంటుంది. గౌతమ్ అదాని జన్మదినాన్ని పురస్కరించుకొని అవసరమైన వారికి రక్తదానం చేయడం ద్వారా ప్రాణాలను కాపాడటం మా బాధ్యతగా భావిస్తున్నాం," అని తెలిపారు. జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్మోహనరావు మాట్లాడుతూ, తలసీమియా పిల్లల వంటి బాధితులకు రక్తం అత్యవసరమవుతుంది. అలాంటి సమయాల్లో ఆదాని గ్రూప్ సిబ్బంది స్పందించి ముందుకు రావడం అభినందనీయం, అని పేర్కొన్నారు.

# మర్రిగూడ లో 25న గిరిజన సమస్యలపై గ్రామ సభ

తెలుగు వెలుగు ప్రతినిధి

ఈనెల 25న మర్రిగూడ గిరిజన గ్రామంలో యొక్క వ్యక్తిగత సామాజిక సమస్యల పైన తక్షణమే వాటిని పరిష్కరించే దిశగా పీఎం జన్మన్ పథకం లో భాగంగా గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో ఖాళీ ప్రసాదరావు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్మాన్ మరియు దాహార్తి అభయ జన జాగృతి గ్రామ ఉల్లాస్ ( జె జి యు ఏ ) పథకములో భాగంగా ఈ గ్రామ సభ ఉదయం 10 గంటలకు పాఠశాల ఆవరణంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో గిరిజన సమస్యల పరిష్కారం కొరకు ఉంటుందని ఆయన తెలిపారు. ప్రతి మండల స్థాయి అధికారి ఈనెల 24న తమ శాఖ ద్వారా చేపట్టిన వివిధ కార్యక్రమాలపై నివేదికలను అందజేయా లన్నారు. అలాగే తప్పనిసరిగా ఈ సమావేశానికి శాఖ అధికారులు హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో ఆయా శాఖలు పని నివేదికల పైన ఫోటో ఎగ్జిబిషన్ మరియు స్టాళ్లను ఏర్పాటు చేసుకోనేందుకు వీలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు మరియు సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి

## స్వచ్ఛ మార్కాపురం అందరి లక్ష్యం



తెలుగు వెలుగు ప్రతినిధి

స్వచ్ఛ మార్కాపురం అందరి లక్ష్యం కావాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. స్థానిక వైపాలెం రోడ్డులోని డంపింగ్ యార్డులో సోమవారం సంవత్సరాలుగా పోగుబడిఉన్న వ్యర్థాలను ప్రాసెస్ చేసే స్క్రీనింగ్ మిషన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా స్థానిక డంపింగ్ యార్డులో ఉన్న 33 వేల మె ట్రిక్ టన్నుల చెత్తను పూర్తిస్థాయిలో యంత్రం ద్వారా ప్రాసెస్ చేయడం జరుగుతుందన్నారు. ఈ పనిని రూ.2.97కో ట్లతో చేపట్టడం జరిగిందన్నారు. తద్వారా భవిష్యత్తులో డంపింగ్ యార్డులో ఎలాం టి చెత్త, వ్యర్థాలు ఉండవన్నారు. చెత్త, వ్యర్థాల్లోని వివిధ పదార్థాలను వేరుచేసి బయటకు తరలించడం జరుగుతుందన్నారు. సారవంతమైన మట్టిని రైతులు పొలాల్లో తోలుకునేందుకు ఉపయోగించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, టీడీపీ నాయకులు వక్కలగడ్డ మల్లిఖార్జున్, మాలపాటి వెంకటరెడ్డి, తాళ్లపల్లి సత్యనారాయణ, జవ్వాజి రామాంజులరెడ్డి, కొన్నిరెడ్లు నాలి కొండయ్య, షేక్ చిన్నషెక్షావలి, దారివేముల హర్షితబాబి, దొడ్డ నాగిరెడ్డి పాల్గొన్నారు.

# హిరమండలంలో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిధాన్ దివాస్



హిరమండలం తెలుగు వెలుగు ప్రతినిధి

స్థానిక బిజెపి కార్యాలయంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ కార్యక్రమమును సోమవారం నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో ధర్మారావు లు మాట్లాడుతూ వారి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుకు తీసుకుని వారి చిత్రపటానికి పూలమాలలు వేశారు వీరితోపాటు సీనియర్ నాయకులు ఆసూరి ఉమా మహేశ్వరరావు, నిత్యానంద పాత్రో, రాజు, చిరంజీవి, నారాయణ పాల్గొన్నారు

# ఉచిత వైద్య రక్తదాన కంటి శిబిరాలను విజయవంతం చేయండి

### పోస్టర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్

పాతపట్నం తెలుగు వెలుగు ప్రతినిధి

పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరం, ఉచిత కంటి వైద్య శిబిరం జూలై 1న పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో గల పంచాయితీ కార్యాలయం వద్ద నిర్వహించబడుతుందని, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు,



పట్టణ అధ్యక్షుడు తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్ ను టిడిపి మండల అధ్యక్షులు పైల బాబి, టిడిపి పట్టణ అధ్యక్షులు సైలాడ సతీష్ ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రతి

### ఐఐఐటి సంస్థకు ఎంపికయిన
# దండుగోపాలపురము విద్యార్థిని

సంతబొమ్మాళి తెలుగు వెలుగు ప్రతినిధి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల దండు గోపాలపురము నకు చెందిన విద్యార్థిని చక్క సమజ్ఞ 584 మార్కులు సాధించడంతో ఐఐఐటి నూజివీడు, క్యాంపస్ నందు సీటు సాధించింది. వీరిని ప్రధానోపాధ్యా యులు పిట్ట. గంగన్న, ఉపాధ్యా యులు పాఠశాలలో అభినందిం చారు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యా యులు మాట్లాడుతూ ఐఐఐటీ విద్యాసంస్థ మంచి ప్రఖ్యాత సంస్థ అని అందులో సీట్లు పొందటం గొప్ప విషయమని 2024 లో ఈ అమ్మాయి అక్క చక్క అనిత కూడా ఐఐఐటి సీటు సాధించి శ్రీకాకుళం క్యాంపసు లో చదువుతున్నారు. ఒకే కుటుంబం నుంచి ఇద్దరు అక్కచెల్లెళ్ళు సీట్లు సాధించటం విశేషము. ఈ విద్యార్థిని అక్కడ కూడా మరింత బాగా చదివి పాఠశాలకు, తల్లితండ్రులకు పేరుతేవాలని మంచి స్థాయిలో స్థిరపడాలని లక్ష్మీనారాయణ,నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, శారదాంబ, అన్నాజీరావు, జె శ్రీనివాసరావు, మురళీధర రాజు, రాము, సూర్య ప్రకాష్, ఉమ, శ్రీధరు, విజయలక్ష్మి, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు, మరియు పాఠశాల కమిటీ సభ్యులు విద్యార్థినిని వారి తల్లదండ్రులను అభినందించారు.

### బాడన ఆనందరావు ని పరామర్శించిన వైసిపి సీనియర్ నాయకులు కెళ్ళి జగన్నాయకులు )



సంతబొమ్మాళి తెలుగు వెలుగు ప్రతినిధి సంతబొమ్మాళి గ్రామపంచాయతీ లక్ష్మం పురం బాడన ఆనందరావు ని వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు కెళ్ళి జగన్నాయకులు పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి మండలం ఎంపీపీ ప్రతినిధి మెరుగు అప్పారావు, దీజీపురం సర్పంచ్ ప్రతినిధి మార్పు నాగభూషణ్, టెక్కలి నియోజవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు నక్కెట్ల నరేష్, సంతబొమ్మలు మాజీ ఎంపీటీసీ గంటల రాము, రేయి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

## రహదారులు దారుణం .. అవస్థల ప్రయాణం

త్రిపురాంతకం, : గడిచిన ఐదేళ్లు వైసీపీ పాలకులు రోడ్ల అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యం కారణంగా రహదారులు అధ్వాన గా మారాయి. వీటిపై అవస్థలతో ప్రయాణం చేయా ల్సి వస్తుందని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. కనీసం ప్రధానరోడ్లను కూడా పట్టించుకోకుండా ఐదేళ్లు హామీలకే పరిమితమయ్యారని ప్రజలు అంటున్నారు. ముఖ్యంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో పుల్లలచెరువు - ఎర్రగొండపాలెం రోడ్డు, త్రిపురాంతకం - ఎర్రగొండపాలెం రోడ్డును డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చారే తప్ప వాటిపై కనీసం తట్టెడు మట్టిపోసిన పాపాన పోలేదు. డబుల్ రోడ్డు సంగతి దేవుడెరుగు కనీసం గుంతలు పూడ్చిన వారు కూడా గతంలో లేరు. కొన్ని సార్లు ఆటో డ్రైవర్లు స్వయంగా మట్టిని తెచ్చి గుంతలు పూడ్చుకున్న సందర్భాలు కూడా లేకపోలేదు. నియోజకవర్గ కేంద్రం ఎర్రగొండపాలెంకు వచ్చేందుకు నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డే ఇలా ఉంటే గ్రామాల్లోని లింకురోడ్లు ఎలా ఉంటాయో చెప్పనక్కరలేదు. త్రిపురాంతకం వైపు వెళ్లే రోడ్డు ఎర్రగొండపాలెం ప్రారంభంలోనే గోతులు మయమై వర్షం పడిన సమయాల్లో అధ్వాన్నంగా ఉండేది. దీనిని చూసిన టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు గ్రావెల్ తోలి గుంతలు పూడ్పించారు.

# పంట కాలువలకు కొత్తరూపు



అనకాపల్లి- తెలుగు వెలుగు ప్రతినిధి

ఉపాధి హామీ పథకాన్ని కూటమి ప్రభుత్వం సాధ్యమైనంత మేర సద్వినియోగం చేసుకుంటున్నది. కూలీలకు పనులు కల్పించడమే కాకుండా రైతులకు ఉపయోగపడే పలురకాల పనులు చేయిస్తున్నది. పశువులకు నీడ కోసం గోకులం షెడ్డులు, పశువులకు నీటి కోసం సిమెంటు తొట్టెల నిర్మాణం, మెట్ట భూములకు నీటి కోసం పంటకుంటల తవ్వకం వంటి పనులు చేయించింది. వీటికన్నా ఎంతో ముఖ్యమైనది పంట కాలువల్లో తుప్పలు తొలగించి, పూడిక తీత పనులు చేపట్టడం. జిల్లాలో 361 కిలో మీటర్లమేర పంట కాలువల్లో పూడిక తీయించాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇంతవరకు 307 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. పంట కాలువలకు నీటిని విడుదల చేసేలోపు మిగిలిన పనులు పూర్తవుతాయని డ్వామా అధికారులు చెబుతున్నారు.జిల్లాలో సాగునీటి వనరుల నిర్వహణను గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిన విషయం తెలిసిందే. దీంతో రిజర్వాయర్లు, చెక్‌డ్యాములు, చెరువుల పంట కాలువల్లో పూడిక పేరుకుపోయి, తుప్పలు పెరిగిపోయి నీరు సరిగా ప్రవహించేది కాదు. ఈ కారణంగా ఆయకట్టుకు నీరు సక్రమంగా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉపాధి హామీపథకం కింద అయినా కాలువల్లో పూడికలు తీయించాలన్న రైతుల వినతిని నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ సమస్య ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అయితే అప్పటికే వర్షాకాలం, ఖరీఫ్ సీజన్ మొదలు కావడంతో కాలువల్లో పూడికతీత పనులు చేపట్టడానికి సమయం లేకపోయింది. దీంతో కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశాల మేరకు జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) అధికారులు(అనకాపల్లి-ఆంధ్రజ్యోతి)ఉపాధి హామీ పథకాన్ని కూటమి ప్రభుత్వం సాధ్యమైనంత మేర సద్వినియోగం చేసుకుంటున్నది. కూలీలకు పనులు కల్పించడమే కాకుండా రైతులకు ఉపయోగపడే పలురకాల పనులు చేయిస్తున్నది. పశు వులకు నీడ కోసం గోకులం షెడ్డులు, పశువులకు నీటి కోసం సిమెంటు తొట్టెల నిర్మాణం, మెట్ట భూములకు నీటి కోసం పంటకుంటల తవ్వకం వంటి పనులు చేయించింది. వీటికన్నా ఎంతో ముఖ్యమైనది పంట కాలువల్లో తుప్పలు తొలగించి, పూడిక తీత పనులు చేపట్టడం. జిల్లాలో 361 కిలో మీటర్లమేర పంట కాలువల్లో పూడిక తీయించాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇంతవరకు 307 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. పంట కాలువలకు నీటిని విడుదల చేసేలోపు మిగిలిన పనులు పూర్తవుతాయని డ్వామా అధికారులు చెబుతున్నారు.జిల్లాలో సాగునీటి వనరుల నిర్వహణను గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిన విషయం తెలిసిందే. దీంతో రిజర్వాయర్లు, చెక్‌డ్యాములు, చెరువుల పంట కాలువల్లో పూడిక పేరుకుపోయి, తుప్పలు పెరిగిపోయి నీరు సరిగా ప్రవహించేది కాదు. ఈ కారణంగా ఆయకట్టుకు నీరు సక్రమంగా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉపాధి హామీపథకం కింద అయినా కాలువల్లో పూడికలు తీయించాలన్న రైతుల వినతిని నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ సమస్య ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అయితే అప్పటికే వర్షాకాలం, ఖరీఫ్ సీజన్ మొదలు కావడంతో కాలువల్లో పూడికతీత పనులు చేపట్టడానికి సమయం లేకపోయింది. దీంతో కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశాల మేరకు జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) అధికారులు ఖరీఫ్ వరి సాగు పూర్తయి, కాలువలు ఎండిన తరువాత ఉపాధి హామీ పథకం కింద కూలీలతో తుప్పలు తొలగింపు, పూడికతీత పనులు మొదలుపెట్టారు. జలవనరుల శాఖ అధికారులు ఇచ్చిన జాబితా మేరకు జిల్లాలో 361 కిలోమీటర్ల పొడవున పంట కాలువల్లో తుప్పలు తొలగింపు, పూడిక తీత కోసం 286 పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఈ నెల 15వతేదీ నాటికి 307 కిలోమీటర్ల పొడవున కాలువల్లో పూడికత తీశారు. మిగిలిన పనులు చురుగ్గా సాగుతున్నాయి. రోజూ సుమారు 40 వేల మంది ఉపాధి కూలీలు ఈ పనుల్లో పాల్గొంటున్నట్టు డ్వామా అధికారులు చెబుతున్నారు. పనులు పూర్తయితే కాలువల నుంచి పొలాలకు సాఫీగా నీరు అందుతుందని అన్నదాతలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఖరీఫ్ వరి సాగు పూర్తయి, కాలువలు ఎండిన తరువాత ఉపాధి హామీ పథకం కింద కూలీలతో తుప్పలు తొలగింపు, పూడికతీత పనులు మొదలుపెట్టారు. జలవనరుల శాఖ అధికారులు ఇచ్చిన జాబితా మేరకు జిల్లాలో 361 కిలోమీటర్ల పొడవున పంట కాలువల్లో తుప్పలు తొలగింపు, పూడిక తీత కోసం 286 పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఈ నెల 15వతేదీ నాటికి 307 కిలోమీటర్ల పొడవున కాలువల్లో పూడికత తీశారు. మిగిలిన పనులు చురుగ్గా సాగుతున్నాయి. రోజూ సుమారు 40 వేల మంది ఉపాధి కూలీలు ఈ పనుల్లో పాల్గొంటున్నట్టు డ్వామా అధికారులు చెబుతున్నారు. పనులు పూర్తయితే కాలువల నుంచి పొలాలకు సాఫీగా నీరు అందుతుందని అన్నదాతలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# మోసం గురూ..!

భీమవరం తెలుగు వెలుగు ప్రతినిధి

ప్రజల్లోని ఆత్యాశ, తెలియనితనాన్ని ఆసరాగా తీసుకుని సైబర్ నేరగాళ్ల చెలరేగిపోతున్నారు. అమాయకులను దోచుకుంటున్నారు. రకరకాల మాయమాటలు చెప్పి వారి ద్వారా.. వారి బ్యాంకు ఖాతాల్లోని సొమ్ములను కాజేస్తున్నా రు. ఇలాంటి మోసాలు ఇటీవల కాలంలో బాగా పెరిగాయి. పోలీసు స్టేషన్లలో కొందరు ఫిర్యాదు చేస్తుంటే.. ఎక్కువమంది బయటకు చెబితే తమ పరువే పోతుందని గుట్టుగా ఉంటున్నారు. జరుగుతున్న మోసాలను పత్రికలు, టీవీల ద్వారా నిత్యం చూస్తున్నా, పోలీసులు అవగాహన కల్పిస్తున్నా.. చాలా మందిలో మార్పు రావడం లేదు. ఫలితంగా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుని విలవిల్లాడు తున్నారు. సోషల్ మీడియాలో మనం పెడుతున్న పోస్టుల ఆధారంగా వారు మన మానసిక పరిస్థితిని అంచనా వేస్తున్నారు. మన బ్యాంకు ఖాతాల్లోని నగదును పసిగట్టి నమ్మించి మోసం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఫోన్ చేస్తున్నామంటూ అమాయకులకు, మహిళలకు ఫోన్లు చేసి వారి ద్వారా ఓటీపీని రాబట్టుకుంటున్నారు. అనంతరం టెక్నాలజీని వినియోగించి ఖాతాలోని సొమ్మును దోచుకుంటున్నారు. మీ ఖాతా సమయం పూర్తయ్యిందని, ఓటీపీ చెబితే కేవైసీ చేసి బతికిస్తామంటూ కాజేస్తున్నారుసైబర్ నేరాలు అంటే ఏమిటసైబర్ నేరాల్లో ఎక్కువ బ్యాంకు ఖాతాకు సంబంధించినవే ఉన్నాయి. భీమవరంలో ఇటీవల ఓ రైతు ఖాతా నుంచి పెద్ద మొత్తంలో లాగేశారు. మొబైల్ ఫోన్లకు రకరకాల లింక్‌లను ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వాటికి పంపించి.. అవతలి వారు వాటిని క్లిక్ చేయగానే మన ఖాతాలోని నగదు అవతలి వారి ఖాతాకు మళ్లిపోతోంది. విదేశాల్లో ఉద్యోగాలు ఉన్నాయని, అవతలి వారు తెలియని నెంబర్ల నుంచి ఫోన్ చేస్తున్నారు. అది నమ్మిన కొందరు వారికి వివరాలు చెప్పడంతోపాటు వారు అడిగినట్లు కొంత నగదు పంపిస్తున్నారు. తర్వాత నుంచి ఆ నెంబర్ పని చేయకపోవడంతో మోసపోయామని వారికి అర్థవుతోంది. ఇలాంటి నేరాలు ఏడాదిలో జిల్లాలో 35 వరకు నమోదయ్యాయి. ఇక నమోదు కాని కేసులెన్నో.సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. తెలియని నెంబర్ల ఉండి ఫోన్ కాల్ వస్తే లిఫ్ట్ చేయకూడదు. తెలియక లిఫ్ట్ చేసినా వారికి ఎటువంటి వివరాలను తెలియపరచరాదు. మొబైల్ ఫోన్లకు వచ్చే ఎటువంటి తెలియని లింక్‌లను ఓపెన్ చేయకూడదు. ముఖ్యంగా కొందరు ఫోన్లను పిల్లలకు ఇస్తూ ఉంటారు. వారు తెలియక లింక్‌లను క్లిక్ చేయడంతో ఖాతాలో ఉన్న నగదు అంతా మాయమవుతుంది. పిల్లలు ఆన్‌లైన్‌లో గేముల కోసం తెలియని నెంబర్లకు డబ్బు పంపుతూ ఉంటారు. అవి నకిలీ అకౌంట్లని తెలియక మోసపోతూ ఉంటారు. ముందుగా మన అకౌంట్‌కు కొంత మొత్తం పంపిస్తారు. అనంతరం ఫోన్ చేసి పొరపాటున మీ అకౌంట్‌కు డబ్బులు వచ్చాయని, ఆ డబ్బులను తిరిగి అదే నంబర్‌కు జమచేయాలని కోరతారు. అలా ఫోన్ వస్తే వెంటనే వారికి పోలీస్ స్టేషన్‌కు వచ్చి తమ సొమ్మును తీసుకోమని చెప్పాలని తెలిపారు. ఉద్యోగాల పేరుతో ఎవరైనా ఫోన్ చేసినా, బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పినా అసలు నమ్మరాదు. బ్యాంకు వారు ఎవరూ కస్టమర్లకు ఫోన్ చేసి ఎటువంటి వివరాలను అడగరనేది జగమెరిగిన సత్యం.సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలిఇటవల సైబర్ మోసగాళ్లు బాగా పెరిగారు. వారు చేసే మోసాలకు చాలా మంది అమాయకులు కూరుకుపోతున్నారు. వారి మాయమాటల వల్ల అన్ని వివరాలు వారికి తెలియజేయడంతో వారి పని సులువుగా మారిపోతుంది. అపరిచితులు, అగంతకులు కొత్త నంబర్ల నుంచి ఫోన్ చేస్తే స్పందించకూడదు. బ్యాంకు ఖాతా వివరాలు అసలు చెప్పకూడదు. ఫోన్లకు వచ్చే లింక్‌లను ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయకూడదు. నేరాలు ఎక్కువగా జరగడం వల్ల వారు ఎవరనేది కనిపెట్టడం కష్టతరంగా మారుతుంది. ఇతర రాష్ట్రాల వ్యక్తులే ఇటువంటి నేరాలకు పాల్పడుతున్నారు. వారిపై ప్రత్యేక నిఘా పెట్టాం. అపరిచితులు ఫోన్ చేస్తే వెంటనే దగ్గరలో ఉన్న పోలీసులకు లేదా సైబర్ క్రైం టోల్‌ఫ్రీ నెంబర్ 1930 కు తెలియజేయండి.

# మోడల్ స్కూల్‌లో అనూహ్యంగా ప్రవేశాలు

కె.కోటపాడు, తెలుగు వెలుగు ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించడానికి తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు. గత ఏడాది ప్రైవేటు పాఠశాలల్లో చదివిన పలువురు విద్యార్థులు ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. దీంతో ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నది. ఇందుకు కె.కోటపాడు మండలంలోని పిండ్రంగి మోడల్ ప్రాథమిక పాఠశాల ఒక ఉదాహరణ. గత ఏడాది ప్రాథమిక పాఠశాలగా ఉన్న ఈ స్కూల్లో 32 మంది విద్యార్థులు వుండగా, ఈ ఏడాది ఇంతవరకు 62 మంది విద్యార్థులు వున్నారు. మొత్తం మీద కొత్తగా 35 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో చేరారు. ఈ సందర్భంగా ఎంఈఓ-1 కె.సత్యనారాయణ, ఎంఈఓ -2 డీవీడీ ప్రసాద్ సోమవారం పాఠశాలలో మీడియాతో మాట్లాడుతూ, పిండ్రంగి ప్రాథమిక పాఠశాలలో గత ఏడాది ఒకటో తరగతిలో 14 మంది, రెండో తరగతిలో 8, మూడో తరగతిలో 5, నాలుగో తరగతిలో ఐదుగురితో కలిపి మొత్తం 32 మంది విద్యార్థులు వున్నట్టు చెప్పారు. గత ఏడాది ఐదో తరగతిలో ఒక్కరు కూడా లేరని తెలిపారు. నాలుగు నుంచి ఐదో తరగతికి వచ్చిన ఐదుగురు విద్యార్థులు ఈ ఏడాది రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేరారని, మొత్తం మీద గత ఏడాది చదివిన వారిలో 27 మంది ఈ ఏడాది కూడా కొనసాగుతున్నారని పేర్కొన్నారు. ఇక కొత్తగా ఒకటో తరగతిలో 16 మంది,. రెండో తరగతిలో ఆరుగురు, మూడో తరగతిలో ఆరుగురు, నాలుగో తరగతిలో ఏడుగురు చేరినట్టు చెప్పారు. ఒకటో తరగతిలో చేరిన వారిలో 12 మంది అంగన్‌వాడీ కేంద్రాల నుంచి వచ్చారని, మిగిలిన వారంతా ప్రైవేటు స్కూళ్ల నుంచి వచ్చి చేరారని వారు పేర్కొన్నారు. పాత విద్యార్థులు 27 మంది, కొత్త విద్యార్థులు 35 మంది కలిపి ప్రస్తుతం మొత్తం 62 మంది విద్యార్థులు వున్నారని, వీరికి పాఠాలు బోధించడానికి హెచ్‌ఎంతో కలిపి నలుగురు టీచర్లు వున్నారని తెలిపారు. ఉపాధ్యాయులు గ్రామంలో చదువుకునే పిల్లలు వున్న ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన, వసతులు, ప్రభుత్వ పథకాల వివరించి తల్లిదండ్రులకు వివరించడంతో సానుకూల స్పందన వచ్చిందన్నారు. ఉపాధ్యాయుల కృషితోపాటు



సర్పంచ్ జె.రామలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు ఎన్.గోపి, ఎస్‌ఎంసీ చైర్మన్ బాదిరెడ్డి దేవి, గ్రామస్థుల సహకారంతో మోడల్ స్కూల్‌లో అనూహ్యంగా ప్రవేశాలు పెరిగాయని ఎంఈవోలు చెప్పారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు సోమవారం పాఠశాలను సందర్శించి హెచ్‌ఎం బి.శ్రీరామ్మూర్తి, ఉపాధ్యాయులు కె.బంగారునాయుడు, పోతల నాయుడుబాబు, పి.రమేశ్‌తోపాటు ఎస్‌ఎంసీ చైర్మన్‌ను అభినందించారు.'ప్రైవేటు' నుంచి సుభద్రయ్యపాలెం పాఠశాలలో ఏడుగురు చేరికమండలంలోని సుభద్రయ్యపాలెం పాఠశాలలో ఒకే రోజు ఏడుగురు విద్యార్థులు చేరారు. వీరంతా గత ఏడాది ప్రైవేటు పాఠశాలల్లో చదివిన వారు కావడం గమనార్హం. వాస్తవంగా పాఠశాలలు పునఃప్రారంభం అయ్యేనాటికి ఈ పాఠశాలలో ఒక్క విద్యార్థి కూడా లేదు. దీనిపై ఈ నెల 19వ తేదీన 'ప్రభుత్వ బడులు వెలవెల' శీర్షిన 'ఆంధ్రజ్యోతి'లో కథనం వచ్చిన విషయం తెలిసిందే. దీంతో మండల విద్యా శాఖాధికారులు జూన్ ప్రసాద్, ఎంవీఎస్ మూర్తి సోమవారం సర్పంచ్ (జి.వెంకటాపురం) మేరీ, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో సదుపాయాలు, ప్రభుత్వ పథకాల గురించి వారికి వివరించారు. దీంతో ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న ఏడుగురు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. వీరిలో కూండ్రపు నేహశ్రీ, బండారు సందీప్, పైల దేవిశ్రీ మూడో తరగతిలో చేరగా, బండారు దివ్య, పైల నూకసూర్యదినేశ్, రెడ్డి గంగాభార్గవ్, బంగారు రేష్మిక ఒకటో తరగతిలో చేరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ అర్జీకి సమాధానమివ్వాలి

రాజమహేంద్రవరం తెలుగు వెలుగు ప్రతినిధి

ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ప్రజల నుంచి వచ్చిన ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాధానమివ్వాలని జిల్లా కలెక్టర్, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన పీజీఆర్ఎస్‌లో ఆమె పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. మొత్తం 15 అర్జీలు వచ్చాయని, వాటిలో ఇంజనీరింగ్ విభాగానికి 4, టౌన్ ప్లానింగ్‌కు 4, వార్డు సచివాలయాలకు 4, పబ్లిక్ హెల్త్‌కి ఒకటి, మెప్మాకు రెండు వచ్చాయి. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని అధి కారులను కలెక్టర్ ఆదేశించారు. సోమవారం వచ్చిన అర్జీలు శనివారానికి క్లోజ్ అయ్యేలా ఆయా శాఖల విభాగాధిపతులు చొరవ చూపాలన్నారు. అలాగే వర్షాల వల్ల ఖాళీ స్థలాల్లోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడతారని అటువంటి పరిస్థితుల లేకుండా చూడాలన్నారు. నిర్మాణాలు చేపట్టిన స్థలాలను ఎత్తుచేసుకునేలా యజమానులకు నోటీసులు జారీ చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రటరీ జి.శైలజావల్లి, ఎస్ఈ ఎంసీహెచ్ కోటేశ్వరరావు, ఎంహెచ్‌వో డాక్టర్ వినూత్న తదితరులు పాల్గొన్నారు. జనన, మరణ నమోదు నూరుశాతం జరగాలి:



కలెక్టంరాజమహేంద్రవరం కార్పొరేషన్‌లో జనన, మరణ నమోదు నూరుశాతం జరగాలని కలె క్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. ఈ నెల 20న 'పేరు నమోదు చేయలేదా చచ్చామే శీర్షికన ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. సోమవారం కార్పొరేషన్‌లో పబ్లిక్ హెల్త్ విభాగాన్ని కలెక్టర్ పరిశీలించారు. సిబ్బంది సంఖ్యపై ఆరా తీశారు. రికార్డులను పరిశీలించారు. సర్టిపికెట్ జారీ గడువు వివరాలు తెలుసుకున్నారు. డ్యాష్ బోర్డును పరిశీలించారు. పెండింగ్ అప్లికేషన్లపై ఆరా తీశారు. మరణ ధ్రువపత్రం జారీకి మరణానికి గల కారణాన్ని తప్పక నమోదు చేయాలన్నారు. అత్యంత సరళీకృతంగా ధ్రువీకరణ పత్రాల జారీకి అధికారులు కృషిచేయాలని సూ చించారు. జనన, మరణ ధ్రువపత్రాల కోసం ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదని స్పష్టం చేశారు.

# కోట్లకు కోట్లు అమూలహ పాలు!



కాకినాడ-తెలుగు వెలుగు ప్రతినిధి

అమూల్ కోసం గత జగన్ ప్రభుత్వం అడ్డగోలుగా బరితెగించింది. కోట్లాది ప్రజాధనాన్ని ఆ కంపెనీ పాలు చేసింది. కేవలం తనకు నచ్చని డెయిరీలను ఆర్థికంగా దెబ్బకొట్టడం కోసం ఉమ్మడి తూర్పుగోదా వరి జిల్లాలో అమూల్‌ను నెత్తిన పెట్టుకుంది. ఆ సం స్థకు పాల సేకరణ నుంచి సేకరించిన పాలను నిల్వ చేసే వరకు సర్వం తానే అయి పెట్టుబడి పెట్టింది. ఏకంగా రూ.8.50 కోట్లతో భవనాలు, యంత్రాలను సమకూర్చింది. అమూల్‌కే పాలు పోయాలంటూ పశు వైద్యుల ద్వారా రైతులపై ఒత్తిడి తెచ్చింది. తీరా ప్రభుత్వం మారడంతో ఉమ్మడి జిల్లాలో అమూల్‌కు పాలసేకరణ ఆగిపోయింది. ఆ కంపెనీకి పాలుపోసే నాథుడే లేకపోవడంతో ఇప్పుడు ఆ సంస్థ చేతులెత్తే సింది. అటు కాకినాడ జిల్లా తునిలోని రేఖవానిపాలెం వద్ద అమూల్ కోసం ప్రభుత్వం వెదికిపెట్టిన చిల్లింగ్ సెంటర్ బోర్డును సైతం అమూల్ తిప్పేసింది. ఫలి తంగా ఉమ్మడి జిల్లాలో కోట్లకు కోట్లు వెచ్చించిన బీఎంసీలు పాలు లేక వెక్కిరిస్తున్నాయి. దీంతో అమూల్ కోసం కొనుగోలు చేసిన మిల్క్ కూలింగ్ యంత్రాలు ఎందుకు కొరగాని పరిస్థితి నెలకొన్నాయి.ఎన్ని ఆపసో'పాలో'..పాడి రంగానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పెట్టింది పేరు. ఏటా 15.32 లక్షల మెట్రిక్ టన్నుల వరకు పాల దిగుబడి జరుగుతోంది. ఈ పాలను ఉమ్మడి జిల్లాలో అత్యధికంగా విశాఖ, హెరిటేజ్, విజయ తదితర డెయిరీలు ఈ పాలను కొనుగోలు చేస్తున్నాయి. గత వైసీపీ ప్రభుత్వం హెరిటేజ్‌ను లక్ష్యంగా చేసుకుని కొత్తగా అమూల్ డెయిరీని రంగంలోకి దించింది. ఆ కంపెనీకి పాల సేకరణ నిలిపివే సేలా అమూల్‌కు ఉమ్మడి జిల్లాలో అడ్డగోలుగా సహ కరించింది. అమూల్‌ను నెత్తిన పెట్టుకుని కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల్లో పశుసంవర్ధకశా ఖను రంగంలోకి దించింది. విశాఖ, హెరిటేజ్‌లకు పాలసేకరణ బాగా జరుగుతున్న ప్రాంతాల్లో అమూ ల్‌కు పాల సేకరణ భారీగా ఉండేలా పశుసంవర్థక శాఖ అధికారులను వాడుకుంది. ఇందుకోసం రైతు భరోసా కేంద్రాల్లో అమూల్‌కు పాల సేకరణ ఏర్పాట్లు చేసింది. ఉమ్మడి జిల్లాలో 2వేలకు పైగా ఆర్బీకేల్లో పాలసేకరణ జరిగేలా రైతులపై ఒత్తిడి తెచ్చింది. అమూల్‌కే పాలు సరఫరా చేయకపోతే సంక్షేమ పథకాల్లో కోత తప్పదనే హెచ్చరికలు పంపింది. ఇలా ఒక్కో ఆర్బీకే పరిధిలో ఏఎంసీల ద్వారా రోజుకు 160 లీటర్ల వరకు పాల సేకరణ జరిగేలా రైతులను ఒప్పించింది. పాల సేకరణ పక్కాగా ఉండేలా కాకి నాడ జిల్లాలో 200 మహిళా డెయిరీ సహకార సం ఘాలను ఏర్పాటుచేశారు. కోనసీమ జిల్లాలో 200, తూర్పుగోదావరి జిల్లాలో 154 సంఘాలను అధికారు లు సిద్ధంచేశారు. ఇలా ఉమ్మడి జిల్లాలో ఆయా గ్రా మాల్లో సేకరించిన పాలను నిల్వచేసేందుకు వీలుగా మండలాల్లో పాలసేకరణ కేంద్రాలను ఏర్పాటు చేశా రు. ఒక్కో కేంద్రంలో 2 వేల లీటర్ల పాల సామర్థ్యం ఉండేలా చూశారు. ఇందుకోసం ప్రభుత్వం ఒక్కో కేం ద్రానికి ప్రభుత్వం అప్పట్లో రూ.1.50 లక్షల విలువైన కంప్యూటర్, యూపీఎస్, ఇన్వర్టర్, ప్రింటర్, పాల విశ్లేషణ యంత్రం, నాలుగు క్యాన్లు, కొలతల స్కేల్ వం టి 11 రకాల సామగ్రిని కోట్ల ఖర్చుతో అందించింది.కోట్లకు కోట్లు అమూల్'పాలు'మండలాల్లో సేకరించిన పాలను ఒకేచోటకు చేర్చ డానికి వీలుగా బల్క్‌మిల్క్ కూలింగ్(బీఎంసీ) సెంట ర్లను సైతం అప్పట్లో జగన్ ప్రభుత్వమే అమూల్ కోసం నిర్మించింది. వీటికి స్థలాలు లేకపోతే ఆగమే ఘాలపై సేకరించింది. కాకినాడ జిల్లాలో నేమాం, రేఖవానిపాలెం, గంగనాపల్లి, పనసపాడులో బీఎంసీల ను నిర్మించింది. ఒక్కో భవనం నిర్మాణం, అందులో శీతలీకరణ యంత్రాలకు కలిపి రూ.18 లక్షల వరకు ఖజానా నుంచి వ్యయం చేసింది. కోనసీమ జిల్లాలో అమలాపురం, గోపాలపురం, వాడపల్లి, రాయవరం, జెడ్.మేడపాడులో మొత్తం ఐదు, తూర్పుగోదావరి జి ల్లాలో కోరుకొండలోని జగన్ సర్కారు అధికారంలో ఉన్నంతవరకు అమూల్‌కు పాల సేకరణకు పెద్దగా ఢోకా రాలేదు. అధికారుల ఒత్తిడితో పాల సేకరణ సజావుగానే సా గింది. గతేడాది ప్రభుత్వం మారడంతో మొత్తం రివ ర్స్ అయింది. అమూల్‌ను నెత్తిన పెట్టుకున్న అధికా రులు ప్రభుత్వం మారాక చేతులెత్తేశారు. దీంతో అమూల్‌కు పాలసేకరణ పడిపోయింది. ఏంఎంసీలు, బీఎంసీల నిర్వహణ కష్టసాధ్యంగా మారడంతో వీటిని కొన్నినెలలుగా అమూల్ వదిలించేసుకుంది. అటు పాలసేకరణ లేక బీఎంసీలు, అందులోని యంత్రాలు సైతం తప్పుపట్టిపోయిన పరిస్థితి నెలకొంది. మరో పక్క తమ కోసం ఖర్చంతా రాష్ట్రప్రభుత్వమే భరించ డంతో తమకు ఆర్థికంగా పోయిందేం లేదన్న కారణం తో అమూల్ సైతం ఎక్కడికక్కడ చడీచప్పుడు లేకుం డా బిచాణా ఎత్తేసింది. ఫలితంగా ప్రస్తుతం బీఎం సీలు ఇక ఉమ్మడి జిల్లాలో అమూల్ కోసం 968 బల్క్‌మిల్క్ కూలింగ్ సెంటర్లను ఏర్పాటుచేయాలని జగన్ ప్రభుత్వం నిర్ణయించింది. తొలిదశలో 68 సెం టర్ల నిర్మాణం చేపట్టింది. స్థలాల సమస్య, నిధుల కొరతతో మిగిలినవి ముందుకు కదల్లేదు. లేదంటే వందకోట్లకుపైగానే ప్రజాధనం అమూల్ పాలయ్యేవి.అందరికీ ఉపయోగపడేలా..అమూల్‌కు పాలుపోయడానికి రైతులు ఆసక్తి చూపకపోవడం, గత వైసీపీ ప్రభుత్వ అడ్డగోలు సహకారం లేకపోవడంతో ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో బీఎంసీలు మూలనపడ్డ పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో కోట్లు వెచ్చించి నిర్మించిన భవనాలు, యంత్రాలను దారికి తెచ్చేలా ప్రస్తుత ప్రభుత్వం దృష్టిసారించింది. అందులో భాగంగా అమూల్ కోసమే నిర్మించిన వీటిని ఇకపై అందరికీ ఉపయోగపడేలా తీర్చిదిద్దడానికి కసరత్తు చేస్తోంది. ముందుగా ఉమ్మడి జిల్లాలోని బీఎంసీలకు టెండర్లు పిలిచి వీటిని ఆసక్తి ఉన్న డెయిరీలకు అప్పగించాలని నిర్ణయించింది. టెండర్లలో పాల్గొన్న కంపెనీలు నామమాత్రపు నెలవారీ రుసుముతో వీటిని దక్కించుకుని పాలసేకరణ పెంచుకునేలా ప్రభుత్వం విదివిధానాలు రూపొందించింది.



# సెంచరీ తర్వాత పంత్ స్పెషల్ సెలబ్రేషన్.. ఈ గురించి తెలుసా?

లీడ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో భారత వికెట్ కీపర్, బ్యాటర్ రిషభ్ పంత్ సెంచరీ నమోదు చేశాడు. ఈ క్రమంలో పంత్ చేసిన సెంచరీ సెలబ్రేషన్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఏంటా సెలబ్రేషన్, దాని వెనుక కథేంటో చూద్దాంఇదే టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో శతకం సాధించిన తర్వాత పంత్ సోమర్‌సాల్ట్ చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ తర్వాత కూడా అలానే చేస్తాడేమో అనుకున్నారంతా. గ్లవ్, హెల్మెట్ తీసి రెడీ అయ్యేలా కనిపించాడు. మైదానంలో ఉన్న దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ కూడా ఇదే కోరాడు. కానీ పంత్ అలా చేయలేదు. చూపుడు వేలు, బొటన వేలిని కలిపి సున్నాలా చూసి అందులోంచి చూశాడు.ఇదేదో సరదాగా చూశాడు అనుకుంటే పొరపాటే. ఎందుకంటే ఇది స్పోర్ట్స్‌లో ఇది ఫేమస్ సెలబ్రేషన్.

దీనిని 'డెలీ అలీ సెలబ్రేషన్' అంటారు. ప్రముఖ సాకర్ ప్లేయర్ డెలీ అలీ ( ఏడేళ్ల క్రితం చేసుకున్న గోల్ ఉత్సవం అది. టోటెన్‌హమ్ హాట్‌స్పర్ సాకర్ జట్టుకు చెందిన డెలీ ఆగస్టు 2018లో న్యూక్యాజిల్‌తో జరిగిన మ్యాచ్‌లో గోల్ చేశాక ఈ స్పెషల్ సెలబ్రేషన్ చేసుకున్నాడు. దీనికి ఓకే అని అర్థమటఅప్పట్లో ఈ సంబరం పెద్ద సెన్సేషన్ అయింది. చాలామంది అలా వేలిని మడిచి కళ్ల ముందు పెట్టుకుని చూడటానికి ట్రెండ్‌లా చేశారు. సోషల్ మీడియాలో ఫొటోలు, వీడియోలను షేర్ చేశారు. ఆ తర్వాత ఈ ట్రెండ్ తగ్గుముఖం పట్టి ఇప్పుడు పెద్దగా కనిపించడం లేదు. అయితే ఇప్పుడు రిషభ్ పంత్ మళ్లీ ఆ సెలబ్రేషన్ చేయడంతో మరోసారి 'డెలీ అలీ' ఉత్సవం బయటకు వచ్చింది. పంత్ ఇలా డెలీ అలీని ఎందుకు అనుసరించాడో మరి!



# బౌలర్లపైనే భారం.. ఇంగ్లాండ్ 21/0.. నాలుగో రోజు ముగిసిన ఆట

%లీడ్స్: ఇంగ్లాండ్, భారత్ మధ్య జరుగుతున్న తొలి టెస్టులో నాలుగో రోజు ఆట ముగిసింది. రెండో ఇన్నింగ్స్‌లో 90/2తో ఆటను ప్రారంభించిన టీమ్‌ఇండియా364 పరుగులకు ఆలౌటైంది. ఈ క్రమంలోనే తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో (6 పరుగులు) కలుపుకొని ఇంగ్లాండ్‌కు 371 పరుగుల టార్గెట్‌ను నిర్దేశించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌ను మొదలుపెట్టిన ఇంగ్లాండ్ ఆట ముగిసేసరికి 21/0 స్కోరుతో నిలిచింది. ఇంగ్లాండ్ విజయానికి ఇంకా 350 పరుగులు అవసరం. ఇంకా రోజు ఆట మిగిలి ఉండటంతో మ్యాచ్ ఫలితం తేలే అవకాశాలే ఎక్కువ. బౌలర్లు సమష్టిగా రాణించడంపైనే టీమ్‌ఇండియా విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి31 పరుగులు.. ఆరు వికెటుకేఎల్ రాహుల్ (137బీ 247 బంతుల్లో 18 ఫోర్లు), రిషభ్ పంత్ (118బీ 140 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్స్‌లు) సెంచరీలు బాదడంతో నాలుగో రోజు రెండో సెషన్ ముగిసేసరికి భారత్ 298/4తో నిలిచి భారీ స్కోరు చేసేలా కనిపించింది. కానీ, తొలి ఇన్నింగ్స్ మాదిరిగానే ఆఖర్లో వరుసగా వికెట్లు కోల్పోయింది. 31 పరుగుల వ్యవధిలో ఆరు వికెట్లు చేజార్చుకుని తక్కువ స్కోరుకే ఆలౌటైంది. జట్టు స్కోరు 333 పరుగుల వద్ద కేఎల్ రాహుల్ ఐదో వికెట్‌గా వెనుదిరిగాడు. అక్కడి నుంచి వికెట్లు టపాటపా పడ్డాయి. ఆ వెంటనే కరుణ్ నాయర్ (20) పెవిలియన్ చేరాడు. అయితే క్రీజ్‌లో ఓవైపు రవీంద్ర జడేజా(25లి) ఉండటంతో భారత్ స్కోరు 400 పరుగులు చేస్తుందని అంతా భావించారు. కానీ, శార్దూల్ ఠాకూర్ (4), సిరాజ్ (0), బుమ్రా (0)లను జోష్ టంగ్ ఒకే ఓవర్‌లో ఔట్ చేసి దెబ్బ కొట్టాడు. ప్రసిద్ధ్ కృష్ణ పరుగులేమీ చేయకపోయినా 11 బంతులు ఎదుర్కొని జడేజాకు తోడుగా నిలిచాడు. దీంతో ఆఖర్లో జడ్డూ బ్యాట్‌ను ఝుళిపించేందుకు ప్రయత్నించాడు. అయితే, ప్రసిద్ధ్ ఆఖరి వికెట్‌గా వెనుదిరిగడంతో భారత్ ఇన్నింగ్స్ ముగిసింది. ఇంగ్లాండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్ 3, జోష్ టంగ్ 3, బషీర్ 2.. క్రిస్ వోక్స్, బెన్ స్టోక్స్ ఒక్కో వికెట్ పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 471, ఇంగ్లాండ్ 465 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే.ఇంగ్లాండ్‌లో తొలి భారత బ్యాటర్‌గతొలి ఇన్నింగ్స్‌లో 146 బంతుల్లో సెంచరీ చేసిన పంత్ . రెండో ఇన్నింగ్స్‌లో 130 బంతుల్లోనే మూడంకెల స్కోరు అందుకున్నాడు. ఈ క్రమంలోనే ఇంగ్లాండ్‌లో ఒకే టెస్టులో రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీ చేసిన తొలి భారత ఆటగాడిగా పంత్ రికార్డు సృష్టించాడు. అంతేకాదు ఒకే మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో శతకం బాదిన రెండో వికెట్‌కీపర్‌గా నిలిచాడు. అంతకుముందు ఆండీ ఫ్లవర్ (జింబాబ్వే).. 2001లో సౌతాఫ్రికాపై (142, 199లి) ఈ ఫీట్ సాధించాడు.



# రో-కో శకం నుంచి జై-శు శకంలోకి

%ఇంటర్నెట్ డెస్క్: టీమ్‌ఇండియా దిగ్గజ బ్యాటర్లు రోహిత్ శర్మ విరాట్ కోహ్లీ ఇటీవలే తమ టెస్ట్ కెరీర్‌కు ఒకరి తర్వాత మరొకరు కొన్ని రోజుల వ్యవధిలోనే వీడ్కోలు పలికారు. తర్వాత భారత సెలక్టర్లు యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం గిల్ సేన ఇంగ్లాండ్ టూర్‌లో ఉంది. లీడ్స్‌లోని హెడింగ్లీ మైదానంలో శుక్రవారం నుంచి తొలి టెస్ట్ మ్యాచ్ ప్రారంభమైంది. మొదటిరోజు ఆట ముగిసే సమయానికి టీమ్‌ఇండియా 359/3 స్కోరుతో పటిష్ట స్థితిలో ఉంది.ఓపెనర్‌గా వచ్చిన జైస్వాల్ 159 బంతులు ఎదుర్కొని 101 పరుగులు చేశాడు. ఇందులో 16 ఫోర్లు, 1 సిక్స్ ఉన్నాయి. ఇక నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా తన తొలి మ్యాచ్‌లోనే సెంచరీతో అలరించాడు. 175 బంతుల్లో 127 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. గిల్ కూడా ఇప్పటివరకు తన ఇన్నింగ్స్‌లో 16 ఫోర్లు 1 సిక్స్ బాదాడు. ఈ నేపథ్యంలో క్రికెట్ అభిమానులు సోషల్ మీడియా వేదికగా తమ ఆనందాన్ని పంచుకుంటున్నారు. టెస్ట్ క్రికెట్‌లో టీమ్‌ఇండియా ప్రయాణం.. రో-కో (రోహిత్ శర్మ, కోహ్లీ) శకం నుంచి... జై-శు (జైస్వాల్, శుభ్‌మన్ గిల్) శకంలోకి చేరుకుందంటూ పోస్టులు పెడుతున్నారు. మొదటిరోజు ఆటలో భాగంగా హ్యాండ్స్ క్రాంప్స్‌నకు గురైన జైస్వాల్‌కు ఫిజియో సపర్యలు చేస్తుంటే.. శుభ్‌మన్ గిల్ స్వయంగా తన చేతులతో అరటిపండు తినిపిస్తున్న ఫొటోను షేర్ చేసుకుంటున్నారు. మొదటిరోజు ఆటలో సత్తా చాటిన టీమ్‌ఇండియా.. రెండోరోజూ అదే రీతిలో రాణించాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఇంగ్లండ్ టూర్‌లో టీమ్‌ఇండియా విజయంతో శుభారంభం చేయాలని ఆకాంక్షిస్తున్నారు.



## పంజాబ్ కింగ్స్ కెప్టెన్.. శ్రేయస్ అయ్యర్ రికార్డు సృష్టిస్తాడా?

%ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎలప్రారంభంలో పంజాబ్ కింగ్స్ మీద పెద్దగా అంచనాల్లేవు. కారణం.. అది ఇంత వరకు ఒక్కసారి కూడా కప్పు కొట్టలేకపోవడం! ఆ జట్టు చివరిసారిగా 2014లో ప్లేఆఫ్స్ ఆడింది. అప్పుడు ఫైనల్స్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ ) చేతిలో ఓటమి పాలైంది. మళ్లీ అనూహ్యంగా 11 సంవత్సరాల తర్వాత శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో ఫైనల్‌కు చేరుకుంది. పంజాబ్ సేన ప్రస్తుతం ట్రోఫీకి అడుగు దూరంలో ఉందిగత సీజన్‌లోనూ..శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో గత సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ ఐపీఎల్ ట్రోఫీని కైవసం చేసుకుంది. 2024 సీజన్ మొత్తం భీకర ఫామ్‌లో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్ మీద 8 వికెట్ల తేడాతో కోల్‌కతా నైట్ రైడర్స్ గెలిచింది. బరిలో దిగితే 200 పరుగులు గ్యారంటీ అన్నట్లుగా మిగతా అన్ని మ్యాచుల్లో హైదరాబాద్ జట్టు బ్యాటింగ్ చేసింది. అలాంటి టీమ్‌ను ఫైనల్‌లో కేవలం 113 పరుగులకే (18.3 ఓవర్లు) పరిమితం చేయడంలో కెప్టెన్‌గా శ్రేయస్ వ్యూహాలు ఫలించాయి. తర్వాత ఛేదనకు దిగిన కోల్‌కతా నైట్‌రైడర్స్ 10.3 ఓవర్లలో కేవలం 2 వికెట్లు నష్టపోయి 114 పరుగులు చేసి ఐపీఎల్ ట్రోఫీని కైవసం చేసుకుంది. అంతా సన్‌రైజర్స్‌దే టైటిల్ అనుకుంటున్న వేళ, అందరికీ షాక్ ఇస్తూ కోల్‌కతా నైట్ రైడర్స్‌ను శ్రేయస్ అయ్యర్ విజేతగా నిలిపాడు. కానీ అనూహ్యంగా 2025 మెగా వేలంలో కోల్‌కతా.. శ్రేయస్‌ను రిటైన్ చేసుకోకుండా వదిలేసుకుంది. ఇదే అద్భుత అవకాశంగా పంజాబ్ కింగ్స్ శ్రేయస్‌ను 26.75 కోట్ల భారీ మొత్తాన్ని వెచ్చించి సొంతం చేసుకుంది.దిల్లీ క్యాపిటల్స్‌ను కూడా...అంతకు ముందు 2020లో శ్రేయస్ దిల్లీ క్యాపిటల్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తూ ఫైనల్‌కు తీసుకెళ్లాడు.



# హెడింగ్లీలో టీమ్‌ఇండియా రికార్డ్ ఎలా ఉందంటే?

%ఇంటర్నెట్ డెస్క్: ఇంగ్లండ్, టీమ్‌ఇండియా మధ్య జూన్ 20 నుంచి అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. మొదటి మ్యాచ్ లీడ్స్‌లోని హెడింగ్లీ వేదికగా జరగనుంది. భారత్ ఈ వేదికలో చాలా తక్కువ మ్యాచ్‌లు ఆడింది. ఇప్పటి వరకు ఇక్కడ ఏడు మ్యాచ్‌ల్లో టీమ్‌ఇండియా, ఇంగ్లండ్ తలపడితే కేవలం రెండుసార్లు మాత్రమే భారతజట్టు విజయం సాధించింది. ఓ మ్యాచ్ డ్రా చేసుకుంది. హెడింగ్లీలో టీమ్‌ఇండియా చివరి సారి 22 ఆగస్టు 2002లో ఇన్నింగ్స్ 46 పరుగుల తేడాతో విజయం సాధించింది. అంతకు ముందు 19 జూన్ 1986లో 279 పరుగుల తేడాతో గెలిచింది. హెడింగ్లీ వేదికగా ఇంగ్లండ్, టీమ్‌ఇండియా మొదటి సారి 5 జూన్ 1952లో తలపడితే, చివరిసారి 25 ఆగస్టు 2021లో పోటీపడ్డాయి.గంగూలీ సారథ్యంలో..2002లో ఆగస్టు 22 నుంచి 26 మధ్య సౌరభ్ గంగూలీ కెప్టెన్సీలో భారత సేన ఈ మైదానంలో ఇంగ్లండ్‌తో తలపడింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియా తన మొదటి ఇన్నింగ్స్‌ను 628/8 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. సచిన్ తెందుల్కం193, రాహుల్ ద్రవిడ్) 148, సౌరభ్ గంగూలీ 128 పరుగులు చేశారు. ఓపెనర్ సంజయ్ బంగర్ 68 రన్స్ సాధించాడు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లండ్ 273 పరుగులకే ఆలౌటైంది. టీమ్‌ఇండియా బౌలర్లలో అనిల్ కుంబ్లే హర్భజన్ సింగ్‌తలో 3, జహీర్ ఖాన్ (అజిత్ అగార్కర్ చెరో 2 వికెట్లు తీసుకున్నారు. ఫాలో ఆన్ ఆడిన ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 309 పరుగులకు ఆలౌటైంది. అనిల్‌కుంబ్లే 4, సంజయ్ బంగర్ 2, జహీర్ ఖాన్, అజిత్ అగార్కర్, హర్భజన్ సింగ్ తలో వికెట్ తీసుకున్నారు. ఈ మ్యాచ్‌లో భారత్, ఇంగ్లండ్‌పై ఇన్నింగ్స్, 46 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా రాహుల్ ద్రవిడ్ నిలిచాడు. విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో.. 2021 ఆగస్టు 25 నుంచి 28 మధ్య విరాట్ కోహ్లీ ( కెప్టెన్సీలో టీమ్‌ఇండియా లీడ్స్‌లో ఇంగ్లండ్‌తో టెస్ట్ మ్యాచ్ ఆడింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 78 పరుగులకే కుప్పకూలింది. రోహిత్ శర్మ ( 19 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. తర్వాత బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లండ్ 432 పరుగులకు ఆలౌటైంది. మొదటి ఇన్నింగ్స్‌లో జోరూట్ 121 పరుగులు చేశాడు. తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో ఛతేశ్వర్ పుజారా 91, రోహిత్ శర్మ 59, విరాట్ కోహ్లీ 55 పరుగులు చేశారు. భారత్ 278 పరుగులకు ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా ఇన్నింగ్స్ 76 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది.

# తగ్గింది రెమ్యూనరేషనే.. ఛాన్సులు కాదు



ఇక తాజాగా వచ్చిన కుబేరా సినిమాకు రష్మికకు నిర్మాతలు రూ. 4 కోట్లు మాత్రమే చెల్లించారట.ఇండస్ట్రీలో ఒక్కోసారి ఒక్కొక్కరి టైమ్ నడుస్తూ ఉంటుంది. కొన్నిసార్లు కొందరు లైమ్ లైట్ లో ఉంటే, ఇంకొన్ని సార్లు వేరే కొందరు లైమ్ లైట్ లో ఉంటారు. ప్రస్తుతం నేషనల్ క్రష్ రష్మిక అలాంటి లైమ్ లైట్ లోనే ఉంది. భాషతో సంబంధం లేకుండా ప్రతీ ఇండస్ట్రీలోనూ సినిమాలు చేస్తూ కెరీర్ ను ముందుకు తీసుకెళ్తూ వార్తల్లో నిలుస్తూ ఉంది రష్మిక .అయితే రష్మిక కేవలం తన సినిమాల విషయాల్లోనే కాదు, మరికొన్ని విషయాల్లో కూడా వార్తల్లో నిలుస్తోంది. మరీ ముఖ్యంగా ఈ మధ్య రష్మిక రెమ్యూనరేషన్ గురించి సోషల్ మీడియాలో ఎక్కువ వార్తలు వినిపిస్తున్నాయి. పుష్ప2 సినిమా కోసం రూ.10 కోట్లు ఛార్జ్ చేసిన రష్మిక రీసెంట్ గా చేస్తున్న సినిమాలకు తన పారితోషికాన్ని చాలా తక్కువ చేసిందిఛావా సినిమా కోసం రష్మిక రూ.4 కోట్లు తీసుకుంటే, తర్వాత సల్మాన్ ఖాన్ తో కలిసి చేసిన సికందర్ సినిమాకు రూ.5 కోట్లు ఛార్జ్ చేసింది. ఇక తాజాగా వచ్చిన కుబేరా సినిమాకు రష్మికకు నిర్మాతలు రూ. 4 కోట్లు మాత్రమే చెల్లించారట. అంటే పుష్ప2 రెమ్యూనరేషన్ తో పోలిస్తే ఇప్పుడు కుబేరాకు రష్మిక పారితోషికం సుమారు 60% తగ్గింది. ఈ వార్త ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోందిఅయితే రెమ్యూనరేషన్ తగ్గినప్పటికీ రష్మికకు ఆఫర్లు మాత్రం ఏం తగ్గడం లేదు. రష్మిక ప్రస్తుతం థామా, ది గర్ల్‌ఫ్రెండ్ సినిమాల్లో నటిస్తోంది. ఈ రెండు సినిమాలూ ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నాయి. రెమ్యూనరేషన్ తగ్గిందని రష్మికకు కెరీర్లో బెస్ట్ రోల్స్ రావడం మాత్రం ఆగలేదు.అయితే రష్మిక విషయంలో ఈ రెమ్యూనరేషన్ అనేది పెద్ద సమస్యే కాదని అర్థమవుతుంది.

# పెళ్లయ్యాక అవకాశాలే కరువయ్యాయి

తనకు పెళ్లయ్యాక పెద్దగా ఆఫర్లు రాలేదని, పర్సనల్ లైఫ్ లో పెళ్లి, పిల్లలు లాంటి మైల్ స్టోన్స్ తర్వాత హీరోయిన్లు రెగ్యులర్ గా ఎదుర్కొంటున్న ఛాలెంజెస్ గురించి అదితి మాట్లాడింది.%అదితి రావు హైదరి పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు. సమ్మోహనం, చెలియా లాంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు కూడా బాగానే దగ్గరైంది. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో సినిమాలు చేస్తున్న అదితి రావు హైదరి కెరీర్లో ప్రస్తుతం సినీ ఆఫర్లు కరువయ్యాయి. ఒకప్పుడు వరుస సినిమాలతో బిజీగా ఉన్న అదితి ఇప్పుడు చేతిలో పెద్దగా ఆఫర్లు లేక ఖాళీగా ఉంటోంది.గత కొన్నేళ్లుగా సినీ హీరో సిద్ధార్థ్ తో ప్రేమాయణంను నడిపించిన అదితి, గతేడాది అతన్ని పెళ్లి చేసుకుని మరోసారి పెళ్లి జీవితంలోకి ఎంటరైంది. సిద్ధార్థ్ ను పెళ్లి చేసుకున్న తర్వాత తన కెరీర్ ఎలా ఉందనే విషయాన్ని అదితి వెల్లడించింది. రీసెంట్ గా జరిగిన ఓ ఇంటరాక్షన్ లో భాగంగా అదితి తన కెరీర్ గురించి మాట్లాడి హాట్ టాపిక్ గా మారిందితనకు పెళ్లయ్యాక పెద్దగా ఆఫర్లు రాలేదని, పర్సనల్ లైఫ్ లో పెళ్లి, పిల్లలు లాంటి మైల్ స్టోన్స్ తర్వాత హీరోయిన్లు రెగ్యులర్ గా ఎదుర్కొంటున్న ఛాలెంజెస్ గురించి అదితి మాట్లాడింది. అదితికి అందానికి అందం, టాలెంట్ కు టాలెంట్, భారీ సంఖ్యలో ఫ్యాన్స్ ఉన్నప్పటికీ పెళ్లి తర్వాత తనకు ఆఫర్లు రాకపోవడమేంటని అందరూ ఆశ్చర్యపోతున్నారుఅయితే అదితి అవకాశాలపై మాట్లాడటం ఇదేం మొదటిసారి కాదు, గతంలో కూడా ఓ సారి అదితి ఈ విషయంపై మాట్లాడింది. కాకపోతే అప్పుడు హీరామండి సినిమాలో తన పాత్రకు వచ్చిన గుర్తింపు చూశాక వరుస అవకాశాలు క్యూ కడతాయనుకుంటే అసలు ఆఫర్లే కరువయ్యాయని కామెంట్ చేసింది.





# యోగా ఫోజ్ చూపు తిప్పనివ్వని ఇషా

మోడల్‌గా కెరీర్‌ను ప్రారంభించి పలు అందాల పోటీల్లో గెలిచిన ముద్దుగుమ్మ ఈషా గుప్తా బాలీవుడ్‌లో పలు సినిమాల్లో నటించి మెప్పించిందిమోడల్‌గా కెరీర్‌ను ప్రారంభించి పలు అందాల పోటీల్లో గెలిచిన ముద్దుగుమ్మ ఈషా గుప్తా బాలీవుడ్‌లో పలు సినిమాల్లో నటించి మెప్పించింది. ఈ అమ్మడు సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోలు, వీడియోల కారణంగా ఫాలోవర్స్ సంఖ్య విపరీతంగా పెరిగింది. ప్రస్తుతం ఈమెను ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అయ్యే వారి సంఖ్య దాదాపుగా రెండు కోట్ల అనే విషయం తెల్సిందే. తన ఫాలోవర్స్‌కు ఎప్పటికప్పుడు కన్నుల విందు చేయడం కోసం, వినోదాన్ని పంచడం కోసం తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు, తన వ్యక్తిగత విషయాలను పంచుకుంటూ ఉందిసోషల్ మీడియాలో తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షించాయి. నేడు యోగా దినోత్సవం నేపథ్యంలో ప్రత్యేకమైన పోస్ట్‌ను ఈషా షేర్ చేసింది. ఈషా చేతులపై తన బాడీ మొత్తం వెయిట్ ఆపుతున్న ఈ ఫోటో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. సాధారణంగా చేతుల మీద అలా బాడీని ఆపడం అంటే మామూలు విషయం కాదు. ఎంతో ట్రైనింగ్, ఎంతో శ్రమ చేసి ఉంటే తప్ప అలా సాధ్యం కాదు. ముద్దుగుమ్మ ఈషా రెబ్బ సుదీర్ఘ కాలంలో యోగా ప్రాక్టీస్ చేస్తున్న నేపథ్యంలోనే ఇలా చేతులపై మొత్తం బాడీని బ్యాలెన్స్ చేసి ఉంటుందని పలువురు కామెంట్ చేస్తున్నారు. హీరోయిన్స్ లో అతి కొద్ది మంది మాత్రమే ఇలా బ్యాలన్స్ చేయగలరు అని కొందరు కామెంట్ చేస్తున్నారు.యోగా చేస్తున్న సమయంలో ఈషా గుప్తా వేసుకుని ఉన్న ఔట్ ఫిట్ విషయంలో కొందరు విమర్శలు చేస్తూ ఉంటే కొందరు మాత్రం ఆమె అందాల ఆరబోతకు ఫిదా అవుతున్నారు. కనీసం చూపు తిప్పనివ్వడం లేదు అంటూ అభిమానులతో ప్రశంసలు అందుకుంటుంది. తాజాగా ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత యోగా ఆసనం ఫోటోలు అన్ని సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ మీద తెగ వైరల్ అవుతున్నాయి. యోగా డే సందర్భంగా ఎంతో మంది హీరోయిన్స్ ఇలా యోగాసనాలు వేసి మరీ తమ యొక్క మద్దతును తెలియజేస్తూ ఉన్నారు. ఈషా గుప్తా సైతం ఇలా తన యొక్క యోగా ఫోజ్ ను షేర్ చేయడం ద్వారా యోగా వల్ల ఉపయోగాలను చెప్పకనే చెప్పింది.1985లో జన్మించిన ఈషా గుప్తా ఫెమినా మిస్ ఇండియా ఇంటర్నేషనల్

# కన్నప్ప మేకింగ్ వీడియో చూశారా..?

మంచు విష్ణు నటిస్తూ నిర్మిస్తున్న కన్నప్ప సినిమా మరో వారం రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.%మంచు విష్ణు నటిస్తూ నిర్మిస్తున్న కన్నప్ప సినిమా మరో వారం రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాను ముఖేష్ కుమార్ సింగ్ డైరెక్ట్ చేశారు. సినిమాలో అక్షయ్ కుమార్, ప్రభాస్, శరత్ కుమార్, మోహన్ లాల్, మోహన్ బాబు వంటి స్టార్స్ అంతా కూడా భాగం అయ్యారు. ఇప్పటికే సినిమా నుంచి వచ్చిన సాంగ్స్, టీజర్, ట్రైలర్ ఆస్క్తి పెంచగా లెటెస్ట్ గా సినిమా నుంచి ఒక మేకింగ్ వీడియోని రిలీజ్ చేశారు మేకర్స్.కన్నప్ప సినిమాకు చిత్ర యూనిట్ పెట్టిన ఎఫర్ట్ అంతా కూడా కనిపిస్తుంది. ముఖ్యంగా ఫారిన్ లో చేసిన షూట్ ఇంకా సినిమాలో మిగతా స్టార్స్ ఇచ్చిన కాంట్రిబ్యూషన్ చూపించారు. మంచు విష్ణు కన్నప్ప సినిమాలో ప్రభాస్ రుద్ర పాత్రలో నటించాడు. మేకింగ్ వీడియోలో ప్రభాస్ తో మంచు విష్ణు సరదా సంభాషణలు చూపించారు. మేకింగ్ వీడియో చూస్తుంటేనే సినిమా కోసం యూనిట్ ఎంత కష్టపడ్డారు అన్నది తెలుస్తుంది.మంచు విష్ణు ఈ సినిమా కోసం చాలా ఫోకస్ తో పనిచేశాడు. సినిమా మొదలైనప్పటి నుంచి రిలీజ్ ప్రమోషన్స్ వరకు అంతా కూడా తన బెస్ట్ అందిస్తున్నాడు.





# నటి పిల్లల్ని ట్రోల్ చేస్తే కార్‌తో గుద్దించేస్తుందట

సోషల్ మీడియా యుగంలో ట్రోలింగ్ సర్వ సాధారణంగా మారింది. ప్రతి చిన్న అంశంపైనా చర్చలు, కామెంట్లు తీవ్రంగా మారాయి. ఇటీవల స్టార్ కిడ్స్ పై ఘోరమైన ట్రోలింగ్ సాగుతోంది.సోషల్ మీడియా యుగంలో ట్రోలింగ్ సర్వ సాధారణంగా మారింది. ప్రతి చిన్న అంశంపైనా చర్చలు, కామెంట్లు తీవ్రంగా మారాయి. ఇటీవల స్టార్ కిడ్స్ పై ఘోరమైన ట్రోలింగ్ సాగుతోంది. ముఖ్యంగా బాలీవుడ్ లో నటవారసుల అందచందాలు, విలాసాలు, లెగసీ వైఫల్యాలపై టార్గెట్ చేస్తూ కామెంట్లు వినిపిస్తున్నాయిఅయితే తన పిల్లలను ఎవరైనా కించపరుస్తూ కామెంట్ చేస్తే సీనియర్ నటి కాజోల్ అయితే ఏం చేస్తుందో తెలుసా? ఇదే ప్రశ్న కాజోల్ ని ప్రశ్నించింది మీడియా.. దీనికి స్పందించిన ఈ మేటి కథానాయిక.. నా కార్ ఎదుటకు రావొద్దని చెబుతాను.. ఎందుకంటే మీదికి ఎక్కించి తొక్కించేస్తాను! అని సరదాగా వార్నింగ్ ఇచ్చారు.కాజోల్ ప్రస్తుతం మా సినిమా ప్రమోషన్స్ లో బిజీగా ఉన్నారు. ఈ హారర్ థ్రిల్లర్ లో తన కుమార్తెను కాపాడుకునే తల్లి పాత్రలో కాజోల్ అద్భుతంగా నటించారని ప్రశంసలు కురుస్తున్నాయి. నిజ జీవితంలోను తన పిల్లల జోలికి వస్తే కాజోల్ ఎలా ప్రవర్తిస్తారు? అనేది ప్రశ్న. ఒకప్పుడు అస్సలు సహించే స్థితిలో లేనని కాజోల్ తెలిపారు.పిల్లలను కాపాడుకునే తల్లిగా, ఒకప్పుడు చాలా సీరియస్ గా ఉండేదానిని... ఇప్పుడు కొంత కూల్ గా ఉన్నానని కూడా కాజోల్ అన్నారు.సోషల్ మీడియాలు, ట్రోలింగ్ జీవితాల్లో చిన్న భాగం. దానికి బదులుగా సానుకూల అంశాలపై దృష్టి పెట్టాలని తన పిల్లలకు సలహా ఇచ్చినట్టు కాజోల్ తెలిపారు.

# మానసిక ప్రశాంతతపై సమంత పోస్ట్ వైరల్

టాలీవుడ్ స్టార్ సమంత గత కొన్నాళ్లుగా వివిధ విషయాల్లో వార్తల్లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. గతంలో నాగ చైతన్య- సమంత ప్రేమించి పెళ్లి చేసుకోగా తర్వాత ఇద్దరూ విడిపోయి వేర్వేరుగా ఉంటున్నారు.టాలీవుడ్ స్టార్ సమంత గత కొన్నాళ్లుగా వివిధ విషయాల్లో వార్తల్లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. గతంలో నాగ చైతన్య- సమంత ప్రేమించి పెళ్లి చేసుకోగా తర్వాత ఇద్దరూ విడిపోయి వేర్వేరుగా ఉంటున్నారు. ఆ తర్వాత చైతన్య, శోభితా ధూళిపాలను పెళ్లి చేసుకోగా, సమంత డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో రిలేషన్‌లో ఉందని, వారిద్దరూ కలిసే ఉంటున్నారని వార్తలొస్తున్నాయి.అయితే సమంత సినిమాలతో బిజీగా ఉన్నా లేకపోయినా సోషల్ మీడియాలో మాత్రం ఎప్పుడూ యాక్టివ్ గానే ఉంటుంది. తన గురించి ఎప్పటికప్పుడు అప్డేట్స్ ను ఫ్యాన్స్ కు అందిస్తూ వారితో రెగ్యులర్ గా టచ్ లో ఉండే సమంత తాజాగా ఇన్‌స్టాలో ఓ మెసేజ్‌ను స్టోరీస్ లో పోస్ట్ చేసింది. తన పోస్ట్ లో సమంత ఇతరుల మాటల్ని పట్టించుకోవద్దని చెప్పింది.జీవితంలో ఏదైనా జరగనీ అన్నట్టు ఉంటే ప్రశాంతత రాదని, ఆ ప్రశాంతత కోసం ఎప్పుడూ సాధన చేస్తూనే ఉండాలని, ప్రశాంతతను ఎంజాయ్ చేయాలి కానీ, దాంతో పోరాడకూడదని, జరిగే దాన్ని జరగనివ్వాలని, నేను చేయాల్సింది అనుకునే బదులు నేను తప్పకుండా మనం పెట్టుకునే లిమిట్స్ అన్నీ మన అత్మగౌరవంలో భాగమేనని, నిశ్చలంగా ఉన్నప్పుడే మనసు ప్రశాంతంగా ఉంటుందని, మీ శక్తిని తీసుకునే అర్హత ఎవరికీ లేదని, గౌరవానికి ఒత్తిళ్లు ఎప్పుడూ అడ్డు కాకూడదని సమంత తన స్టోరీలో రాసుకొచ్చింది





# ఇన్నాళ్లైనా అదే అందం!

అల్లరి నరేష్ హీరోగా వచ్చిన సిద్దు ఫ్రమ్ సికాకుళం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ మంజరి ఫడ్నిస్. టాలీవుడ్‌లో మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు దక్కించుకోవడంతో వరుస ఆఫర్లు సొంతం చేసుకుంది.అల్లరి నరేష్ హీరోగా వచ్చిన సిద్దు ఫ్రమ్ సికాకుళం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ మంజరి ఫడ్నిస్. టాలీవుడ్‌లో మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు దక్కించుకోవడంతో వరుస ఆఫర్లు సొంతం చేసుకుంది. 2008లో ఎంట్రీ ఇచ్చి ఇంకోసారి, శుభప్రదం, శక్తి వంటి సినిమాల్లో నటించింది. మొదటి సినిమాతో వచ్చిన ఫేమ్ తో ఆఫర్లు వచ్చాయి. కానీ ఆ తర్వాత వచ్చిన ఆఫర్లు సక్సెస్ కాకపోవడంతో టాలీవుడ్‌కి ఈ అమ్మడు దూరం కావాల్సి వచ్చింది. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఈ అమ్మడికి పెద్దగా గుర్తింపు రాకపోవడంతో ఇతర భాషల ఇండస్ట్రీలో ప్రయత్నాలు చేసింది. మంజరి చేసిన ప్రనయత్నాలు సఫలం అయ్యాయి. మలయాళం, హిందీ, మరాఠీ ఇలా పలు భాషల్లో సినిమా ఆఫర్లు వచ్చాయి.గత ఏడాది లోనూ ఈమె నటించిన సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక ఈ ఏడాదిలో ఈమె నటించిన పుణే హైవే సినిమా విడుదలైంది.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana Cell: 9705043131, 9948462690